

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శుక్రవారం 6-6-2025 పేజీలు: 8




# బైక్ రైడర్స్ బీభత్సం..

- నగర నడిబొడ్డున విచిత్రమైన విన్యాసాలు
- అర్ధరాత్రి ఎక్కడా జాడేలేని పోలీసు గస్తీ
- సీసీ కెమెరాల ముందే పోలీసులకు సవాల్
- కీలక జంక్షన్లో హడావుడి
- భయాందోళనలో వాహనదారులు, పాదచరులు
- శివారు ప్రాంతాల్లో విచ్చలవిడిగా బెట్టింగ్లు..!
- బైక్ రేసర్లపై పోలీసులు మౌనం..!



(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖ నగరం రాత్రిపూట పోకిరీలకు అడ్డాగా మారుతోంది. బీచ్ రోడ్డు పొడవునా అలాగే నగర శివార ప్రాంతాలలో ద్విచక్రవాహనాలు, కార్లపై వచ్చే ఆకతాయిలు ప్రమాదకర స్టంట్లు, రేసింగ్ నిర్వహిస్తూ హంగామా సృష్టిస్తున్నారు. వీకెండ్స్, పండుగలు సమయాల్లో నడి రోడ్డుపై బీభత్సం సృష్టిస్తున్నా పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకోలేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. కొందర్ని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేస్తున్నా, ఎప్పటికప్పుడు పాత కథే (తరువాయి 2వ పేజీలో)

# నేడే జీవీఎంసీ కౌన్సిల్

**27 అంశాలతో అజెండా.. టేబుల్ అజెండాల్లో మరికొన్ని**




(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం జూన్ 6వ తేదీన జరగనుంది. ఆ రోజు ఉదయం 11 గంటలకు జీవీఎంసీ సర్వసభ్య సమావేశ మందిరంలో మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో చర్చించేందుకు 27 అంశాలతో అజెండాను సిద్ధం చేశారు. వీటితో పాటు మరికొన్ని అంశాలతో టేబుల్ అజెండాకు రూపకల్పన చేస్తున్నట్లు తెలుస్తోంది.

### అజెండాల్లో పలు అంశాలు

ఎలక్ట్రికల్ విభాగంలో ఆప్కోస్ విధానంలో పనిచేస్తున్న 31 మంది టెక్నికల్, నాన్ టెక్నికల్ వర్క్ ఇన్స్పెక్టర్లు, ఎలక్ట్రికల్ హెల్పర్ల సేవలను 2025-26 సంవత్సరానికి పొడిగింపు. స్మార్ట్ సిటీ పనులలో భాగంగా పీపీపీ విధానంలో 15 మెగావాట్ల ఫ్లోటింగ్/ల్యాండ్ బేస్డ్ సోలార్ ప్లాంట్ల అభివద్ధి. 76వ వార్డు గోపాల్‌రెడ్డినగర్‌లో రూ. 1.96 కోట్లతో వీఆర్‌సీసీ డ్రైన్ అభివద్ధి. 97వ వార్డు చినముషిడివాడ శ్రమశక్తినగర్‌లో రూ. 1.85 కోట్లతో థీం పార్క్ అభివద్ధి. సారా ప్రాజెక్ట్స్ వారి ద్వారా వన్‌ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూర్ కింద గుర్తించిన ప్రభుత్వ స్థలంలో తప్తి క్యాంటీన్ల ఏర్పాటు. 90వ వార్డు ఎన్ఏడీ ఫ్లై ఓవర్ పక్కన యునైటెడ్ క్రైస్ట్ చర్చ్ నుంచి గాంధీనగర్ వరకు రూ. 67.65 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ల నిర్మాణం. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 1.55 కోట్లతో కొత్త అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం.

# సౌత్ కోస్ట్ తొలి జీఎంగా మాథుర్



**విశాఖపట్నం, జూన్ 5, మేజర్ న్యూస్ :** విశాఖ వాసులకు కేంద్ర ప్రభుత్వం మరో తీపి కబురు అందించింది. విశాఖ కేంద్రంగా ఏర్పడనున్న విశాఖ రైల్వే జోన్ కు జనరల్ మేనేజర్ గా సందీప్ మాథూర్ ను నియమించింది. రైల్వే బోర్డ్ లోమాథుర్‌ను సిగ్నలింగ్ వ్యవస్థను ఆధునికీకరించే కీలక బాధ్యత లో ఉన్న మాథుర్‌ను విశాఖపట్నం జోన్ జీఎం గా కేంద్ర ప్రభుత్వం నియమించింది. (తరువాయి 2వ పేజీలో)

# బీట్ ద ప్లాస్టిక్ పొల్యూషన్: మేయర్ పీలా



**విశాఖపట్నం జూన్ 5, మేజర్ న్యూస్:** "బీట్ ద ప్లాస్టిక్ పొల్యూషన్" నినాదంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను తరిమికొట్టి ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించుటకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు విశాఖ నగర ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన జీవీఎంసీ 96వ వార్డు పరిధిలోని పెందుర్తి లో గల ఆదిత్య నగర్ పార్కులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ఆదిత్యనగర్ నివాసులతో కలసి అవగాహన కార్యక్రమంలో పాల్గొని పార్కులో మొక్కలను నాటి అందరికీ స్ఫూర్తిని కలిగించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా "బీట్ ద ప్లాస్టిక్ పొల్యూషన్" నినాదంతో (తరువాయి 2వ పేజీలో)

# వైసీపీలో జోష్.. కూటమిలో క్లాష్



- 'వెన్నుపోటు దినం'లో కదం తొక్కిన వైసీపీ కార్యకర్తలు
- 'పీడ విరగడైన దినం'లో కనిపించని కార్యకర్తలు, నేతలు
- సంవత్సర కాలంలో ఇంత మార్పా?

**విశాఖపట్నం, రీజినల్ బ్యూరో చీఫ్:** అఖండ మెజార్టీతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అదే సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 11 సీట్లకే పరిమితమై అధికారాన్ని కోల్పోయింది. ఇది జరిగి సరిగ్గా సంవత్సరం అయింది. కేవలం ఏడాది కాలంలో (తరువాయి 2వ పేజీలో)

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**కలెక్టర్ హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం స్థానిక ఆర్కే బీచ్ కాళీమాత టెంపుల్ వద్ద నుండి ఏయూ కన్వెన్షన్ సెంటర్ వరకు గ్రీన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

# బైక్ రైడర్స్ బీభత్సం..

పునరావృతమవుతోంది. నగరంలోని కొన్ని ప్రాంతాలలో విపరీతంగా బైక్ స్టంట్లు చేస్తున్నారు. విశాలమైన రోడ్లు, ఇరువైపులా అద్దాల మేడల్లాంటి భవనాలు, దూసుకెళ్లేందుకు అనువైన దారి, అడ్డుకోవడానికి పోలీసులకు వీలుకాని పరిస్థితి ఇవే పోకిరీలు స్టంట్లు వేసేందుకు కారణమవుతున్నాయి. ప్రధానంగా బీచ్ రోడ్లో బైక్ స్టంట్లు విపరీతంగా జరుగుతున్నాయి. పదుల సంఖ్యకు మించి ఆకతాయిలు ఎంతోమంది ఈ విన్యాసాలు చేస్తున్నారు. ఇన్‌స్ట్రాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లో రీల్స్, షార్ట్స్ కోసం బైకర్లు వెర్రితలలు వేస్తున్నారు...

## రెచ్చిపోతున్న బైక్ రైడర్స్..

బైక్ రైడర్స్ రెచ్చిపోతున్నారు. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు బైక్ రేస్ లతో హడావుడి సృష్టిస్తున్నారు. త్రిబుల్ రైడ్స్ తో హల్చల్ చేస్తూ వాహనదారులను, పాద చారులను హడలెత్తిస్తున్నారు. వేగంగా బైక్ లు నడుపుతూ పలు ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఎవరైనా ఇది తప్పు అని నిలదీసి అడిగితే వారిపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారు. వీరి చేష్టలతో చాలామంది ఇబ్బందులు పడుతున్నారు. మద్యం మత్తులో బైక్ లు వేగంగా నడుపుతూ ప్రమాదాల ద్వారా ఇతరుల ప్రాణాలను తీయడమే కాకుండా వారి ప్రాణాలను కూడా రిస్క్ లో పెడుతున్నారు.వీరంతా 17 నుంచి 30 ఏళ్లలోపు ఉన్న వారే కావడం విశేషం. వీరంతా గ్రూపులుగా ఏర్పడి బైక్ రేసింగ్ లు నిర్వహిస్తున్నారు.రేసింగ్ గల వ్యవహారంలో భారీ సంఖ్యలో నగదు చేతులు మారుతుంది. స్థానిక పోలీసులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఉండడంతో బైక్ రేసర్లు మరింతగా రెచ్చిపోతున్నారు.

## గ్రూపులుగా ఏర్పడి..

ప్రతిరోజు రాత్రి వేళలో రోడ్లపై గ్రూపులుగా త్రిబుల్ రైడింగ్ చేస్తూ హడావిడి చేస్తున్నారు. అటు తల్లిదండ్రుల భయం ఇటు పోలీసుల భయం లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడిన వీరంతా పలు నేరాలకు కూడా పాల్పడుతున్నారు. వీరిలో కొందరు విద్యార్థులకు కూడా ఉండటం గమనార్హం. కొన్నేళ్లుగా బీచ్ రోడ్ లో ఈ తంతు జరుగుతూనే ఉంది. పోలీసులు వీరిపై సరైన చర్యలు తీసుకోకపోవడంతో బైక్ రేసర్లకు భయం లేకుండా పోయింది. కొందరిపై కేసులు నమోదు చేసి పెద్దగా వారిపై చర్యలు తీసుకోకపోవడంతోనే వారు మరింతగా రెచ్చిపోవడానికి కారణం అవుతుందని పలువురు పేర్కొంటున్నారు.

## బైక్ రేసర్లలో అందరూ మైనర్లే..

బైక్ రేసర్లలో ఎక్కువ మంది మైనర్లే ఉంటున్నారు. సుమారుగా నగరంలో వీరిలో 17 నుంచి 30 ఏళ్లలోపు వారే ఎక్కువగా ఉంటున్నారు. వీరిలో విద్యార్థులు కూడా ఉంటున్నారు. పగలు వేరువేరు చోట్ల ఉంటున్న వీరు రాత్రి అయ్యే సరికి అందరూ ఒకే చోట సమావేశమై ఏ ప్రాంతంలో రేసింగ్ లు నిర్వహించాలనే దానిపై చర్చించుకుని బెట్టింగులు కడుతూ బైక్ రేసులు కొనసాగిస్తున్నారు. దానికి ముందు అందరూ ఫుల్లుగా మద్యం సేవించి బైకులు నడుపుతున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరం. బైక్ రేస్ ల నిర్వహణ కూడా నేరమే. ఇటువంటి కార్యకలాపాలకు పోలీసులకు కేసులు పెడతారని తెలిసిన సరే ధైర్యంగా బహిరంగ ప్రదేశాలలోనే అందరూ తిరిగే ప్రాంతాలలోనే పోలీసులు గస్తీ నిర్వహించే రహదారులలోనే బైక్ రేస్ లను నిర్వహిస్తున్నారు.

## వాట్సప్ గ్రూపుల ద్వారా వ్యవహారాలు..

ఎప్పుడు కలవాలి? ఎక్కడ కలవాలి? ఎంతమంది వెళ్లాలి? ఏ మార్గంలో వెళ్లాలి ?ఎంత బెట్టింగ్ వేయాలి? ఇలా అనేక విషయాల కోసం చర్చించుకునేందుకు బైక్ రేసర్లు వాట్సప్ గ్రూపులను ఏర్పాటు చేశారు. చివరికి సోషల్ మీడియాను కూడా ఈ విధంగా తమకు అనుకూలంగా వినియోగించుకుంటూ అడ్డదారులు



తొక్కుతూ సంఘ విద్రోహక శక్తులుగా మారుతున్నారు. వీరు కేవలం బైక్ రేసింగ్ ల పైన వ్యవహారం నడుపుతున్నారా లేక ఇతర అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నారా? అనే దానిపై పోలీసులు దృష్టిపెట్టారు. వాట్సప్ గ్రూపులపై కూడా నిఘా పెట్టారు.

## పోలీసుల కళ్ళ ముందే త్రిబుల్ రైడింగ్ తో హల్చల్..

ట్రాఫిక్ నిబంధనలు ఏవి పాటించకుండా, హెల్మెట్ వినియోగించకుండా, ఫుల్లుగా మద్యం సేవించి, ఒక్కో బైక్ పై ముగ్గురేసి కూర్చుంటూ అతివేగంగా బైక్లను నడుపుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారు.ట్రాఫిక్ నిబంధనల పాటించకుండా వాహనం నడపడమే తప్పు అనుకుంటే దానికి తోడు స్పీడు గా వాహనం నడపడం,త్రిబుల్ రైడింగ్ తో రహదారులలో హడావిడి చేస్తున్నారు. ఈ వాహనాలు నడిపే వారిలో చాలామందికి కూడా బైక్ లైసెన్స్ లేకపోవడం గమనార్హం. వీరిలో కొందరిపై పోలీస్ కేసులు ఉన్నట్లు తెలుస్తుంది.వీరి వ్యవహార శైలి పూర్తిగా నేర స్వభావం కలిగి ఉండటంతో పలు నేరాలకు కూడా పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

## పోలీసుల మహా నిర్లక్ష్యం..!!

బైక్ రేస్లను నియంత్రించడంలో పోలీసుల డొల్లతనం కనిపిస్తుంది . బైక్ రైడర్స్ బీభత్సం సృష్టిస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. బైక్ రైడర్లు బహిరంగ ప్రదేశాలలో బైక్లతో విన్యాసాలు చేస్తుంటే పోలీసులు ఎక్కడికి వెళ్లారు అంటూ నిలదీస్తున్నారు. ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ వీరిని గుర్తించి ఎందుకు పట్టుకోవడం లేదని అంటున్నారు. వీరి పట్ల పోలీసులు మెతక వైఖరిగా వ్యవహరిస్తూ ఉండడం వల్లే వీరు మరింతగా రెచ్చిపోతున్నారని చెబుతున్నారు. అతివేగంగా వాహనాలు నడపడమే కాకుండా బైక్లతో విన్యాసాలు చేస్తూ పలు ప్రమాదాలకు కారణం అవుతున్న వీరిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాల్సిందే అంటూ చెబుతున్నారు.

## మత్తులో బైక్ రేసులు..

యువత రాత్రి అయితే చాలు మద్యం సేవించి బైక్ రేస్లు నిర్వహిస్తున్నారు. వీరిలో కొంతమంది యువత గంజాయి కూడా ఈ రేసులలో పాల్గొంటున్నారు. అర్ధరాత్రి అయితే చాలు రోడ్ల పైనే యువత ఎక్కువగా కనిపిస్తున్నారు. పోలీసులు రెండు రోజులు తనిఖీలు మళ్ళీ షరా మాములే గా వ్యవహరిస్తున్నారు. నిత్యం అర్ధరాత్రి ల్లో రోడ్డు ప్రమాదాల్లో యువతే మృత్యువాత పడుతుండటం విశేషం. ఇటీవల కాలంలో తెలుగు తల్లి ప్లే ఓవర్ పై బైక్ రైడర్లు మృత్యువాత పడ్డ సరైన చర్యలు లేవు. రక్షక్ వాహనాలు ఉన్నా లేనట్లే.

## బైక్ రేసర్లపై సిపి సీరియస్..

బైక్ విన్యాసాలతో హల్చల్ చేసిన బైక్ రేసర్లపై సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ సీరియస్ అయ్యారు. .నిబంధనలకు విరుద్ధంగా బైకులను మార్పు చేయడమే కాకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా మద్యం సేవించి, త్రిబుల్ రైడింగ్ తో ప్రమాదకర విన్యాసాలు చేసే బైక్ రేసర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులకు, పాదచారులకు ఇబ్బంది కలిగేలా వ్యవహరిస్తూ పలు ప్రమాదాలకు కారణమవుతున్న బైక్ రేసర్ల ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

(మొదటి పేజీ తరువాయి)

# బీట్ ద ప్లాస్టిక్ పొల్యూషన్: మేయర్ పీలా

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడితే మనల్ని మనం కాపాడుకున్నట్లేనని, నేడు ప్రతీ ఒక్కరూ ప్రతి కొనుగోలుకు ప్లాస్టిక్ వస్తువుపై ఆధారపడుతూ నిత్యం ప్లాస్టిక్ వినియోగానికి బానిసలైపోతూ, అనారోగ్యానికి గురవుతున్నామన్నారు. ఈ ప్లాస్టిక్ వినియోగం వలన జల జీవరాసులు భూమి మీద నివసించే జీవరాశులతో పాటు మానవాళికి ఈ భూమికి హాని జరుగుతుందన్నారు. ప్రకృతికి, పర్యావరణానికి హాని కలుగకుండా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి స్వస్తి పలుకుతూ మన ప్రకృతిని కాపాడుకొని ప్లాస్టిక్ రహిత పర్యావరణాన్ని భావితరాలకి అందించాలన్నారు. మనం నిత్యజీవితంలో వాడుతున్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, కవర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, ప్లేట్లు, కప్పులు, స్పూన్లు ఇతర ప్లాస్టిక్ వస్తువులు తిరస్కరించి వాటి స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించేలా ప్రజలు అవగాహన కలిగిఉండాలని, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాన్ని నెరవేరుద్దామన్నారు. అనంతరం ఆదిత్యనగర్ నివాసితులు, అధికారులతో కలసి పర్యావరణ పరిరక్షణకు అందరూ అవగాహన కలిగి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ కె.హేమావతి, ఎ.ఎమ్.ఒ.హెచ్ బి.అప్పలనాయుడు, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు కె.ప్రవీణ్ కుమార్, సహాయక ఇంజినీరు రాజశేఖర్, సచివాలయ కార్యదర్శులు, యుసిడి సిబ్బంది, ఆదిత్యనగర్ నివాసితులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి బాధ్యత

జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. ఇందులో భాగంగా విశాఖ జిల్లాలో దాదాపు 5 లక్షల మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామన్నారు. జిల్లాలో మిలియన్ ప్లస్ మొక్కలను నాటడం టార్గెట్ గా నిర్ణయించుకున్నామని, అందులో భాగంగా విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్, విఎంఆర్డిఏ, అటవీశాఖ, జీవీఎంసీ, హార్టికల్చర్, డ్వామా తదితర ప్రభుత్వ శాఖల ద్వారా 10 లక్షల మొక్కలను నాటుతున్నట్టు కలెక్టర్ చెప్పారు. మొక్కలను నాటడం తో పాటు వాటిని పరిరక్షించే బాధ్యత కూడా చేపట్టాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగానికి పూర్తిగా స్వస్తి పలికి పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రజలకు కలెక్టర్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని కోరారు. గుడ్డ లేదా నార సంచులను వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.

మొక్కలు నాటేందుకు భాగస్వామ్యం అయిన దివీస్, లారా, కోరమండల్, మాట్రిక్స్, అలోవెరా తదితర పరిశ్రమల తో పాటు, వివిధ స్వచ్ఛంద సంస్థలు,వివిధ పరిశ్రమలకు చెందిన సభ్యులకు ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. గ్రీన్ ర్యాలీ ప్రారంభానికి ముందు పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఏయూ కన్వెన్షన్ సెంటర్లో జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ, జూక్యూరేటర్ మంగమ్మ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, జీవీఎంసీ, అటవీ శాఖ, పోలీస్ శాఖ, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీలో జోష్.. కూటమిలో క్లాష్

రాజకీయ సమీకరణలు తారుమారు అవుతుండడాన్ని రాజకీయ విశ్లేషకులే కాదు.. సామాన్య జనం కూడా గమనిస్తున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నప్పటికీ బుధవారం వైసిపి, ఓటమి పార్టీలు చేపట్టిన కార్యక్రమాలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. సామాన్య ప్రజలకు కూడా రాష్ట్ర రాజకీయాల్లో గణనీయమైన మార్పులు వస్తున్నాయన్నది అర్థమవుతోంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజలకు ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని ఆరోపిస్తూ బుధవారం వెన్నుపోటు దినాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చింది. వైసీపీ నేతలు ఇచ్చిన పిలుపునకు కార్యకర్తలు, నాయకులు స్పందించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు నిరసన ర్యాలీలు కూడా నిర్వహించి కార్యక్రమాన్ని సూపర్ సక్సెస్ చేశారు. వైసీపీకి విశాఖలో పార్టీ అధ్యక్షుడు మాత్రమే ఉన్నారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అమెరికాలో ఉన్నారు. విధానమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ విజయనగరంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. విశాఖ వైసీపీలో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు ఈ కార్యక్రమాన్ని భుజాలు వేసుకొని విజయవంతం చేశారని చెప్పటంలో ఏమాత్రం సందేహం లేదు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇంత పెద్ద ఎత్తున ర్యాలీలను ఎప్పుడూ నిర్వహించలేదు. విశాఖపట్నం, అనకాపల్లి, నర్సీపట్నం తదితర ప్రాంతాలలో అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు హాజరై వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ విషయమై వైసీపీ నాయకులను 'సూర్య' ప్రతినిధి సంప్రదించినప్పుడు పార్టీని కాపాడుకోవడం, తిరిగి అధికారంలోకి రావడం లక్ష్యంగా చేపట్టిన నిరసన ప్రదర్శనలు ఇంకా పెద్ద ఎత్తున జరుగుతాయని చెప్పుకొచ్చారు.

ఇది ఇలా ఉండగా అధికారంలో ఉన్న కూటమి పార్టీలు పీడ విరగడైన దినం పేరుతో చేపట్టిన కార్యక్రమం అంతంతమాత్రంగానే జరిగింది. జిల్లా పార్టీ నేతల మధ్య ఉన్న విభేదాలు ఇందుకు కారణం అని తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు చేసుకుంటుంటే విశాఖలో కొద్దిమంది ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాలలో మరీ చెప్పాలంటే వారు నివసించే ఇళ్లకు దగ్గరలోనే తూతూ మంత్రంగా సంబరాలు నిర్వహించారు. ఏ నియోజకవర్గంలో కూడా పార్టీ క్యాడర్ పెద్దగా కనిపించలేదు. టిడిపి నాయకుల కన్నా జనసేన లో కొద్ది మంది నాయకులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇంకో ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే టిడిపి బాధ్యులు జిల్లా టిడిపి కార్యాలయానికి కూడా రాలేదు. కనీసం సమావేశాన్ని నిర్వహించి పార్టీ ఇచ్చిన పిలుపులకు సంబంధించిన ఉద్దేశాన్ని కూడా వివరించలేకపోయారు. మరి కొంత మంది నాయకులు తమ ఇళ్ల నుంచే ప్రకటనలు విడుదల చేశారు తప్ప, కార్యక్రమాలలో పాల్గొనలేదు. పార్టీ నాయకుల మధ్య ఉన్న విభేదాలతో పార్టీ అధినేత ఇచ్చిన పిలుపును కూడా పెద్దగా పట్టించుకోలేదని తెలుస్తోంది. ఈ పరిస్థితిని కూటమి పార్టీల అధినేతలు గమనించేలోగా ప్రజలు నానా విధాలుగా ఈ పరిస్థితిని అర్థం చేసుకునే అవకాశాలు లేకపోలేదు.

# సౌత్ కోస్ట్ తొలి జీఎంగా మాథుర్

విశాఖ కేంద్రంగా ఏర్పడనున్నవిశాఖ రైల్వే జోన్ కు జనరల్ మేనేజర్ ను నియమించాలి అని జనవరి 21 వ తేదీన విశాఖ ఎంపీ శ్రీభరత్ రైల్వే మినిస్టర్ కు లేఖ ద్వారా వివరించారు. విశాఖ రైల్వే జోన్ కు సంబంధించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి అంటే ఖచ్చితంగా జనరల్ మేనేజర్ ను నియమించాలి అని ఎంపీ శ్రీభరత్ లేఖ ద్వారా విన్నవించారు. కేంద్ర ప్రభుత్వం లేఖ కు స్పందిస్తూ విశాఖ రైల్వే జోన్ కు జనరల్ మేనేజర్ ను ఈ సందర్భంగా నియమించింది.

### విశాఖ వాసుల కల తీరనుంది:విశాఖ ఎంపీ శ్రీభరత్

విశాఖ రైల్వే జోన్ ప్రతి విశాఖ వాసి కల అని, అది తీరేందుకు కృషి చేస్తున్నాను అని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఇప్పటికే వాల్తేరు డివిజన్ తో కూడిన రైల్వే జోన్ మనకు సాకారమైంది అని, అంతే కాకుండా త్వరితగతిన గెజిట్ నోటిఫికేషన్ కూడా వచ్చేలా కృషి చేస్తానని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ డి ఆర్ యూ సీ సీ సభ్యులు చలసాని గాంధీ, ఇతర రైల్వే సంఘ నాయకులు ఎంపీ శ్రీభరత్ కు కృతజ్ఞతలు తెలిపారు.




## పాలిథిన్ పాయిజన్ కంటే ప్రమాదం

### - జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్



**నక్కపల్లి, జూన్ 5, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్,పాలిథిన్ వాడడం చాలా ప్రమాదకరమని, పర్యావరణానికి తీవ్ర విఘాతం కల్గిస్తాయని, ఇవి పాయిజన్ కంటే ప్రమాదకరమని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ అన్నారు. మండ లంలోని పెదబోదిగల్లం వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో గురువారం పర్యావరణ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పరిశ్రమలశాఖ రాష్ట్ర సెక్రటరీ (సీనియర్ ఐఏఎస్) యువరాజ్, కలెక్టర్ విజయ్ కృష్ణన్ హాజర య్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మార్కెట్లకు వెళ్లినప్పుడు చేతి సంచి, లేదా నూలుతో తయారు చేసిన బ్యాగులు తీసుకెళ్లాలని సూచించారు. సూసైడ్ చేసుకున్న వారు ఒక్కరే చనిపోతారని, పాలిథిన్ ఎక్కువ గా వినియోగిస్తే స్లో పాయిజన్ ఆ భూతం మానవాళిని కబళిస్తుందని చెప్పారు. ఉమ్మడివిశాఖ జిల్లాపూర్వపు కలెక్టర్ యువరాజ్, కలెక్టర్ విజయ్ కృష్ణన్ను పెదబోదిగల్లం సర్పంచ్ మున్నీషా బేగం, ముస్లిం మత పెద్ద లు సత్కరించారు. కార్యక్రమంలో డీఎఫ్ వో లక్ష్మణ్, సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సునీల్ కుమార్, రేంజ్ ఆఫీసర్ అనిల్ కుమార్, నియోజకవర్గం టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్, ఆర్డీవో వీవీవీ రమణ, తహసీల్దార్ నర్సింహమూర్తి, ఎంపీడీవో డీ సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు. **మొక్కలు నాటిన కలెక్టర్.** అనంతరం పెదబోదిగల్లం వద్ద కారిడార్ నిర్వాసిత రైతులకు కేటాయించిన లే అవుట్ల వద్ద కలెక్టర్ విజయ్ కృ ష్ణన్, పరిశ్రమలశాఖ రాష్ట్ర సెక్రటరీ యువరాజ్, డీఎఫ్ వో లక్ష్మణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ, కూటమి నాయకులు వెలగా శ్రీను, వైబోయిన రమణ, వెలగా సుధాకర్, కోసూరి శ్రీను, దార్ల కృష్ణ, పెదపూ డి శంకరరావు తదితరులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. విరివిగా మొక్కలు పెంచాలని కలెక్టర్ పి లుపునిచ్చారు.

## ప్రతిభ అవార్డు సాధించిన కైట్స్ విద్యార్థిని



**అచ్చుతాపురం, జూన్ 5, మేజర్‌న్యూస్:** 2024-25 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డుల లో కైట్స్ కాలేజీ విద్యార్థిని పి సుప్రియ ప్రతిభ అవార్డ్ సాధించడం జరిగింది. ప్రతిభ అవార్డ్ సాధించిన పిసుప్రియ కు ప్రభుత్వం వారు 20000 రూపాయలు ప్రైజ్ మనీ, గోల్డ్ మెడల్ ఇవ్వడం జరుగుతుంది.విద్యార్థి సుప్రియను కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, డైరెక్టర్లు రెడ్డి గణేష్, విప్రసాద్, ఏ.శంకరరావు,అధ్యాపక బృందం అభినందించడం జరిగింది.

## వైయస్సార్ పార్టీని వీడి జనసేనలో జాయినింగ్

### జనసేన కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే



**అచ్చుతాపురం, జూన్ 5, మేజర్‌న్యూస్:** జగన్ విధానాలతో వైకాపా ఖాళీ ఖాయం అచ్చుతాపురంలో మండలంలో ఎస్ టి బి ఎల్ ఎమ్మెల్యే నివాసం వద్ద జనసేన పార్టీ టెక్కల పరుశురాం.రమణ ఆధ్వర్యంలో... ఎలమంచిలి నియోజవర్గంలో మునగపాక మండలం .గొల్లలపాలెం రాజుపేట. నాగవరం. గ్రామానికి వైకాపా 300 మందిచెందిన అప్పలనాయుడు నాయుడు నూకరాజు రాము బుజ్జి కల లక్ష్మి రామ నాయుడు అప్పారావు లక్ష్మి నరసమ్మ కనకమహాలక్ష్మి నాయకులు జన సేనలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దెబ్బతీసినా జగన్, వైకాపా నాయకుల మాటతీరు మారలేదన్నారు. వైకాపా ఖాళీకావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు తదురులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే సీఎం చంద్రబాబు లక్ష్యం



**దేవరాపల్లి, జూన్ 5, మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. గురువారం మండలంలోని రైవాడ గ్రామానికి చెందిన బోగ రమణకు రూ. 30,786 లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, అనకాపల్లి పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షుడు చల్లా నానాజీ, మాజీ సర్పంచ్ చల్లా తాతయ్యలు, బంధం అప్పలరాజు, కిల్లి గోవింద, కర్రి నాయుడు తదితరులు ఉన్నారు.

## కొండకర్ల ఆవ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి

### కలెక్టర్ విజయకృష్ణన్



**అచ్చుతాపురం, జూన్ 5, మేజర్‌న్యూస్:** మండలంలోని కొండకర్ల ఆవను కలెక్టర్ విజ యకృష్ణన్ తో పాటు ఎమ్మెల్యే సుందరప విజయకుమార్ బుధవారం సాయంత్ర పరిశీ లించారు. ఆవను వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్-1972 కింద కన్సర్వేషన్ రిజర్వుగా ప్రభుత్వం ఇటీవలే ప్రకటించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు కలెక్టర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆవ మ్యాప్ను కలెక్టర్ పరిశీలిం చారు. సర్వే జరిపి, సరిహద్దులను గుర్తిం చాలని అధికారులకు ఆదేశించారు. పరిసర ప్రాంతాల నుంచి ఎటువంటి మురుగునీరు ఆవలో కలవకుండా చర్యలు తీసుకోవాల న్నారు. రిసార్ట్స్ నిర్మాణం, వినోదం, బోటింగ్ వంటి పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలపై ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. పర్యాటకానికి ఎంత భూమి అందుబాటులో ఉంది, జెట్టీ నిర్మించడానికి తగిన ప్రాంతాన్ని గుర్తించాలన్నారు. ఆవలో చేపల వేటపై జీవ నోపాధి పొందుతున్న మత్స్యకారుల స్థితిగతు లను అడిగి తెలుసుకున్నారు. పర్యాటకం ద్వారా ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు నాయుకులు గొంతిన భక్త సాయిరాం, జనపరెడ్డి శ్రీనివాసరావు, బైలపూడి రామదాసు, కరెడ్ల సూర్య ప్రకాష్, మోటూరు శ్రీ వేణి,కూటమి నాయ కులు పాల్గొన్నారు.

## ఆవసోమవారం జంక్షన్‌లో

## ఎమ్మెల్యే సహకారంతో రిక్వెస్ట్ బస్ స్టాప్




**అచ్చుతాపురం, జూన్ 5, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం ఆవ సోమవరం జంక్షన్ లోయలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహకారం తో ఏపీఎస్ఆర్టీసీ వారు రిక్వెస్ట్ బస్ స్టాప్ మంజూరు చేయడం జరిగింది. యలమంచిలి నుండి గాజువాక గాజువాక నుండి యలమంచిలి రూట్ వెళ్ళు(400వై)బస్‌లు అన్ని మన జంక్షన్‌లో ఆగుతాయి కావున ప్రజలందరూ గమనించగలరు,ఈరోజు బోర్డు పెట్టి బస్ స్టాప్ ప్రారంభిం చడం జరిగింది. కూటమి నాయకులు కోలా మహేష్(గ్రామశాఖ అధ్యక్షు లు)కోలా నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ చదువుకునే విద్యార్థు లు విశాఖపట్నం ఎలమంచిలి వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతు న్నారు గమనించి ఎమ్మెల్యేని ఎమ్మెల్యేను రిక్వెస్ట్ చేయగా ఆయన స్పందించి రిక్వెస్ట్ బస్సు స్టాపు తీసుకొచ్చారు శిరసపల్లి రమణ మాజీ ఎంపీటీసీ కొల్లి ప్రసాద్ కొలంకి రమణ, ముత్యాలు అప్పలకొండ, బలిరెడ్డి నాగేశ్వరరావు, నందవరపు ఈశ్వరరావు, కోలా రమణ, కోలా రాజు, ఈత రమేష్, మొటూరు గోపి, కొండా నూకరాజు, పలివెల రమణ, పాలిశెట్టి నాగరాజు పాల్గొన్నారు,సహకరించిన కూటమి ప్రభుత్వం కి ధన్యవాదములు.

## మీడియా సమావేశంలో పాల్గొన్న ఎలమంచిలి ఎమ్మెల్యే




**అచ్చుతాపురం, జూన్ 5, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో ఎలమంచిలి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరు సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో గత సంవత్సరం సార్వత్రిక ఎన్నికల ముగిసేక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు అంతా ఒకటే అని పార్టీలకు సంబంధం లేకుండా ఎవరికైనా ఆపదలో ఉంటే ఆదుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే సుందర్పు విజయకుమార్ అన్నారు. పట్టణములోని జనసేన పార్టీ కార్యాలయంలో తత్విక సమావేశాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఏర్పాటు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ బుధవారం వైసీపీ సర్పంచ్ అయిన నూకరాజు వెన్నుపోటు దినోత్సవం అంటూ ర్యాలీల నిర్వహించి రికార్డులు పట్టుకున్నాడని, ఇదే సర్పంచ్ నూకరాజుకు ఆరోగ్యం బాగోకపోతే చాలా దీన పరిస్థితుల్లో ఉన్నానంటూ వైద్యం చేయించుకోవడానికి డబ్బులు కూడా లేవంటే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకునే ప్రయత్నం చేశామని సీఎం రిలీఫ్ ఫండ్ అందుకున్నాక ఇప్పుడు వెన్నుపోటు దినోత్సవం అంటూ రోడ్డు ఎక్కడం ఏమిటి అంటూ ఎవరు ఎవర్ని వెన్నుపోటు పొడిచారు అనేది ఒకసారి గుర్తుంచుకోవాలని అన్నారు కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిర్లు పాల్గొన్నారు.



## NARSIPATNAM MUNICIPALITY

### TENDER NOTICE

**Roc. No. 448/2020/E1** **Dated: 05-06-2025**

Narsipatnam Municipality inviting the followng Tenders on 'e'-procurement Platform under 15th FC Grant, VMRDA Grant & Municipal General Funds

| Sl. No. | Grant Name and No of works | Tender Calling | Total Value | Download Starting Date & Time | Download Ending Date & Time |
|---|---|---|---|---|---|
| 1 | 3 Works (15th FC Grant) | 1st Call | Rs.130.11 Lakhs | 06-06-2025 by 10.00 am | 20-06-2025 by 04.30 pm |
| 2 | 4 Works (15th FC Grant) | 2nd Call | Rs.20.45 Lakhs | 06-06-2025 by 10.00 am | 20-06-2025 by 04.30 pm |
| 3 | 2 Works (15th FC Grant) | 7th Call | Rs.7.00 Lakhs | 06-06-2025 by 10.00 am | 13-06-2025 by 04.30 pm |
| 4 | 3 Works (VMRDA Grant) | 2nd Call | Rs.12.70 Lakhs | 06-06-2025 by 10.00 am | 20-06-2025 by 04.30 pm |
| 5 | 3 Works (VMRDA Grant) | 4th Call | Rs.15.60 Lakhs | 06-06-2025 by 10.00 am | 13-06-2025 by 04.30 pm |
| 6 | 01 Work (General Funds) | Short Tender 2nd Call | Rs.3.25 Lakhs | 06-06-2025 by 10.00 am | 13-06-2025 by 04.30 pm |
| 7 | 02 Works (General Funds) | 2nd Call | Rs.6.80 Lakhs | 06-06-2025 by 10.00 am | 20-06-2025 by 04.30 pm |
| 8 | 12 Works (General Funds) | 3rd Call | Rs.35.04 Lakhs | 06-06-2025 by 10.00 am | 13-06-2025 by 04.30 pm |

For details logon to https://tender.apeprocurement.gov.in/ Contact Ph: 7702495544

Sd/- **J. Surendra,** Commissioner, Narsipatnam Municipality

## మిమ్స్‌లో ఘనంగా పర్యావరణ దినోత్సవం




**నెల్లిమర్ల, జూన్ 5, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల మిమ్స్ వైద్య కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంబీబీఎస్ విద్యార్థులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టడానికి నడుంబిగించాలని కోరారు. పర్యావరణం పరిరక్షణ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. పర్యావరణం పరిరక్షణ అందరి బాధ్యత అని చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థులు, మిమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు వరి విత్తనాలు పంపిణీ



**బొబ్బిలి, జూన్ 05: మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం శాసనసభ్యులు ఆర్ వి ఎస్ కే రంగారావు చేతులమీదుగా కారాడ గ్రామంలో ఖరీఫ్ 2025 సంవత్సర వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఇందులో భాగంగా గురువారం ప్రభుత్వం వరి విత్తనాలకు కేజీ విత్తనానికి పది? రూపాయల రాయితీపై 30 కేజీలు బస్తాకు 300 రూపాయలు రాయితీ చెప్పిన ఇస్తూ రైతులకు వరిలో వివిధ రకాల విత్తనాలని ఎమ్మెల్యే చేతిలో మీదుగా ఇప్పించడం జరిగినది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని అదేవిధంగా వరి విత్తనానికి విత్తన శుద్ధి కూడా సుడోమనాస్తో చేసుకోవాలని గౌరవనీయులైన ఎమ్మెల్యే చెప్పడం జరిగింది. వాటిని కూడా రైతులకు అందించడం జరిగినది. విత్తన శుద్ధి చేసుకుని మంచి దిగుబడులు సాధించి ఎటువంటి చీడపీడల నుండి బారిని పడకుండా చూసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు.ఈ మేరకు దీని వలన అధక దిగుబడులకు ఉపయోగపడుతుందని కూడా ఎమ్మెల్యే రైతులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కారాడ మరియు అలజంగి గ్రామ సర్పంచ్ లు మరియు ఉపసర్పంచ్ శేఖర్ అలసంగి అదేవిధంగా కారాడ గ్రామ రైతులు పెద్దలు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడు భాస్కర రావు గారు అదేవిధంగా బొబ్బిలి మండల తెలుగుదేశం ప్రెసిడెంట్ వాసిరెడ్డి సత్యనారాయణ గారు బాడంగి మండలం ఎక్స్ ఎంపీపీ బొంతు త్రినాథ్ గారు తదితరులు పాల్గొనడం జరిగినది.

## పర్యావరణం పరిరక్షణ సామాజిక బాధ్యత



**నెల్లిమర్ల, జూన్ 5, మేజర్ న్యూస్:** పర్యావరణం పరిరక్షణ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి మురళి, ఎంపీడీఓ రామకృష్ణ రాజు పిలుపునిచ్చారు. నెల్లిమర్ల మండలం పెదబూరాడపేటలో ధన ఫౌండేషన్ సమకూర్చిన మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులు వినియోగం తగ్గిస్తే కాలుష్యం తగ్గుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ రామారావు, ధన ఫౌండేషన్ ప్రతినిధి సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**కొత్తవలస, జూన్ 5 (మేజర్ న్యూస్):** మండలంలోని కంటకాపల్లి పంచాయతీ పరిధిలోగల సర్దా మెటల్స్ & అల్లాయ్స్ లిమిటెడ్ లొ జూన్ 1 నుండి ప్లాంట్ ప్రాంగణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025ను నిర్వహించారు. ఇందులో భాగంగా SMAL EHS బృందం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం మరియు మొక్కల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కర్మాగారంలో పనిచేస్తున్న ఉద్యోగులు మరియు కార్మికులకు పర్యావరణ అంశంపై డ్రాయింగ్, నినాదాలు, క్విజ్‌లు మరియు శిక్షణ కార్యక్రమాలు వంటి వివిధ రకాల పోటీలు నిర్వహించారు కర్మాగారం ఆవరణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా 1000 మొక్కలు నాటారు అనంతరం పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కాలుష్య విభాగం మరియు విజయనగరం వీఎంసీ గురువారం నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీలో మా SMAL బృందం పాల్గొన్నారు. గత వారం నుండి ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025 వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న పర్యావరణ కార్యకలాపాలకు ఏపీపీసీబీ గుర్తించి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ న మొమెంటోను కంపెనీ యాజమాన్యం సూర్య భాస్కర్ మొమెంటోను అందుకున్నారు.

### రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలి



**నెల్లిమర్ల, జూన్ 5, మేజర్ న్యూస్:** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని ఎఓ పూర్ణిమ చెప్పారు. నెల్లిమర్ల పట్టణంలోని మన గ్రోమోర్, శ్రీనివాస ట్రేడర్స్ ఎరువుల షాపులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల నిల్వ రిజిష్టర్లను తనిఖీ చేశారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు మాత్రమే విక్రయించాలని సూచించారు. కొనుగోలు చేసిన ప్రతిరైతుకు రశీదు ఇవ్వాలని చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.




## పర్యావరణాన్ని పరిరక్షిస్తే ఆరోగ్యవంతమైన జీవితం

### ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**విజయనగరం, జూన్ 5, మేజర్ న్యూస్:** పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంపైనే మన ఆరోగ్యం ఆధారపడి వుంటుందని నెల్లిమర్ల శాసనసభ్యురాల లోకం నాగమాధవి అన్నారు. కొండవెలగాడలో నగరవనాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అంబేద్కర్ తో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని చెప్పారు. ఆలయాలు, రోడ్లు, ఖాళీ ప్రదేశాలు, విద్యాసంస్థలు, ఇళ్ల తదితర ప్రదేశాలలో మొక్కలు నాటితే మానవాళికి మనుగడ ఉంటుందన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జిల్లా అటవీశాఖ ఆధ్వర్వంలో వనమహోత్సవంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ ఈదిశగా చర్యలు ప్రారంభించిందన్నారు. చెట్లను ప్రేమించే వ్యక్తిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక వైపు పర్యావరణాన్ని పరిరక్షిస్తూ మరో వైపు ప్రజా జీవనాన్ని సమతౌల్యం చేస్తూ జీవనం సాగించడంపై దృష్టి సారించారని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే పాలకొండ అటవీ ప్రాంతంలో ఏనుగుల వల్ల నష్టం జరుగుతున్నప్పటికీ వన్యప్రాణుల ద్వారా వాటి బెడదను నివారించేందుకు కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను రప్పించారని పేర్కొన్నారు. నెల్లిమర్లలోని రెండు నగరవనాల అభివృద్ధి కోసం ఉప ముఖ్యమంత్రి నిధులు కేటాయించారని ఒక్కొక్కటి రూ.1.25 కోట్లు వెచ్చించి ఎకో టూరిజం పార్కులుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. హరితాంధ్ర ప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ చేతులు కలపాలని కోరారు. కార్యక్రమంలో విజయనగరం ఇన్‌ఛార్జి ఆర్.డి.ఓ. సవరమ్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.జీవనరాణి, ప్రభుత్వ వైద్య కళాశాల ఇన్ ఛార్జి ప్రిన్సిపాల్, హౌసింగ్ పి.డి. మురళి, తహశీల్దార్, ఎంపిడిఓ రామకృష్ణ రాజు పాల్గొన్నారు.

## యోగా మనిషికి ప్రాణవాయువు లాంటిది: ఎంపీడీవో



**మెరకముడిదాం జూన్ 5 మేజర్ న్యూస్:** యోగ ప్రతి మనిషి జీవితానికి ప్రాణవాయువు లాంటిదని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు అన్నారు. వన మహోత్సవం లో భాగంగా ఎంపీడీఓ గురువారం చెల్లాపురం గ్రామ సందర్శన చేశారు.ఈ సందర్భంగా ఆయన యోగాంధ్ర 2025 మాసోత్సవాల్లో బాగంగా16 వ రోజు చెల్లాపురం గ్రామ సచివాలయ ఆవరణలో జరిగిన యోగా కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కరరావు పంచాయతీ కార్యదర్శి గెద్ద. సంతోష్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఉపాధి వేతన దారులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ స్వయంగా ఆసనాలు వేసి చూపిస్తూ అక్కడున్న వారితో ధ్యానం, ఆసనాలు, ప్రాణాయామం చేయించి యోగా ఆవశ్యకతను వారికి తెలియజేశారు. ధ్యానంతో ప్రారంభించిన యోగా కార్యక్రమం సుఖాసనం, వజ్రాసనం, భద్రాసనం, మర్జరీ ఆసనం, తాడాశనం, త్రికోణాసనం , శలభాసనం, అర్ధశంకాసనం, త్రికోనాసనం భుజంగాసనం, ధనురాసనం మొదలగు 11 ఆసనాలును వేయించి సూర్య నమస్కారంతో ముగింపు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సకల రోగాల నివారణకు యోగా ఒక్కటే మార్గమని తెలిపారు. అంతర్జాతీయ వారసత్వ సంపద అయిన యోగాసనాల సాధనను నేడు ప్రపంచమంతా అనుసరిస్తుందన్నారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో ఒత్తిడితో పాటు వివిధ అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని వాటి నుండి రక్షణ పొంది ఆరోగ్యవంతమైన జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగాసనాల అభ్యాసన ముఖ్యమని తెలిపారు. గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకూ నెల రోజుల పాటు ప్రతిరోజు యోగాసనాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా ముగింపు దినోత్సవ వేడుకలు కు అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేందుకు మండల యంత్రాంగం చర్యలు తీసుకుందన్నారు. దానికి గ్రామ సచివాలయ కార్యదర్శులు కింద స్థాయి ఉద్యోగులు తో ఆయా గ్రామాల ప్రజలును సమన్వయం చేసుకుని యోగాను దిగ్విజయం చేయాలని ఎంపీడీఓ భాస్కరరావు కోరారు. అనంతరం జరిగిన వనమహోత్సవం కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొని సచివాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గెద్ద. సంతోష్ కుమార్, సచివాలయ ఉద్యోగులు వెల్ఫేర్ రామారావు వి.ఎ పరమేష్, ఎనర్జీ అసిస్టెంట్ ఈశ్వరరావు, ఏఎన్ఎం వెంకట రమణమ్మ, ఆశాలు పార్వతి, జ్యోతి , శ్రేదేవి పాల్గొన్నారు.




## ఆలయ నిర్మాణ దాతల ధాతృత్వం గొప్పది

### : ఎమ్మెల్యే బగ్గు



**నరసన్నపేట, జూన్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం రెడ్డికి పేట దరి శ్రీరాంపాడు యాత్ర (హలా హలేశ్వర స్వామి) దేవాలయం శ్రీ శ్రీ శ్రీ భవాని సమేత సుందర మల్లికార్జున స్వామి, నవగ్రహ, అభయాంజనేయ విగ్రహ, యంత్ర, శిఖర ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించిన ఎమ్మెల్యే  బగ్గు రమణమూర్తి. దాతల సహకారంతో ఆలయాన్ని పునర్నిర్మాణం చేయడం పట్ల ఆలయ కమిటీని అభినందించారు. ఆధ్యాత్మిక భావనతో నిర్వహించే ఇటువంటి కార్యక్రమాల వల్ల మానవ స్వభావాల్లో మార్పు సంభవిస్తుందని, దైవచింతనతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని ఎమ్మెల్యే అన్నారు. కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి కి చర్యలు తీసుకోండి

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ కు విజ్ఞప్తి
- జిల్లా సందర్శించండని కోరిన బీజేపీ అధ్యక్షులు సిరిపురం

**కొత్తూరు, జూన్ 5, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో ఆసుపత్రులు




అభివృద్ధి కి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ను కోరినట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వర రావు తెలియ జేశారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పదకొండు సంవత్సరాల సేవ , సుపరిపాలన ,పేదల సంక్షేమం పై జూన్ 9నుండి నెలరోజులు పాటు రాష్టంలో నిర్వహించే కార్యక్రమాల పై, విజయవాడ లో జరిగిన సెమినార్ లో సిరిపురం మంత్రిని కలసి విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు.ఒకసారి జిల్లా పర్యటించి ఆసుపత్రులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవాలని, అందువల్ల జిల్లా లో ఒకసారి పర్యటించాలని కోరినట్లు తెలిపారు. కొత్తూరు లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మంజూరు, దాని ఆవశ్యకత గూర్చి సిరిపురం వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ కు కోరినట్లు సిరిపురం వెల్లడించారు. నరేంద్ర మోడీ పదకొండు సంవత్సరాల సేవ సుపరిపాలన,పేదల సంక్షేమం వంటి కార్యక్రమాలు అమలు పై రాష్ట్ర పార్టీ జిల్లా అధ్యక్షులకు దశాదిశ నిర్దేశం చేసిందని, జిల్లాలో నెల రోజులు పటిష్ట కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. పార్లమెంట్ సభ్యులు పాక సత్యన్నారాయణ, యం యల్ సి సోము వీర్రాజు,బీజేపీ జాతీయ సహా సంఘటన మంత్రి శివప్రకాష్ ,ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ ను ప్రత్యేకంగా కలిసినట్లు వెల్లడించారు.

## పర్యావరణ పరిరక్షణ- అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, జూన్ 5, మేజర్‌న్యూస్:** ప్రకృతిని పరిరక్షించేందుకు ఒక్కరోజే, ఒక పెద్ద హరిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ




పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, ప్రతీ పౌరుడూ ఈ రోజు ఒక మొక్కను నాటి, దేశ పరిరక్షణలో భాగం కావాలన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ప్రకృతి పరిరక్షణకు కట్టుబడి, ప్రపంచ  పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒక్కరోజే ఐదు లక్షల మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,  ఆయన ఆధికారనివాసంలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో మొక్కలను నాటిననంతరం తెలిపారు. లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, సేవలకు ఎప్పుడూ ముందువరుసలో ఉంటారని, వారి సేవలు అమోఘమన్నారు. మొక్కను నాటడమే కాకుండా,  వాటి సంరక్షణ బాధ్యత కూడా చేపట్టాలన్నారు. జోన్ చైర్మన్ లయన్ పొన్నాడ రవి కుమార్, మెంటార్ నటుకుల.మోహన్, డిసి. బాడాన. దేవభూషణ్ , నూతన ఉపాధ్యక్షురాలు డా.పైడి సింధూర మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణం గురించి అవగాహన కల్పించే వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం, నీటిని ఆదా చేయడం, వాయు కాలుష్యాన్ని తగ్గించడం వంటి అవగాహన కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తే, పర్యావరణ మార్పులు చూడచ్చున్నారు. ప్లాస్టిక్ వద్దు, పర్యావరణానికి గుడ్డ సంచులు ముద్దని, గుడ్డ సంచులను జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అందరికీ అందించారు.లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ నూతన కార్యదర్శి టెక్కం.రాంగోపాల్, కోశాధికారి బి. కృష్ణ చైతన్య తదితరులు

## ఆలయ ప్రతిష్ట మహోత్సవములో ధర్మాన



**నరసన్నపేట, జూన్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం రెడ్డికి పేట హాలహాలేశ్వర స్వామి పునః ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్. దాతల సహకారంతో  గొట్టిపల్లి సమీపంలో వెలసిన శ్రీ హాలహాలేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం చేపట్టి అంగరంగ వైభవంగా పునః ప్రతిష్టా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్నారు. గురువారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ధర్మాన కృష్ణదాస్  వేద పండితులు చే ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆయనతోపాటు  ఎంపీపీ ఆరంగి మురలీధర్ , సర్పంచ్ అల్లు అసిరినాయుడు , వార్డు సభ్యులు ఇప్పిలి నీలం రాజు  ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత..

### కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

### కార్యక్రమంలోపాల్గొన్నశాసనసభ్యులు గొండు శంకర్, కలెక్టర

**శ్రీకాకుళం, జూన్ 5, మేజర్‌న్యూస్:** భవిష్యత్తు తరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025,వనమహోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలో జరిగిన భారీ ర్యాలీని కింజరాపు రామ్మోహన్ నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. పాత్రునివలస ఫ్లైఓవర్ నుండి సాగిన ఈ ర్యాలీ అనంతరం, జిల్లాలో ఒక్కరోజులో 6 లక్షల మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. మొక్క మానవాళి మనుగడకు జీవాధారం పర్యావరణ, అటవీ, శాస్త్ర మరియు సాంకేతిక విభాగం సంయుక్తంగా పాత్రునివలస ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి సూచనల మేరకు నేడు జిల్లాలో 6 లక్షల మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. “మొక్క మానవాళి మనుగడకు జీవాధారం. మన భవితరాలకు ప్రాణవాయువు అందించాలంటే ప్రతి ఒక్కరూ తమ నివాస పరిసరాల్లో మొక్కలు నాటాలి. నాటిన ప్రతి మొక్కను పెరిగి పెద్దదయ్యే వరకు సంరక్షించే బాధ్యత మనదే” అని ఆయన ఉద్ఘాటించారు. మనం చేసే ప్రతి పని పర్యావరణానికి మేలు చేసేదిగా ఉండాలని, భవిష్యత్తు తరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలని ఆయన నొక్కి చెప్పారు. ప్లాస్టిక్ రహిత వినియోగం %-% అవగాహన పెంపు వాతావరణ కాలుష్యం కలిగించని వస్తువులను, భూమిలో కలిసిపోయే వస్తువులను వినియోగించాలని కేంద్ర మంత్రి సూచించారు. ప్లాస్టిక్ రహిత వస్తువులు వినియోగించే విధంగా తోటివారిలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం, శానిటేషన్ పై ప్రజల్లో అవగాహన పెరిగినప్పటికీ, దానిని మరింత పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ఆయన తిలకించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అతిథులచే గోనె చేతి సంచులు (జూట్ బ్యాగులు) విడుదల చేయించారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరితో “ఆకు పచ్చని ఆశయంతో స్వచ్ఛ హరితాంధ్ర అభివృద్ధికి తోడ్పడతామని” ప్రతిజ్ఞ చేయించారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు ప్రతి ఒక్కరూ తమ



తల్లి పేరున ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారని గుర్తుచేస్తూ, ప్రతిరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మొదటిసారిగా అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో 6 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. “ప్లాస్టిక్ వద్దు” అనే నినాదంతో అందరూ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని కోరారు. అంతే కాకుండా ఆరోగ్యం బాగుంటాయని సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమం నిరంతరం జరుపుకునేలా అందరూ భాగస్వామ్యులు కావాలని, మనం చేపట్టే పనులు మన పిల్లలు ఆదర్శంగా తీసుకుని వారిలో మొక్కలు నాటాలనే సంకల్పం కలుగుతుందని అన్నారు. ఈరోజు మునగ, వేప, బాదాం, బొప్పాయి, ఉసిరిక వంటి 5 రకాల మొక్కలు పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత అన్నారు.  శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి సూచనల మేరకు ఈరోజు జిల్లాలో 6 లక్షల మొక్కలు నాటడానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. చెట్లు విరివిగా ఉండడం ద్వారా మంచి వాతావరణం కలుగుతుందని, మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి కరుణ, ప్రసాద రావు, శాంతిశ్రీ,  ఎస్ వెంకటేష్, శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి సాయి ప్రత్యూష, పాత్రునివలస ప్రెసిడెంట్, తెలుగు యువత సమన్వయకర్త మెండ దాసు నాయుడు,స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు వెంకటస్వామి, కొమ్ము రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పెంపొందించడం మన అందరి బాధ్యత

**జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు**




**పెద గంట్యాడ, జూన్ 5, మేజర్‌న్యూస్:** పచ్చదనం పెంపొందించడం మనందరి బాధ్యత అని 76 వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు అన్నారు. గురువారం వార్డు పరిధి హౌసింగ్ బోర్డ్ కాలనీ, అమరావతి పార్కులో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని అన్నారు. మొక్కలను పెంచడం వలన కాలుష్యం తగ్గించడంతోపాటు స్వచ్ఛమైన గాలిని అందరికీ అందుతుందని దీనివలన రోగాల బారిన పడకుండా రక్షింపబడతామని అన్నారు. కార్యక్రమంలో జితిక రాజు, అనిత జీవీఎంసీ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**38వ వార్డు టిడిపి అధ్యక్షులు గోడి నరసింహాచారి**



**విశాఖపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సాధికారత కమిటీ బిసి తెలుగుదేశం పార్టీ కన్వీనర్, 38వ వార్డు టిడిపి అధ్యక్షులు గోడి నరసింహాచారి తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం టౌన్ హాల్ లోని మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా టౌన్ హాల్లో ఆయన పలుచోట్ల మొక్కలు నాటారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని మనం కాపాడితే అది మనల్ని.., మన బావి తరాలను కాపాడుతుందన్నారు. ప్రస్తుతం వివిధ రకాల కాలుష్యాలతో సతమతమవుతున్న తరుణంలో మొక్కల పెంపకం ఆవశ్యకతను గోడిన సింహాచారి వివరించారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని ఈ సందర్భంగా ఆయన ప్రతిజ్ఞ చేయించారు.తెలుగుదేశం పార్టీ నాయకులు , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నగదు చేయూత



**భీమునిపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్:** గత నెల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన పేర్ల అనసూయ కుటుంబానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా 5 లక్షల చెక్ అందజేయడం జరిగింది. బాధితుడు పేర్ల నానాజీ తన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రివర్యులు నారా లోకేష్ కి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కి మరియు రెండోవార్డు కార్పొరేటర్ శ్రీమతి గాడు చిన్నికుమారి లక్ష్మి కి జీవితాంతం ఋణపడి ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెండోవార్డు టీడీపీ సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు,యూనిట్ ఇన్ ఛార్జ్ చోడిపిల్లి సాయి జయశంకర్, మాజీ కౌన్సిలర్ పిట్టా వెంకట్రావు, ఊళ్ళ నరసింగరావు, ఊళ్ళ దుర్గారావు, జోగ సన్యాసిరావు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్‌తో హోటళ్ల ఏర్పాటు



**ఆరిలోవ, జూన్ 5, మేజర్‌న్యూస్:** జీఎంఆర్ గ్రూప్ నేతృత్వంలోని డయల్ భాగస్వామ్యంతో భారతదేశ రాజధాని నగరంలో రెండు హోటళ్లపై సంతకం చేయడాన్ని ఈ ఒప్పందం సూచిస్తుంది.ప్రఖ్యాత హిల్టన్ హోటల్స్ ఢిల్లీలోని ఏరో సిటీలో రెండు హోటల్స్ ఏర్పాటుకు సిద్ధమైంది. కోసం జీఎంఆర్ గ్రూప్ నేతృత్వంలోని ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. ప్రపంచ స్థాయి హోటల్ రిసార్ట్స్ సేవలను ఢిల్లీలో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించింది. పరిణామాలతో ఢిల్లీ నడిబొడ్డులో హిల్టన్స్ లగ్జరీ తన పూర్తిస్థాయి హోటల్స్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు పేర్కొంది. దేశంలో వేగంగా విస్తరిస్తున్న లగ్జరీ మార్కెట్లో దీర్ఘకాలిక వ్యూహంతో ఎంట్రీ ఇచ్చినట్లు కంపెనీ వెల్లడించింది. ఇందులో 150 రూములు, సూట్లు, అద్భుతమైన డైనింగ్, ఈవెంట్స్ కోసం అతిపెద్ద స్థలం, స్పా వంటి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. ఢిల్లీలో కొత్త హోటల్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకోవటంపై సీఈవో క్రిస్ నసట్టె సంతోషం వ్యక్తం చేశారు.స్టే బుక్ చేసుకునే వ్యక్తులు రివార్డ్ పాయింట్స్, పేమెంట్స్ విషయంలో తమకు వీలున్న విధంగా ఎంపికలు చేసుకునేందుకు అవకాశం కల్పించబడింది. అలాగే మెంబర్లకు ప్రత్యేక డిస్కౌంట్లు ఫ్రీ వైఫై అందుబాటులో ఉంటాయి. వీటికోసం హిల్టన్ హానర్స్ మొబైల్ యాప్ ఉపయోగించవచ్చని కంపెనీ వెల్లడించింది.

## ఘనంగా ఎస్ జె ప్రీ స్కూల్ ప్రారంభం !



**మధురవాడ, జూన్ 5, మేజర్‌న్యూస్:** విద్యను గౌరవించడం పవిత్రమైన కార్యక్రమంగా భావించి తమ తండ్రి పోతిన జగన్నాథం. ఆశయాలకు అనుగుణంగా విద్యారంగంలో ప్లే స్కూల్ లతో ప్రవేశిస్తున్నామని ఎస్ జె ప్రీ స్కూల్ చైర్మన్ పోతిన శివ లింగేశ్వరరావు అన్నారు. పోతిన జగన్నాథం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం మధురవాడ జె ఆర్ నగర్ లోని పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్ జె ప్రీ స్కూల్ ఘనంగా ప్రారంభమైంది. ఆంధ్ర యూనివర్సిటీ ఆర్థిక శాస్త్ర విశ్రాంత ఆచార్యులు మాకిన నారాయణ పాత్రుడు ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి తరగతి గదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ పోతిన శివ లింగేశ్వరరావు తోపాటు స్కూల్ నిర్వాహకులు మీనా కుమారి, యువల, జగదీష్ తదితరులు మాట్లాడుతూ బెంగళూరుకి చెందిన క్రీడో విద్యాసంస్థ ఇండియాలో మూడువేల పైచిలుకు బ్రాంచులు కలిగి ఉందని అటువంటి సంస్థ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా ఈ ఎస్ జె ప్లే స్కూల్ నిర్వహణ ఉంటుందని చెప్పారు. పిల్లల మెదడుకు పదును పెట్టే మూడు నుంచి ఐదు సంవత్సరాల వయసు కలిగిన చిన్నారులు జవాబులు కోసం వెతుక్కోకుండా ప్రశ్నలు సంధించేలా ,సులభంగా వారికి అర్థమయ్యేలా విద్యాబోధన ప్రణాళికాబద్ధంగా ఉంటుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, మాజీ విశాఖ నగర డిప్యూటీ మేయర్ కొరారి దొరబాబు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ కొయ్య ప్రసాద్ రెడ్డి, రాజకీయ నాయకులు సతీష్ వర్మ, మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు, రవీంద్ర భారతి స్కూల్స్ 5 జిల్లాల జోనల్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, శ్రీ వెంకటేశ్వర విద్యా సంస్థల అధినేత వై. వెంకటేశ్వర్లు, శ్రీనివాస స్కూల్ ప్రిన్సిపల్ రాయన శ్రీనివాసరావు, ప్రజ్ఞ ప్లే స్కూల్ అధినేత పిల్లా విజయ్ భాస్కర్ కుమార్, స్థానిక వైకాపా నాయకులు 7వ వార్డ్ అధ్యక్షులు పోతిన శ్రీనివాస్ రావు, మాజీ సింహాచల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కృష్ణమూర్తి పాత్రుడు పిల్ల సూరిబాబు ,శ్రీ సూర్య కన్స్ట్రక్షన్స్ వాండ్రాసి అప్పలనాయుడు,పోతిన సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నివారణ పై ర్యాలీ

**- కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ**




**ఆరిలోవ, జూన్ 5, మేజర్‌న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జీవీఎంసీ 13వ వార్డులో అన్న కాంటీన్ దగ్గర గల వార్డు కార్యాలయం దగ్గర ప్లాస్టిక్ వాడుక నివారణకు సమావేశం ఏర్పాటు చేసి అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రజలు గుడ్డ సంచులను వాడాలని, ప్లాస్టిక్ వాటర్ బాటిల్ బదులుగా స్టీల్ రాగి వాటర్ బాటిల్ లను వాడుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ వాడటం వలన ఎన్నో జీవ రాశులు అంతరించిపోతున్నాయని, పర్యావరణ పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు సచివాలయ సిబ్బంది అర్బీలు, వార్డు అధ్యక్షులు పోత్ర కంద ధర్మారావు, సెక్రెటరీ యల్లమల్లి సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం అంతటా ప్రముఖ బ్రాండ్‌లకు ప్రాధాన్యత

**ఆరిలోవ, జూన్ 5, మేజర్‌న్యూస్:** ప్రపంచంలోని ప్రముఖ వ్యక్తిగత సంరక్షణ కంపెనీలతో భాగస్వామ్యం ద్వారా మీషో తన వ్యక్తిగత సంరక్షణ పోర్ట్‌ఫోలియోను విస్తరించడానికి ఉత్సాహంగా ఉంది, దేశవ్యాప్తంగా వినియోగదారులకు అందం మరియు వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి ఇది ఉత్సాహంగా ఉంది. ఇందులో పాంపర్స్, విస్పర్, హెడ్, షోల్డర్స్, పాంటీన్ మరియు జిల్లెట్‌లకు నిలయమైన ప్రొక్టర్, గాంబుల్ ఇండియా,పాండ్స్, డవ్, వాసెలిన్, ఎల్లే 18, సన్‌సిల్క్, క్లినిక్ ప్లస్, ఇందులేఖ, పియర్స్, లక్స్, ట్రెసెమ్మే అలాగే హిమాలయాలను అందిస్తున్న హిందుస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్ ఉన్నాయి.లక్షలాది మంది భారతీయ దుకాణదారులకు వ్యక్తిగత సంరక్షణ ప్రాధాన్యతగా మారినందున వినియోగదారుల ప్రవర్తనలో మార్పు మధ్య ఈ చర్య వచ్చింది.భారతదేశం అంతటా డిజిటల్-ఫస్ట్ వినియోగదారుల యొక్క విస్తృత, వైవిధ్యమైన స్థావరాన్ని చేరుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. మీషో యొక్క విస్తృతమైన వినియోగదారు నెట్‌వర్క్‌ను ఉపయోగించడం ద్వారా, ఈ బ్రాండ్‌లు టైర్-2ం నగరాలు, అంతకు మించి విశ్వసనీయ వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి మంచి స్థానంలో ఉన్నాయి.

## పర్యావరణాన్ని రక్షణకై చెట్లను పెంచుదాం

**శ్రీ మహాలక్ష్మి కల్చర్ అసోసియేషన్ అధినేత ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్**



**ఆనందపురం, జూన్ 5, మేజర్‌న్యూస్:** పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహాలక్ష్మి కల్చర్ అసోసియేషన్ అధినేత ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. వన మహోత్సవం సందర్భంగా మండలంలో గిడిజాల గ్రామపంచాయతీ దెబ్బడి పాలెం గ్రామంలో ఉపాధి హామీ శ్రామికులతో కొబ్బరిచెట్లు నాటారు. ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని అప్పుడే పర్యావరణం బాగుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను, కోరాడ వైకుంఠం, ఉపాధి హామీ శ్రామికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లాకు 'ఐఎన్‌సీఎంఎస్' సత్కారం



**విశాఖపట్నం, జూన్ 6, మేజర్ న్యూస్:** కార్మికుల విధుల్లో ప్రతి మూడు నెలలకు (త్రైమాసికం) ఓవర్ ట్కెం పని గంటల్ని, 75నుంచి 144గంటలకు వేతనాన్ని పెంచుతూ ఏపీ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపటం పట్ల తూర్పు నావికా దళ ఐఎన్‌సీ మజ్దూర్ సంఘ్ (ఐఎన్‌సీఎంఎస్) ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. అందుకు సహకరించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును గురువారం ఐఎన్‌సీఎంఎస్ సంఘం నాయకులు ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పల్లాను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఓవర్ టైం చట్ట సవరణకు రాష్ట్ర మత్రివర్గం ఆమోదించిన విషయంలో ఏపీ సీఎం చంద్రబాబును ఒప్పించేందుకు కృషి చేసినందుకు పల్లా శ్రీనివాసరావుకు వీరంతా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. పల్లాను సత్కరించిన వారిలో ఐఎన్‌సీ మజ్దూర్ సంఘ్ గౌరవాధ్యక్షుడు పైలా దేముడు నాయుడు, యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.రాజేష్, ఉపాధ్యకులు అల్లిపిల్లి నరసింహ రాజు, కె.వెంకటేష్, హరీష్, లోవరాజు, జి.మహేష్, రవికుమార్, ఆడారి రమేష్, మళ్ల జగదీష్, కోశాధికారి పి.సురేష్, ఎంవోపీ వర్క్స్ కమిటీ సభ్యులు మోహన్ తదితరులున్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాధ్యత అందరిదీ



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత అని జిల్లా రెవిన్యూ అధికారి భవాని శంకర్ అన్నారు. గురువారం ఆయన నిర్వహించిన డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాల కార్మిక రహిత విశాఖ కొరకు అన్ని డిపార్ట్మెంట్స్ కలిసి పనిచేయాలని అన్నారు బాల, కౌమార కార్మిక వ్యవస్థ చట్టం 1986 సవరణ చట్టం 2016 మేరకు సెక్షన్ 3 కింద ఏ వృత్తిలోనైనా 14 నుండి 18 సంవత్సరాల లోపు బాలలను ప్రమాదకరమైన పనుల్లో పెట్టుకుని పని చేయించిన చట్ట ప్రకారం నేరమన్నారు. బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు బాలలకు ఎదురయ్యే వివిధ సమస్యలు బడి బయట పిల్లలు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు మొదలగు వాటిపై అవగాహన కార్యక్రమంలో బాల కార్మికులు కలిగిన ప్రదేశాలను నూతనంగా గుర్తించి వాటిని కూడా పరివేక్షించి బాల కార్మికులు రెస్క్యూ చేసి వారిని రిహాబిలెట్ చేయవలసిన అవసరం ఉందని అన్నారు.

## ఈపీడీసీఎల్‌లో పర్యావరణ దినోత్సవం



**విశాఖపట్నం, జూన్ 5, మేజర్ న్యూస్:** పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఏపీఈపీడీసీఎల్ లో నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ప్రాంగణంలో సంస్థ డైరెక్టర్లు డి.చంద్రం, టి.వి.సూర్యప్రకాష్, సీజీఎం లు మొక్కలు నాటారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు డి.సుమన్ కళ్యాణి, వి.విజయలలిత, జె.శ్రీనివాసరావు, అచ్చి రవికుమార్, ఎస్.హరిబాబు, బి.అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## వీఎంఆర్డీఏ చైర్మన్‌ను సత్కరించిన డిప్యూటీ మేయర్




**విశాఖపట్నం, జూన్ 6, మేజర్ న్యూస్:** వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్‌ను మర్యాద పూర్వకంగా నగర డిప్యూటి మేయర్ దల్లి గోవింద్ రెడ్డి , జనసేన కార్పొరేటర్,ఫ్లోర్ లీడర్ భీశెట్టి వసంత లక్ష్మి కలిసి.. ఘనంగా సత్కారించారు. డిప్యూటీ మేయర్ తనను ఎంపిక చేసినందుకు సహకరించిన వీఎంఆర్డీఏ చైర్మన్ డిప్యూటీ మేయర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## డ్రైనేజ్ పూడికతీత పనులకు శంకుస్థాపన



**మధురవాడ, జూన్ 6, మేజర్ న్యూస్:** ది నుంచి పీఎం పాలెం క్రికెట్ స్టేడియం వరకూ రూ.74.50 లక్షలతో నేషనల్ హైవే కి ఇరువైపులా డ్రైనేజ్ పూడిక తీసే పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్లుగా డ్రైనేజ్ పూడిక తీయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వర్షాలు పడినా.. డ్రైనేజీ పొంగినా.. కాల్వలో మురుగంతా రోడ్డు మీదకి చేరి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందన్నారు. జీవీఎంసీ 5, 6, 7 వార్డులకు ఉపయుక్తంగా ఉండే ఈ పనులను వర్షా కాలం లోపే త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో భీమిలి జనసేన ఇంచార్జ్ పంచకర్ల సందీప్, కార్పొరేటర్లు మొల్లి హేమలత, పిల్లా మంగమ్మ, కూటమి నాయకులు పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, అచ్యుతరావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## గంటాను కలిసిన డిప్యూటీ మేయర్ దల్లి



**విశాఖపట్నం, జూన్ 5, మేజర్ న్యూస్:**భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన దల్లి గోవిందరెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. జీవీఎంసీని అభివృద్ధి బాట పట్టించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని గంటా ఈ సందర్భంగా సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ తీసుకుని ప్రజల మన్ననలు పొందాలన్నారు. గోవిందరెడ్డిని శాలువా కప్పి అభినందించారు. కార్పొరేటర్ భీశెట్టి వసంత లక్ష్మి కూడా పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత కైలాసగిరి: విశ్వనాథన్



**విశాఖపట్నం, జూన్ 6, మేజర్ న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవము సందర్భముగా వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో ప్రముఖ పర్యాటక కేంద్రం అయిన కైలాసగిరి పై స్వచ్ఛంద్రలో భాగంగా కైలాసగిరిని ప్లాస్టిక్ రహిత కైలాసగిరిగా మార్చేందుకు తీసుకొన్న నిర్ణయం మేరకు గురువారం అధికారులు మరియు సిబ్బంది అంతా మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వస్తువులను మరియు చెత్తను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ మానవ జీవన విధానం పర్యావరణహితంగా ఉండాలని, విరివిగా ప్లాస్టిక్ వాడకం భావి తరాల మనుగడకు పెనుముప్పని, ప్లాస్టిక్ వాడకాన్ని కనీస స్థాయికి తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ వినియోగ విధానాల వైపు మన అడుగులు పడాలని ఆకాంక్షించారు . వీఎంఆర్డీఏకు సంబంధించిన పార్కుల్లో, పర్యాటక ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించే విధంగా చర్యలు తీసుకొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మురళీకృష్ణ, పర్యవేక్షక ఇంజినీర్ భవానీ శంకర్, కార్యనిర్వహక ఇంజినీర్లు రామరాజు, దుర్గా ప్రసాద్, రాంబాబు, డీఎఫ్ఒ సుజాతా శివానీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భర్త కనబడలేదంటూ భార్య ఫిర్యాదు



**విశాఖపట్నం, జూన్ 5, మేజర్ న్యూస్ :** తన భర్త ఎన్ ఎన్ దొరబాబు కనిపించడం లేదని భార్య అరుణ పీఎం పోలీస్లకు గురువారం ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేశారు. సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో ఉంటున్న తన భర్త దొరబాబు కనిపించడం లేదని ఆయన ఆచూకి తెలిసిన వారు పీ ఎం పోలీస్ లకు సమాచారం యివ్వాలని సీఐ కోరారు.

## కృష్ణ కాలేజీలో పర్యావరణ దినోత్సవం




**విశాఖపట్నం, జూన్ 5, మేజర్ న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుంటూ ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా డా. వి.యస్ కృష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణములో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బి. రామవేదవ్యాస్ గారు, అధ్యాపకులు మరియు విద్యార్థుల సమక్షంలో పర్యావరణ దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకుంది. పర్యావరణ పరిరక్షణకు మొక్కను పెంచడం ఎంతో ఆవశ్యకమని తెలియజేస్తూ, విద్యార్థుల్లో స్ఫూర్తిని కలిగించే విధంగా మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణ ర్యాలీని నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణ కళాశాల అధ్యాపకులైన సన్యాసిరావు, రాజశేఖర్ రెడ్డి, మురళీకృష్ణ, సుష్మ, పద్మావతి, దీపా సౌజన్య, కళావతి, బాలమురళి మొదలగు వారు పాల్గొన్నారు. శ్రీ ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కార్యకర్తలు బంగార్రాజు, శ్రీనివాస్, జయరాం, ప్రభాకర్, మోహన్ కృష్ణ, మాధురి, ఉమాప్రవల్లిక సునీత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిఐలు ఆర్.వి.ఆర్.కే. చౌదరి, ఎ.వి.లీలారావు, డ్రోన్ పైలట్స్ నరేష్, వెంకటేష్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడటం అందరి బాధ్యత: ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 5, మేజర్ న్యూస్:** ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గురువారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా యస్.సొసైటీ మరియు అటవీ శాఖ సంయుక్తంగా కురుపాం మండలం, గొట్టివాడ పంచాయతీ, తెన్నుకర్జ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహిం చాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్లాస్టిక్ ను వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు జిల్ల కలెక్టర్ మొక్కలు నాటి సంరాంక్షించేల చర్యలు చేపట్టాలని, అన్ని ప్రభుత్వ శాఖలకు మరియు స్వచ్ఛంద సంస్థల వారికి సూచించారని అన్నారు. ఈ గొప్ప కార్య క్రమాన్ని అందరూ కలిసి బాధ్యతగా చేయాలని కోరారు. అనంతరం యస్ సొసైటీ వారు తయారు చేసిన పర్యావరణ హిత సంచులను అందరికీ పంపిణీ చేశారు. ఈకార్యక్రమం నకు యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపిడిఓ జే.ఉమామహేశ్వరి, సీడీపీవో ఐసీడీఎస్ కె.విజయ గౌరీ,అటవి శాఖ రేంజర్ మరియు సిబ్బంది తెలుగు దేశం పార్టీ నాయకులు రంజిత్ కుమార్, కొండయ్య మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## తోటపల్లి, జంజావతి పూర్తి చేయడమే లక్ష్యం: ఎమ్మెల్యే విజయచంద్ర



**సీతానగరం మే 5 మేజర్ న్యూస్:** తోటపల్లి జంజావతి ప్రాజెక్టులు నిర్మాణం పూర్తి చేసి పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర స్పష్టం చేశారు. సీతానగరం మండలం గాదెలవలస గ్రామంలో ప్రభుత్వం సబ్సిడీపై అందించిన విత్తనాలను ఎమ్మెల్యే రైతులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయా వేదికల వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణీ, ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లోనే నగదు అందించడం, అవసరమైన ఎరువులు సరఫరా, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టి రైతు పక్షపాతిగా నిలుస్తోందని పేర్కొన్నారు. అలాగే గ్రామాలలో మౌలిక వస్తువులు కల్పనకు నిధులు విరివిగా మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు త్వరలోనే గ్రామాల్లో రోడ్లు కాలువలు నిర్మాణానికి నిధులు అందిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదికారులు,కూటమి నాయకుడు పాల్గొన్నారు. అనంతరం యస్ సొసైటీ వారు తయారు చేసిన పర్యావరణ హిత సంచులను అందరికీ పంపిణీ చేశారు. ఈకార్యక్రమం నకు యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపిడిఓ జే.ఉమామహేశ్వరి, సీడీపీవో ఐసీడీఎస్ కె.విజయ గౌరీ,అటవి శాఖ రేంజర్ మరియు సిబ్బంది తెలుగు దేశం పార్టీ నాయకులు రంజిత్ కుమార్, కొండయ్య మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి సౌకర్యం కల్పించాలి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 5 (మేజర్ న్యూస్):** కురుపాం మండలం, సీతంపేట గ్రామస్తులు తమకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిని గురువారం క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీ పురంలో కలిసి వినతిపత్రం అందజేశారు. తమ గ్రామం నుండి గుజ్జుపాడు వరకు, అలాగే ఇదే గ్రామం నుండి చెరువుకొమ్మ వలస వరకు రోడ్డు వెయ్యాలని విన్నవించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి రహదారి సౌకర్యం కల్పనకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

## వనం గుడి ప్రాంగణంలో దేవతా వృక్షాలు పెంపకం



**మక్కువ, జూన్ 5, (మేజర్ న్యూస్ ) :** పార్వతీపురం మన్యం జిల్లా , శంబర గ్రామంలో వేం చేసుకున్న శ్రీ పోలమాంబ అమ్మ వారి వనం గుడి ప్రాంగణంలో దేవతావృక్షాలు పెంపకం చేపడు తున్నట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న వనం.. మనం కార్యక్రమంలో భాగంగా శ్రీ పోల మాంబ అమ్మవారి వనం గుడి ఆలయ ప్రాంగణంలో దేవత వృక్షా లను నాటడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా గురువారం నాడు ఆలయ సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఎంతో విశాలమైన ప్రదేశం కలిగి ఉన్న వనం గుడి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం వల్ల అమ్మ వారిని దర్శించుకో భక్తులకు నీడను ప్రసాదిస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.




## పర్యావరణ పరిరక్షణ కు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి

### ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం





**పార్వతీపురం, జూన్ 5, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. జూన్5, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా డిఈఐసి ఆవరణలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. డిఎంహెచ్ఓ ప్రోగ్రాం అధికారులతో కలిసి వివిధ రకాల మొక్కలు నాటి నీరు పోసారు. పర్యావరణ సమతుల్యతకు చెందిన స్లోగన్స్ చేశారు. అనంతం డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ సకల జీవరాశుల మనుగడకు పర్యావరణంలో సమతుల్యత ఉండాల్సిన ఆవశ్యకత ఉందని కాలుష్యం, విపరీతమైన ప్లాస్టిక్ వినియోగం తో సమతుల్యత దెబ్బ తింటుందని తద్వారా వాతావరణంలో అననుకూల మార్పులు చోటుచేసుకుంటాయని, భూతాపం పెరిగి భవిష్యత్తులో జీవరాశుల మనుగడ ప్రశ్నార్ధకంగా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అంతేకాక దీర్ఘకాలిక వ్యాధులు,క్యాన్సర్ మొదలగు అనారోగ్య సమస్యలు ఉంటాయన్నారు. అందరూ భాగస్వాములై పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని, వాతావరణ కాలుష్యాన్నీ తగ్గించే జీవనశైలి ప్రతీ ఒక్కరూ అవలంబించాలని, ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని,ఇళ్ళు, పరిసరాలలో,ఆవరణల్లో మొక్కలు నాటాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సీడి&ఆర్బీఎస్కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు, డిపిఎంఓ డా పిఎల్. రఘుకుమార్,వైద్యులు డా. భరత్ చంద్ర,డా.లలిత దుర్గ, ఫిజియోథెరపిస్టె లక్ష్మీనారాయణ,సిసి శ్రీనివాసరావు,తాజ్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగా వారసత్వ సంపద: కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్



**సీతంపేట జూన్ 5 మేజర్ న్యూస్ :** ఋషులు, యోగులు పూర్వ కాలం నుండే యోగాను అనుసరించారని, అప్పటినుండి మనకు వారసత్వ సంపదగా యోగా గుర్తింపు పొందిదని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు.. గురువారం సీతంపేట ఎన్ టి ఆర్ అద్వ%శీ%చార్ పార్కు ప్రాంతంలో ఐటీడీఏ పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా యోగాంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా కలెక్టర్ హాజరైనారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో ముఖ్యమంత్రి చెంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఒక యుద్ధంలా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు. ఇంత పొద్దున్నే నిద్ర నుండి మేల్కొరని ఐయితే ఏజెన్సీ ప్రాంతం ఐయినప్పటికే అన్ని శాఖలకు చెందిన అధికార యంత్రాంగం తోపాటు వారి అడుగు జాడల్లో పనిచేస్తున్న సిబ్బంది అంత పెద్ద ఎత్తున పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రతీ రోజు క్రమం తప్ప కుండా యోగా అరగంట పాటు చేస్తే ఆరోగ్యం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయ క్రిష్ణ అన్నారు. సీతంపేట లో జరిగిన యోగా కార్యక్రమానికి గౌరవ అతిది గా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జయ కృష్ణ మాట్లాడుతయోగా మంచి కార్యక్రమం అని, పాత రోజులు గుర్తుకు వస్తున్నాయాన్నారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే జయకృష్ణ హెచ్ఎన్టీసీ ఉద్యానవనం వద్ద వనం మనం కార్యక్రమం లో మొక్కలు నాటా రు. అడ్వెంచర్ పార్కులో జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు గురువారం జరిగిన యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన లైన్ డిపార్టు మెంటు శాఖలు కు పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు. డుమా, వెలుగు, ఎన్ ఆర్ జి ఎస్, ఆర్ డబ్ల్యూ ఎస్, పంచాయతీ రాజ్, ముఖ్య ంగా హెల్త డిపార్టు మెంట్, ఐటిడీ ఏ సిబ్బంది, పార్కు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పేరు పేరునా యోగా విజియానికి సహకరించిన వారందరికీ ఐటీడీఏ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ పీఓ చినబాబు, పి హెచ్ ఓ వెంకట గణేష్, టి డబ్ల్యూ ఈ ఈ పి రామాదేవి, డీ ఈ ఈ సింహాచలం, డిపి ఓ వై సతీష్, ఏ ఇ నాగభూషణం, పి ఆర్ డీ ఈ రాధా రాణి, ఏ ఈ రవి కిరణ్, డీ డీ మంగవేణి, ఏ పి ఎం కమల కుమారి, ఎంపిడిఓ బిబి మిశ్రా, కార్యదర్శి బి రామ కృష్ణ, ఐటిడిపి కోర్డినేటర్ ఇమరిక పవన్, స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దయానంద్, వెలుగు సిసిలు, ఎన్ ఆర్ ఈ జి ఎస్ మేట్స్ మహిళా సంఘ సభ్యులను, ఆశావర్కర్స్ ను పెద్ద ఎత్తున యోగాకు రప్పించారు. స్థానిక ఎస్ ఐ అమ్మన్న రావు ఆధ్వర్యంలో బందోబస్త్ ఏర్పాటు చేశారు.

## మండలంలో ఘనంగా అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం



సీతానగరం జూన్ 5 మేజర్ న్యూస్: మండలంలో ఘనంగా అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం ఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క సచివాలయం పరిధిలో పాఠశాలలో జిల్లా ఉన్నత పాఠశాల పంచాయతీ . సచివాలయ కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని . రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు అని. మనిషి మనుగడ ప్రకృతిపై ఆధారపడి ఉంటుందని, ప్రకృతి బాగుండాలంటే చెట్లు ఎక్కువగా ఉండాలన్నారు. మొక్కలు నాటి సంరక్షించుకోవడంతో పాటు, చెట్లను పరిరక్షించుకోవాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని. చెట్లను ఎక్కువగా పెంచుటద్వారా, అడవులను పరిరక్షించుకొనుటద్వారా సకాలంలో వర్షాలు పడతాయని, రుతువులు సక్రమంగా వస్తాయని, తద్వారా వ్యవసాయం దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టణ ప్రాంత ప్రజలకంటే ఆరోగ్యంగా ఉంటారని, అందుకు కారణం వారు ప్రకృతిలో జీవించడమేనన్నారు. మొక్కలు పెంచడం పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది. పాఠశాల జిల్లా పరిషత్ పాఠశాలలో సంబంధించి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు సిబ్బంది తో పాటు ఆయా గ్రామాల్లో పెద్దలు పాల్గొన్నారు

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న అలజంగి



సీతానగరం/బలిజిపేట జూన్ 5 మేజర్ న్యూస్: బలిజిపేట మండలం, నూకలవాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ కురిటి వెంకటరమణ తమ్ముడి వివాహ శుభ కార్యక్రమానికి వారి స్వగ్రామంలో జరగగా సర్పంచ్ కుటుంభం ఆహ్వానం మేరకు పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు నాయకులతో కలిసి పాల్గొని నూతన వధూవరులు చి, అప్పల నాయుడు, చి, సౌ, శ్రావణి లను ఆశీర్వదించి దీవించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాలవలస మురళీకృష్ణ, జడ్పీటీసీ ఆలజంగి రవి కుమార్, వైస్ ఎంపీపీ వెలిది సాయిరాం, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తప్పిట ప్రసాద్, పార్వతీపురం జడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి బంకపల్లి వాసుదేవరావు, చిప్పాడ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెల్లివలసలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సాయం



పూసపాటిరేగ, జూన్ 5, మేజర్ న్యూస్: నేరాల నియంత్రణ కు పోలీసులు చర్యలు చేపడుతూనే ఉన్నారు. పూసపాటిరేగ రూరల్ సీఐ రామకృష్ణ పర్యవేక్షణలో ఎస్సై దుర్గా ప్రసాద్ వ్యాపారులు పలు ప్రజాప్రతినిధుల ఆర్థిక సహకారంతో ఇప్పటికే వివిధ రహదారుల కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నేర నియంత్రణను అదుపు చేశారు. తాజాగా రెల్లివలస సర్పంచ్ ఇజ్రోతు అప్పలరాజు ఆర్థిక సహకారంతో పంచాయితీ నలుమూలల 12 నిఘా నేత్రాలు అవసరం కాగా వాటిని సమకూర్చారు. నిఘా నేత్ర పరికరాలను తెదేపా నాయకుడు ఈశ్వరరావు ఎస్సై దుర్గాప్రసాద్ కు గురువారం వితరణగా అందజేశారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత




బలిజిపేట జూన్ 5 మేజర్ న్యూస్: పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని, దీనికోసం విరివిగా చెట్లు నాటాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ప్రజలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం పార్వతీపురం నియోజకవర్గంలో బలిజిపేట మండలం అరసాడ, సీతానగరం మండలం గాదెలవలస ఆయన మొక్కలు నాటారు. అధికారులు ఎన్డీఏ నాయకులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించి పర్యావరణ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలతో అడవులు అంతరించి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆవేదన వెలిబుచ్చారు. భవిష్యత్ తరాల కోసం చెట్లను పెంచి పర్యావరణాన్ని పెంపొందించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. మొక్కలు నాటడం, వాటిని పెంచడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడుతూ ఉందని, ఈ ఏడాది కోటి మొక్కలు నాటడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పించారని ఎమ్మెల్యే విజయ చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ప్రశాంత్ కుమార్.ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్. ఉపాధి హామీ ఏపీఓ బాలకృష్ణ ఈవోపీఆర్డి వర్మ తో పాటు పలువురు అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత



మక్కువ , జూన్ 5 ,మేజర్ న్యూస్: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నాడు మండలంలో యర్ర సామంత వలస ఏకలవ్య పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ సీదరపు గంగమ్మ తో మండల ప్రత్యేక అధికారి బి శ్యామల , మండల పరిషత్ అధికారి డిడి స్వరూప రాణి , ఉపాధి హామీ పథకం వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మన అందరిపై ఉందని పిలుపునిచ్చారు.



## రాయితీ విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయచంద్ర



బలిజిపేట జూన్ 5 మేజర్ న్యూస్: పార్వతీపురం నియోజకవర్గంలో బలిజిపేట మండలం అరసాడ గ్రామంలో ప్రభుత్వం రాయితీపై సరఫరా చేసిన విత్తనాలను పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ముందస్తుగానే రైతులకు కావలసిన విత్తనాలను తెప్పించేందుకు గ్రామ సభలు నిర్వహించిందన్నారు. రైతులకు కావలసిన విత్తనాలను రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉంచిందన్నారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా అక్కడి రైతులకు రాయితీపై ఎరువులను కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, తాసిల్దార్ రత్నకుమారి, ఎంపీడీవో నగేష్,వ్యవసాయ అధికారి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేణుగోపాల నాయుడు, గొట్టపు వెంకటనాయుడు, అరకు పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షులు రామ్మోహన్‌రావు, తెదేపా నాయకులు బాబ్జి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి రైతు మృతి



బలిజిపేట జూన్ 5 మేజర్ న్యూస్: మండలంలోని కామన్న దొరవలస గ్రామానికిచెందిన బురిడి రామారావు(46) రైతు పొలం పనులు చేస్తుండగా ట్రాక్టర్ కు అనుకొని ఉన్న రోట్ వేటర్ (దుక్కిసెట్ పార్ట్) తగిలి బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం కామన్న దొరవలసలో మృతుడు బురిడిరామారావు గారు తన పొలం దుక్కుదున్నే నిమిత్తం ట్రాక్టర్ని రప్పించుకున్నారని,ఆట్రాక్టర్ వెనుక ఉన్న రోటవేటర్ కి ఉన్న మట్టి,గడ్డిని తీయమని ట్రాక్టర్ డ్రైవర్ చెప్పగా అతను రామారావు రోటవేటర్ వెనుకున్నటువంటి గడ్డితీస్తున్న క్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ అయినా బురిడి ఉమామహేశ్వరరావు నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా ట్రాక్టర్ని నడపడం వల్ల సదరు రోటవేటర్ తాలూకా బ్లేడ్స్ రామారావు తల,చెయ్యి మరియు చాతి భాగాన్ని తగిలి తీవ్రగాయాలతో మృతి చెందారని పోలీసులు తెలిపారు.కుమారుడు తిలక్ కుమార్ ఇచ్చినఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం చేస్తున్నట్లు ఎస్సై ఎం రాజేష్ తెలిపారు. మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. రామారావు మృతిపట్ల కామన్నదొరవలస గ్రామస్తులతో పాటు సీతానగరం గ్రామస్తులు, వైఎస్సార్సీపీ నాయకులు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మృతుడికి భార్య శైలజ. కుమారుడు. కుమార్తె ఉన్నారు.

## గ్రామ దేవత విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జగదీశ్వరి



గుమ్మలక్ష్మీపురం, జూన్ 5 (మేజర్ న్యూస్): జియ్యమ్మవలస మండలం, వెంకటరాజపురం గ్రామంలో రతాలమ్మ గ్రామ దేవత విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి గురువారం పాల్గొన్నారు. గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట జియ్యమ్మవలస మండల నాయకులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్యకరమైన జీవనం



**బొబ్బిలి, జూన్ 5, మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణ తోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమౌతుందని ప్రతివారు పర్యావరణాన్నిసంరక్షించుకోవటంలో భాద్యత వహించాలని బొబ్బిలి అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎమ్ రోహిణి రావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ నేపథ్యంలో గురువారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు జె సి రాజు ,క్లబ్ అధ్యక్షులు సింద్రీ శ్రీనివాసన్,కార్యదర్శి ఎలెక్ట్ శివకాంత్ లు మొక్కలు పంపిణీ చేసే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో జూనియర్ సివిల్ జడ్జి రోహిణి రావు కు ఆమె కార్యాలయం లో మొక్కలను అందించి పర్యావరణ పరిరక్షణ కు సహకరించాల్సినదిగా వారు కోరారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, దాని సమతౌక్యత పైనే సమస్త ప్రాణకోటి జీవనం ఆధార పడిఉన్నదని కాబట్టి మొక్కలను నాటటమే కాకుండా వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు .మొక్కలు నాటి కాపాడుకోవడం నిరంతర ప్రక్రియగా కొనసాగాలని పిలుపునిచ్చారు. కోర్ట్ సిబ్బంది హిమబిందు లాయర్లు పాల్గొన్నారు.

## రహదారులా!? రాళ్లబాటలా?: మువ్వల



**బొబ్బిలి, జూన్ 5, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి సంవత్సరం దాటినా బొబ్బిలి పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ పార్టీ బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ మరియు జిల్లా అధికార ప్రతినిధి మువ్వల శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందు మేము అధికారంలోకి వస్తే బొబ్బిలి రూపురేఖలు మార్చేస్తామని అనేక ప్రగల్బాలు పలికిన నేడు అధికారంలో ఉన్న నాయకులు ఈ సంవత్సరంలో ఏమి అభివృద్ధి చేశారని సూటిగా ప్రశ్నించారు. ఏ రోడ్డు చూసినా గుమ్ములు గోతులు మయంతో అనేక ప్రమాదాలకు ప్రజలుగురి అవుతున్నరని, పట్టణంలోని బైపాస్ రోడ్డు మరి దారుణంగా తయారైందని, అలాగే గోపీనాథ్ హాస్పిటల్ కి దగ్గరలో పైప్ లైన్ పాడైపోయి గత 15 రోజులుగా త్రాగునీరు భారీగా లీకై రోడ్డు చెరువుని తలపిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని అధికారులు పడుకున్నారా పనిచేస్తున్నారా అని మువ్వల ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయ్యిందని సంబరాలు జరుపుకోవడం కాదని, ఏమి అభివృద్ధి చేశామని ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. కాలగర్భంలో సంవత్సరం కలిసిపోయిందని ఇప్పటికైనా నాయకులు బొబ్బిలి రోడ్ల విస్తరణ పై దృష్టి సారించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. మువ్వల తో పాటు యువజన నాయకులు మండపాక శ్రీనివాసరావు, కార్యకర్త లు ప్రసాద్ రావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో నిర్మాణ కూలీ మృతి



**నెల్లిమర్ల, జూన్ 5, మేజర్ న్యూస్:** నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో గురువారం విద్యుత్ షాక్ కు గురై ఓ భవన నిర్మాణ కూలీ మృతి చెందారు. నెల్లిమర్ల ఎస్సై గణేష్ అందించిన వివరాల ప్రకారం.. నారాయణ పట్నం గ్రామానికి చెందిన పతివాడ నారాయణరావు జరజాపుపేటలో ఓ భవన నిర్మాణానికి పని నిమిత్తం గురువారం వెళ్లారు. పని చేసే క్రమంలో ఆయన మోసుకెళ్తున్న ఇనుప రాడ్ విద్యుత్ తీగలకు తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే పడిపోయారు. తోటి కూలీలు వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం నెల్లిమర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే నారాయణరావు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గణేష్ తెలిపారు.

## ఎన్నికల హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం



**నెల్లిమర్ల, జూన్ 5, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్న ఎన్నికల హామీలను నెరవేర్చలేదని జైబీమ్ రావు భారత్ పార్టీ విజయనగరం పార్లమెంటరీ ఇన్చార్జి చిన్నం అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు టొంపల నరసయ్య అన్నారు. ఈ సందర్భంగా నెల్లిమర్ల పట్టణంలోని రామతీర్థం జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహానికి కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై గురువారం వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చకుండా కూటమి నాయకులు మంచి పాలన అందించినట్లు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత దళితులు, మైనారిటీలపై దాడులు, అత్యాచారాలు ఎక్కవయ్యా అని చెప్పారు. ప్రజా ధనం వృథా చేస్తూ పాలనను గాలికొదిలేశారని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కనిగిరి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి మరడాన వెంకట నాయుడు, పైలా జ్యోతి, పొడుగు రామకృష్ణ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**మెరకముడిదాం జూన్ 5 మేజర్ న్యూస్:** ఒకప్పుడు తెల్లవారితే పక్షుల కిల కల రాగాలతో పల్లెలు మేల్కొని ఎటు చూసినా పక్షులు రాగాలే విపించేవి. ఇవి ఒకప్పుడు మాటలు ఇప్పుడు ఆ ఆనవాలే కనుమరుగైపోయాయి. నేడు ఆ పరిస్థితి లేదు." దానికి కారణం పచ్చని చెట్లను నరికి వేయడమే" అందు వలన ఆ చెట్లను పెంచవలసిన ఆవశ్యకత అవసరమూ ఇప్పుడు ఎంతైనా ఉంది. చెట్లు నరికి వేయడం ద్వారా వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం ఏర్పడుతోంది. అందుకే అందరూ మొక్కలు నాటాలి నాటిన మొక్కలను సంరక్షించాలి. వన మహోత్సవమును పెద్ద ఎత్తున చేపట్టాలి. మెరకముడిదాం మండలంలో గర్భాం గ్రామం లో ఎంపీడీఓ జి . భాస్కర రావు అధ్యక్షతన నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డి పి ఓ టి.వెంకటేశ్వరరావు గురువారం పాల్గొన్నారు. మొక్కలు నాటి ప్రకృతి కి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన సూచించారు. నాటిన మొక్కలను సంరక్షించాలని ప్రజలు సమిష్టిగా ఆ దిశగా కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ భాగంలో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమైనదని అన్నారు.అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ ఒకసారి వాడి పడేసిన రీసైక్లింగ్ చేసేందుకు వీలైన ప్లాస్టిక్ ప్లాస్టిక్ మాత్రమే వాడాలని సూచించారు. అనంతరం బోడందర వలస నుండి చెల్లాపురం వరకు మొక్కలు నాటే కార్యక్రమంలో డిపిఓ టి. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాస్కరరావు పంచాయతీ విస్తరణ అధికారి ఐ. విశ్వనాథం, ఉపాధి హామీ ఈసీ నరేంద్ర కుమార్, స్థానిక సర్పంచ్ గాబ్రియల్, ఉప సర్పంచ్, ఎంపిపి ప్రతినిధి తాడ్డి. సత్యం నాయుడు, మాజీ ఎంపీటీసీ,తెలుగుదేశం నాయకుడు తాడ్డి. శ్రీధర్ రావు, సీనియర్ అసిస్టెంట్ చందక. శ్రీనివాస రావు ఫీల్డ్ అసిస్టెంట్ శివ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ 14వజిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**బొబ్బిలి, జూన్ 5, మేజర్ న్యూస్:** వచ్చేనెల జూలై 26, 27 తేదీల్లో బొబ్బిలి పట్టణంలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 14వజిల్లామహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను గురువారం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ. సిపిఐ పార్టీ బొబ్బిలి నియోజకవర్గ కార్యదర్శి కండాపు ప్రసాద్ రావు మాట్లాడుతూ ఈ యొక్క మహాసభల్లో అనగారినవర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలు విజయవంతం చేయడానికి జిల్లాలో ఉన్నటువంటి అభ్యుదయవాదులు మేధావులు కార్మిక వర్గం ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు గొల్లపల్లి తౌడు. కొలుసు వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు

## పచ్చని చెట్లు.... ప్రగతికి మెట్లు



**తెర్లాం జూన్ 5 ( మేజర్ న్యూస్):** పచ్చదనం పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం తెర్లాం మండల పరిధిలోగల ప్రతి గ్రామపంచాయతీ పరిధిలోగల చెరువు గట్టు ల మీద పలు రకాల మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాములవలస గ్రామపంచాయతీ పరిధిలో గల కాగాపు వానీ చెరువు గట్టుమీద పనస మొక్కలను గ్రామ సర్పంచ్ ప్రతినిధి చప్ప ఈశ్వరరావు 50 పనస మొక్కలను నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ పరిధిలోన పెరుగుతున్న చెట్లను పరిరక్షించుకోవాలని తద్వారా వాయు కాలుష్యాన్ని శబ్ద కాలుష్యాన్ని నివారించుకోవడానికి మొక్కలు పెంపకం విధిగా చేపట్టాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా పచ్చదనం పరిరక్షణ అన్న కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు దత్తి రామకృష్ణ ఉపాధి హామీ పథక మేట్లు వేతనదారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ మొక్కను నాటాలి: ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, జూన్ 5, మేజర్ న్యూస్:** బొబ్బిలి గ్రీన్ బెల్ట్ సొసైటీ అధ్యక్షుడు ఎస్ వి.రమణమూర్తి ఆధ్వర్యంలో బొబ్బిలి మాజీ సైనికుల పర్యవేక్షణలో ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక కోరాడ వీధిలోగల స్మశాన వాటికలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన ముఖ్య అతిథిగా పాల్గొని తన చేతుల మీదుగా తన తండ్రి జ్ఞాపకార్థం వేప మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తన తల్లిదండ్రుల పేరు మీద ..ఒక మొక్కను నాటాలని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు,టిడిపి పట్టణ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, మాజీ సైనిక సంఘం గౌరవ అధ్యక్షులు మరడ రామి నాయుడు, అధ్యక్షులు రేవళ్ల కిరణ్ కుమార్ ,మాజీ సైనికులు, గ్రీన్ బెల్ట్ సొసైటీ సభ్యులు లక్ష్మణరావు చప్ప అప్పలనాయుడు, బాల భాస్కరరావు, వనమిత్ర కృష్ణ దాసు , యంగ్ మాన్ హ్యాపీ క్లబ్ అధ్యక్షుడు విజయ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## గంగాపురం ప్రజల ఆదరాభిమానాలు ఎప్పటికీ మరువలేను: విజయచంద్ర




**పార్వతీపురం, జూన్ 05, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం గంగాపురం ప్రజలు తనపై చూపుతున్న ఆదరాభిమానాలు జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై మంజూరు చేసిన విత్తనాలను గురువారం ఆయన రైతులకు పంపిణీ చేశారు. అలాగే ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం గ్రామస్తులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను నియోజకవర్గ ఇన్చార్జిగా గ్రామానికి వచ్చినప్పుడు గంగాపురం ప్రజలు చూపిన ఆధరాభిమానాలు జీవితాంతం గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ఆ కృతజ్ఞతతోనే నియోజకవర్గంలో ఏ గ్రామానికి లేని విధంగా గంగాపురం గ్రామానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రోడ్లు కాలువ నిర్మాణం చెరువుల అభివృద్ధి ఇతర సంక్షేమ పథకాలలో గంగాపురం గ్రామానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు అలాగే తెలుగుదేశం పార్టీ రైతు పక్షపాతి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గత వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రైతులు నానా యాతన పడేవారని, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైతుల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖఅధికారులు, టిడిపి నాయకులు బోను చంద్రమౌళి, గురజాన చంద్రమౌళి, గొట్టాపు వెంకటనాయుడు, తానా తిరుపతి నాయుడు, రౌతు వేణుగోపాల్ నాయుడు, సింహాచల నాయుడు, టిడిపి జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



**పూసపాటిరేగ, జూన్ 5, మేజర్ న్యూస్:** మండలంలోని కని మెట్ట పంచాయతీ శివారు గ్రామమైన గుండపరెడ్డి పాలెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం అయిన సింక ముసలయ్యకు జనసేన మండలాధ్యక్షులు జలపారి శివ రూ.10 వేల రూపాయల నగదును అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ముసలయ్య తన కుమార్తె వివాహానికి నిమిత్తమని ఆర్థిక సాయం చేయాలంటూ మండల జనసేన అధ్యక్షుడు జలపారి శివను ఆశ్రయించారు. దీనితో జనసేన పార్టీ సిద్ధాంతాలను అనుసరించి పేదవారిని ఆదుకోవాలన్న లక్ష్యంతో మండల జనసేన పార్టీ అధ్యక్షులు జలపారి శివ స్పందించారు. పేదవారికి ఆర్థిక సాయం చేయాలన్న సేవా దృక్పథంతో నిరుపేద కుటుంబం అయిన ముసలయ్య కుమార్తె వివాహానికి వేలు నగదు రూపంలో ఆర్థిక సాయం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, తౌడు తదితరులు పాల్గొన్నారు.

## శిరిడీసాయి ఆలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**పూసపాటిరేగ, జూన్ 5, మేజర్ న్యూస్:** దాతలు, గ్రామస్తుల భాగస్వామ్యంతో నిర్మించిన షిరిడి సాయి ఆలయాన్ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి గురువారం ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన వలన మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని, ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలని ఆకాంక్షించారు. అంతకుముందు ఎమ్మెల్యే లోకో నాగ మాధవి ఆలయానికి విచ్చేయగా గ్రామస్తులు జనసైనికులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు కోట్ల రఘు, అప్పలరాజు, పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

## పచ్చదనమే పరిరక్షణ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



**బాడంగి, జూన్ 5 (మేజర్ న్యూస్):** పర్యావరణ పరిరక్షణే ఆరోగ్యవంతమైన జీవనానికి పునాది అని భావించి, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాడంగి మండలంలో విస్తృతంగా మొక్కల నాటింపు కార్యక్రమాలు గురువారం నిర్వహించబడ్డాయి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో సచివాలయాల్లో, ఆర్ ఎస్ కె లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, మండల విద్యుత్ కార్యాలయంలో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో ఇన్చార్జ్ శ్రీమతి శ్రీలత (ఏఓ) తహసిల్దార్ కే సుధాకర్, జడ్పిటిసి రామారావు ఎంపీటీసీ దేవదాపల్లి శ్రీనివాసరావు సర్పంచ్ కండి రమేష్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఆలయాలు, రోడ్లపక్కన, ఖాళీ స్థలాలు, విద్యాసంస్థలు, ఇళ్ల ప్రాంగణాల్లో మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెరిగి, భవిష్యత్ తరాల మనుగడకు సహాయపడుతుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యతగా తీసుకొని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షిస్తే ఆరోగ్యవంతమైన, హరిత భారతం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖర్, ఏ పీ ఓ సాయిరాం, మండల విద్యుత్ అధికారి శివ శంకర్, ఏపిఎం రత్నకుమార్, టి ఏ, సి సి, ఎఫ్ ఏ లు కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు

## టెండర్లు పిలిచి ఆమోదించిన పనులను సకాలంలో పూర్తి చేయాలి



**బొబ్బిలి, జూన్ 5, మేజర్ న్యూస్:** రానున్న వర్షాకాలం దృష్ట్యా ఇదివరకే టెండర్లు పిలిచిన పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించి పూర్తిచేసేలా చూడాలని మున్సిపల్ చైర్మన్ ఆర్. శరత్ కుమార్ ఆదేశించారు. కౌన్సిల్ సమావేశంలో గురువారం ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపాదించిన పనులకు సైతం త్వరితగతిన అంచనాలు తయారుచేసి టెండర్లు పిలిచేలా చూడాలని ఆదేశించారు. కాలువలు మరియు కల్వర్టులకు చేయవలసిన మరమ్మతులు గుర్తించి వెంటనే చేపట్టాలని ఆదేశించారు. బోర్ వెల్స్ కు మరియు కుళాయిలకు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. పైప్ లైన్ల యొక్క లీకులను అరికట్టాలని ఆదేశించారు. మరమ్మతులకు గురైన వీధి దీపములను గుర్తించి వాటి స్థానంలో క్రొత్తవి వేయించాల్సినదిగా ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ సిబ్బంది, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**గరుగుబిల్లి, జూన్ 4, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు పలుచోట్ల విద్యుత్ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులు చేపట్టనున్న నేపథ్యంలో గరుగుబిల్లి మండలంకు సంబంధించి ఆయా గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంకాలం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నారు. పలు చోట్ల నిర్వహణ పనులు కారణంగా గరుగుబిల్లి,నాగూరు, విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపు దల చేయనున్నారు. ఈమేరకు ఉదయం 9గంటల నుండి సాయం కాలం నాలుగు గంటల వరకు గరుగుబిల్లి తోపాటు గొట్టివలస, గొల్లవానివలస, తులసిరామినాయు డువలస, మరుపెంట, దలాయి వలస,బురదవెంకటాపురం, పెద్దూరు,చినగుడబ,పెదగుడబ, వల్లరిగుడబ,సన్యాసిరాజుపేట, కొత్తపల్లి, శివ్వాం ,సీమలవానివలస, పోలినాయుడువలస,తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయనున్నారు. ఆయా గ్రామాల పరిధిలో పలుచోట్ల విద్యుత్ వైర్లను సరి చేయడంతో పాటు విద్యుత్తు సరఫరా చేస్తున్న విద్యుత్తు లైన్ లకు ఆనుకుని ఉన్న చెట్లు కొమ్మలను తొలగించడం జరుగుతుం దన్నారు. నిర్వహణ పనులు కారణం గా విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్న నేపథ్యంలో వినియోగ దారులు ఈవిషయ%శీ%ను గమనిం చాలని మండల విద్యుత్ శాఖ అసి స్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాస నాయుడు తెలిపారు.

## దత్త సాయి ఆలయ శిఖర పునః ప్రతిష్ట

**విజయనగరం టౌన్ జూన్ 5, మేజర్ న్యూస్:** ధర్మపురి రోడ్డులో ఉన్న



రోడ్ లో ఉన్న దత్త సాయి సమర్థపీఠంలో గురువారం సాయిబాబా ఆలయ శిఖర పునః ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమాన్ని అవధూత సాయి సుందర మహారాజ్ చేతుల మీదుగా ఉదయం 8:45 నిమిషాలకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1989 సంవత్సరంలో ఆలయ శంకుస్థాపన జరిగిందని అనంతరం 1990 సంవత్సరం ఏప్రిల్ 4 శ్రీరామ నవమి రోజున శిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట జరిగిందన్నారు. నాటినుండి నేటి వరకు దేవాలయంలో విశేష పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలోని శిరిడి సాయిబాబా దేవాలయం మొదటగా ఇక్కడే కట్టడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో ఆలయానికి మార్పులు చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా గురువారం ఆలయ శిఖర ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. దేవాలయంలో నిరంతరం గురు పౌర్ణమి, ముక్కోటి ఏకాదశి, శ్రీరామనవమి, రోజున సాయిబాబా విగ్రహానికి ప్రత్యేక పాలాభిషేకాలు భక్తులతో నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి గురువారం షిరిడి సాయిబాబా ఉత్సవ విగ్రహానికి పాలాభిషేకాలు నిర్వహించడంతోపాటు ప్రత్యేక పూజలు జరుగుతాయి అన్నారు. భక్తుల సౌకర్యార్థం గుర్ల మండలం లో తాను ప్రత్యేక ఆశ్రమాన్ని నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధికి కృషిచేసిన సన్నీ బాబు, రామ్మోహన్, కృష్ణ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. దేవాలయంలో జరిగే వివిధ కార్యక్రమాలలో భక్తులంతా పాల్గొనాలని కోరారు

జాతరలు, సభలు, సమావేశాల్లో

# నిఘాకు అత్యాధునిక డ్రోన్

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



విజయనగరం క్రైమ్,జూన్ 5, మేజర్ న్యూస్: జిల్లాలో నిర్వహించే సభలు, సమావేశాలు, జాతర్లలో మరింత నిఘాను ఏర్పాటుకు ప్రత్యేకంగా రూపొందించిన2 టెథర్డ్ డ్రోన్ ను రాష్ట్ర పోలీసుశాఖకు జిల్లాకు మంజూరు చేసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. సాధారణ డ్రోన్స్ కు భిన్నంగా, ప్రత్యేక అవసరాలకు కోసం రూపొందించిన టెథర్డ్ డ్రోన్ పని తీరును జిల్లా ఎస్పీ జూన్ 5న జిల్లా పోలీసు కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ఒక నిర్దిష్ట ప్రదేశాల్లో నిర్వహించే సభలు, సమావేశాలు, జాతర్లలో మరింత నిఘాను ఏర్పాటు చేసేందుకు టెథర్డ్ డ్రోన్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ డ్రోన్ సుమారు 10గంటలపాటు గాలిలో తేలుతూ ఒక నిర్దిష్ట ప్రదేశంలో జరిగే కార్యకలాపాలపై నిఘాఏర్పాటు చేసే సామర్థ్యం కలిగి ఉన్నదన్నారు. ఎలక్ట్రిక్ పవర్ లేదా జనరేటరు సహాయంతో ఒక కేబుల్ ఆధారంగా డ్రోన్ పని చేస్తుందన్నారు. ఈ అత్యాధునికి డ్రోన్ సహాయంతో ఒక ప్రాంతంలో నిరంతర నిఘా ఏర్పాటు చేయడానికి, ఒక ప్రాంతంలో అకస్మాత్తుగా జరిగే విపత్తుల్లో సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు, మారుమూల ప్రాంతాల్లో కమ్యూనికేషన్ టవర్ గాను, ఇంటర్నెట్ సేవలందించేందుకు ఫ్లోటింగ్ టవర్ గాను ఉపయోగపడుతుందన్నారు. జి.పి.ఎస్. అవాంతరాలు ఉన్న ప్రదేశాల్లో కూడా ఈ డ్రోన్ పని చేసే సామర్ధ్యంతోపాటు ఈ డ్రోను అదనంగా పబ్లిక్ అడ్రస్ సిస్టం, డే/నైట్ విజన్ కెమెరా, ఏఐ కెమెరాలను కలిగి ఉన్నాయన్నారు. ధర్నాలు, నిరసనలు తెలిపే సమయంలో నిరసనకారులు లేదా పోలీసు సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టం కూడా ఈ టెథర్డ్ డ్రోన్ కు అమర్చబడి ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీసుశాఖ అవసరాలను బట్టి ఈ టెథర్డ్ డ్రోన్ ను ప్రజలు ఎక్కువగా గుమిగూడే ముఖ్య వ్యక్తుల సభలు, సమావేశాలు, జాతర్లలో నిఘా ఏర్పాటు చేసేందుకు వినియోగించనున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిఐలు ఆర్.వి.ఆర్.కే. చౌదరి, ఎ.వి.లీలారావు, డ్రోన్ పైలెట్స్ నరేష్, వెంకటేష్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



మెంటాడ, జూన్ 5, మేజర్ న్యూస్: మండలం లోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటిన యం.పి.పి రెడ్డి సన్యాసి నాయుడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవు లను కాపాడుకోవాలి, జలవ నరులను సంరక్షించుకోవడం మన కర్తవ్యం. అందుకే ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టింది, దీనిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు.మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి మన వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ముందుకు వెళ్దాం పర్యావరణ పరిరక్షణ కు మన అందరం కలిసి పని చేద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యం.ఆర్.ఓ కోరాడ శ్రీనివాసరావు ఇ.ఓ.పి.ఆర్.డి విమల కుమారి మెంటాడ వైద్య అధికారిని జి.కల్పన సీనియర్ అసిస్టెంట్ శర్మ జూనియర్ అసిస్టెంట్ సంతోష్ మండల పరిషత్ సిబ్బంది ఉపాధి హామీ టీసీలు టిడిపి కార్యకర్తలు నాయకులు, మరియు మండల అధికారులు పాల్గొన్నారు.

టెండర్లు పిలిచి ఆమోదించిన పనులను సకాలంలో

# పూర్తి చేయాలి



బొబ్బిలి, జూన్ 5, మేజర్ న్యూస్: రానున్న వర్షాకాలం దృష్ట్యా ఇదివరకే టెండర్లు పిలిచిన పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించి పూర్తిచేసేలా చూడాలని మున్సిపల్ చైర్మన్ ఆర్. శరత్ కుమార్ ఆదేశించారు. కౌన్సిల్ సమావేశంలో గురువారం ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపాదించిన పనులకు సైతం త్వరితగతిన అంచనాలు తయారుచేసి టెండర్లు పిలిచేలా చూడాలని ఆదేశించారు. కాలువలు మరియు కల్వర్టులకు చేయవలసిన మరమ్మతులు గుర్తించి వెంటనే చేపట్టాలని ఆదేశించారు. బోర్ వెల్స్ కు మరియు కుళాయిలకు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. పైప్ లైన్ల యొక్క లీకులను అరికట్టాలని ఆదేశించారు. మరమ్మతులకు గురైన వీధి దీపములను గుర్తించి వాటి స్థానంలో క్రొత్తవి వేయించాల్సినదిగా ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ సిబ్బంది, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి పాల్గొన్నారు.

## పచ్చదనమే పరిరక్షణ -ప్రతి ఒక్కరూ బాధ్యత




రామభద్రపురం, జూన్ 5, మేజర్ న్యూస్: పర్యావరణ పరిరక్షణే ఆరోగ్యవంతమైన జీవనానికి పునాది అని భావించి, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామభద్రపురం జిల్లా పర్షిత్ హైస్కూల్ ఆవరణలో విస్తృతంగా మొక్కల నాటింపు కార్యక్రమాలు గురువారం నిర్వహించబడ్డాయి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో సచివాలయాల్లో, ఆర్ ఎస్ కె లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, మండల విద్యుత్ కార్యాలయంలో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టబడ్డాయి.ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ మండల అభివృద్ధి అధికారి రత్నం డిప్యూటీ తహసిల్దార్ గిరిధర్ మండల విద్యాశాఖ అధికారి తిరుమల ప్రసాద్ సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు ఏ పి ఓ త్రినాథరావు ఈ ఓపి ఆర్ డి వెంకటరమణ ఈ సి సత్యనారాయణ ఈ ఓ శ్రీనివాసరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఆలయాలు, రోడ్లపక్కన, ఖాళీ స్థలాలు, విద్యాసంస్థలు, ఇళ్ల ప్రాంగణాల్లో మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెరిగి, భవిష్యత్ తరాల మనుగడకు సహాయపడుతుందని పేర్కొన్నారు పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యతగా తీసుకొని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షిస్తే ఆరోగ్యవంతమైన, హరిత భారతం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పిరిడి లో మొక్కలు నాటే కార్యక్రమం



బొబ్బిలి, జూన్ 5, మేజర్ న్యూస్: ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం బొబ్బిలి మండలం పిరిడి గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శంభంగి లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కను నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే మొక్కను నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పి, రవికుమార్, డిప్యూటీ ఎంపిడిఓ అల్లు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని యువకుడు మృతి



రామభద్రపురం, జూన్ 5(మేజర్ న్యూస్): మరో 5 నిమిషాల్లో ఇంటికి చేరుకుంటానన్న తరుణంలో ఒక యువకుడిని మృత్యువు కబలించింది. మండల పరిధిలోని ఆరికతోట జాతీయ రహదారిపై గురువారం సా యంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే ముర్మరణం పాలయ్యాడు. ఎస్ఐ వెలమల ప్రసాద్ కథనం ప్రకారం దత్తిరాజేరు మండలం స్టేషన్ బూర్జవలసకు చెందిన కస్తూరి సాయి(21) ఆరికతోట నుంచి స్వగ్రామం స్టేషన్ బూర్జవలస ద్విచక్రవాహనంపై వెళు తుండగా విజయనగరం నుంచి రామభద్రపురం వసు న్న లారీ ఆరికతోట సమీపంలో ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడని ఎస్ఐ వెలమల ప్రసాదరావు తెలిపారు. మృతునికి తండ్రి ప్రభాకరరావు, తల్లి లక్ష్మీతోపాటు మరొక ఇద్దరు అన్నదమ్ములు కూడా ఉన్నారు. ట్రాక్టర్ నడుపుతూ వ్యవసాయం చేస్తూ యువకుడు జీవనం సాగిస్తున్నాడు. తమకు ఎంతో ఆధారంగా ఉంటాడని అనున్న సమయంలో ఈ విధంగా మృత్యువు కబలించిందని తల్లిదండ్రులు రోధన వర్ణనాతీతం. సంఘటనా స్థలం వద్ద మృతుని బంధువులు, గ్రామస్తులు రోధనలతో ఆ ప్రాంతమంతా నిండిపోయింది. మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం బాడంగి సీహెచ్సీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## చందలూరు పాఠశాలలో పర్యావరణ దినోత్సవ వేడుకలు



లక్కవరపుకోట, జూన్ 5, మేజర్ న్యూస్:లక్కవరపుకోట మండలం చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "లక్ష్య ఫౌండేషన్" ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శివరామకృష్ణ, ఎస్ఎంసి చైర్మన్ బందారు సన్యాసిరావు సమక్షంలో ఎస్.కోటకి చెందిన లక్ష్య ఫౌండేషన్ సభ్యులు మరియు ఉపాధ్యాయులు చీమలపాటి శర్మ, వెంపడాపు ఈశ్వరరావు, గొల్లు శ్రీనివాసరావు, మాదెం భాస్కరరావు, అజ్జాడ నరేష్, రహీం షేక్ లాల్, గేదల సత్యం, బర్నికాన వెంకటరావు జామి వెంకట రమణ, ఇర్రా హేమంత్, చింత అప్పారావు, ఇర్రా విజయ్ తదితరుల ఆధ్వర్యంలో చందులూరు ఉన్నత పాఠశాల ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను, పూల మొక్కలను నాటారు. మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం ద్వారా రాబోయే తరానికి ఆక్సిజన్ అందించగలిగిన వారమవుతామని హెచ్ఎం ఎస్ శివరామకృష్ణ మరియు ఎస్ఎంసి చైర్మన్ బందారు సన్యాసిరావు తెలిపారు

## వెన్ను పోటు..గొడ్డలివేటు పేటెంట్ జగన్ రెడ్డిదే: ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, జూన్ 05: మేజర్ న్యూస్:** కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా ఆడుతున్న జగన్ ముఠా అని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె రంగారావు (బేబినాయన) తెలిపారు. తొలి ఏడాదిలో 10శాతం హామీలను కూడా అమలు చేయని జగన్ ప్రభుత్వం మమ్మల్ని విమర్శిస్తోందని ఆశ్చర్యం కలుగుతుంది. ఏ ప్రభుత్వమూ చేయని విధంగా తొలి ఏడాదిలో 70% హామీలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం అని తెలిపారు. గత ఐదేళ్లలో 85 శాతం హామీలకు ఎగనామం పెట్టిన జగన్ సర్కార్ అని ఎద్దేవా చేశారు. వైసీపీ పార్టీని స్థాపించిన శివకుమార్ దగ్గరనుండి వైకాపా పార్టీని కబ్జా చేసి, అతనికి వెన్నుపోటు పొడిచారు..ఎత్తుకుని పెంచిన బాబాయ్ ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచారు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచారు.ఐదేళ్లలో 85శాతం హామీలకు ఎగనామం పెట్టి, ప్రజలకు వెన్నుపోటు పొడిచారు. అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చాము.లిమత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశాం. కూటమి పాలనలో తొలి ఏడాదిలో 70% హామీలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.మొదటి నెలలోనే రూ.4 వేలు పింఛను పెంచి, అమలు చేశాము, నెలకు రూ.2720 కోట్లు,ఏడాదికి రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం.. 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి, మొదటి సంతకం మాట నిలబెట్టుకున్నాం.. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. 203 అన్న క్యాంటీన్లు తెరిచి, పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్నాం.. 21 దేవాలయాల్లో నిత్య అన్నదానం ప్రారంభిస్తున్నామని తెలిపారు.

**బొబ్బిలి నియోజకవర్గం అభివృద్ధి:** కూటమి ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా బొబ్బిలి పట్టణంలో ఉన్న ఫూల్ బాగ్ రోడ్డును బుడా చైర్మన్ శ్రీ తెంటు లక్ష్ము నాయుడు గారు సహకారంతో అభివృద్ధి చేస్తామని, అలాగే గొర్లి సీతారాంపురం రోడ్డు మరియు పాత బొబ్బిలికి వెళ్లే రోడ్డును (రైల్వే స్టేషన్ జంక్షన్ నుండి పాత బొబ్బిలి) కొరకు రూ9.0 కోట్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే టెండర్లు పిలిచి ఆ రోడ్ల సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.. పవన్ కళ్యాణ్ గారు సహకారంతో ఇప్పటికే గ్రామాలలో రోడ్లు వేశామని, ఇంకా కొన్ని గ్రామాలకు కనెక్టివిటీ రోడ్ల కోసం ఎస్టిమేట్లు పంపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**సీతంపేట జూన్ 5 మేజర్ న్యూస్:** : గురువారం సీతంపేట ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సీతంపేట మండలంలో విస్తృతంగా పర్యటన జరిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. పీఎం జన్ మాన్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. కాగా కార్యక్రమంలో స్వయంగా సర్వేలో పాల్గొన్నారు. సీతంపేటలో పిఎం సూర్య ఘర్ క్రింద ఏర్పాటు చేసిన విద్యుత్తు ఉత్పత్తిని పరిశీలించారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో పని తీరును పరిశీలించుటకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో పరికరాల పనితీరును పరిశీలించుటకు స్వయంగా చెవికి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రి సేవలు చక్కగా ఉండాలన్నారు. గిరిజనులు వచ్చే ఆసుపత్రి అని, ఇటువంటి ప్రదేశాల్లో మంచి వైద్యం అందించాలని సూచించారు. ప్రజల హృదయాల్లో నిలిచిపోవాలని అన్నారు. బ్లడ్ బ్యాంక్ ను పరిశీలించారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత...



**మక్కువ , జూన్ 5 ,(మేజర్ న్యూస్ ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నాడు మండలంలో యర్ర సామంత వలస ఏకలవ్య పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ సీదరపు గంగమ్మ తో మండల ప్రత్యేక అధికారి బి శ్యామల , మండల పరిషత్ అధికారి డిడి స్వరూప రాణి , ఉపాధి హామీ పథకం వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మన అందరిపై ఉందని పిలుపునిచ్చారు.

## ఆర్ట్స్ సంస్థ 33వ వార్షికోత్సవం




**పాలకొండ, జూన్ 05: మేజర్ న్యూస్:** ఆర్ట్స్ సంస్థ 33 వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ గోపిదేవి పేట గ్రామంలో మొక్కలను నాటించి తరువాత సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ 33 వేలుగా వసంతాలుగా వేడుకల్లో పాల్గొన్నందుకు ఎంతో సంతోషకరంగా ఉందని గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంస్థ కేంద్రంలో చైతన్యవంతం చేసి జీవనోపాది అభివృద్ధి చేసి వారిలో నైపుణ్య అభివృద్ధి చేయించి కూర్చోవడం జరుగుతుందన్నారు. అలాగే నూక సన్యాసిరావు డైరెక్టర్ ఆర్ట్ సంస్థ ఎన్నో ఉద్యోగ అవకాశాలు వచ్చినప్పటికీ ఈ నిరుపేద కుటుంబాలలో ఆదుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసి ఎందరో జీవితాలకు వెలుగులు నింపారని అలాగే ఆదివాసి రైతులకు పైనాపిల్ మార్కెటింగ్ లో రైతు ఉత్పత్తిదారుల కంపెనీలు ఏర్పాట్లు ఎంతో కీలకంగా పని చేశారని కోవిడ్ మహమ్మారి టైంలో అనేక సేవలు అందించారని ఈ విధంగా ఈ ప్రాంతంలో ఇలాంటి సంస్థలు పని చేస్తే ప్రజలకు మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు అలాగే పర్యావరణ దినోత్సవం గా మొక్కలు నాటించాలని ప్రతి ఒక్కరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని మొక్కలులో పంపక అభివృద్ధి చేయాలని సూచించారు అలాగే ఆర్ట్ సంస్థ వారు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా రక్తదానము శిబిరాన్ని మరియు గోగుణాలతో తయారుచేసిన ఉత్పత్తులను ప్రారంభించారు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జగన్మోహనరావు సహకారంతో 102 మంది వాలంటీర్లు నుండి రక్తదానం సేకరణ చేసి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టి నాగార్జున డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ నాబార్డ్ మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో నిర్వహించి ర్యక్రమం నిర్వహించే తోటలు పెంపకం గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నాబార్డ్ వారి సహకారంతో రైతు ఉత్పద్దాల కంపెనీలు ఎంతో అభివృద్ధిని సాధించారని కనుక సంస్థ వారికి సన్యాసిరావు గారికి వారి సిబ్బందికి అభినందనలు తెలియజేశారు శివాల సూర్యం చైర్మన్ డి సి సి బి శ్రీకాకుళం మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రజలందరూ సేవలు వినియోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు కే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అర్ట్స్ సంస్థ వాటరషెడ్ కార్యక్రమాలు నాటు కోళ్ల అభివృద్ధి మెరుగైన వ్యవసాయ యాంత్రికరణ మంజం సహజ ఉత్పత్తిదారుల కంపెనీ ద్వారా పైనాపిల్ విలువ ఆధారిత శిక్షణలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పి ఉదయ బాబు వ్యవసాయ శాస్త్రవేత్త రాగోలు డి సత్యనారాయణ సీఈవో డి సి సి బి శ్రీకాకుళం టి రాజశేఖర్ శాస్త్రవేత్త ఉద్యానవన పరిశోధన కేంద్రంపెద్దపేట ఖండాపు గోవిందరావు ఎంపీటీసీ ప్రతినిధి పెద్దపేట శ్రీమద ఐయంతి ఉద్యానవన అధికారి శ్రీనివాస్ గారు మండల వ్యవసాయ అధికారి మరియు ఉత్తమ రైతులకు అవార్డులను మహవిష్కరించి సన్యాసిరావు మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా 33 ఫౌండేషన్ డే సందర్భంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను పిల్లల అభివృద్ధి భూమి అభివృద్ధి భూమి హక్కు పట్టాలు చేయించడం గ్రామీణ ప్రాంతాల్లో సహజవనులు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా అనేక జీవనోపాదులను అభివృద్ధి చేయడం జరిగిందని దీనికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఫండింగ్ ఏజెన్సీ వాళ్లకు సహకరిస్తున్న గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు ఆదివాసి సాంస్కృతి డాన్సతో కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో శంకర్, సందీప్, సిబ్బంది పాల్గొన్నారు

## యువతను పారిశ్రామికవేత్తలు చేయడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం: ఎమ్మెల్యే జయకృష్ణ



**పాలకొండ, జూన్ 05: మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం యువతను పారిశ్రామికవేత్తలు చేయాలనే ఉద్దేశంతోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు అభివృద్ధి చేయాలని కృతనిత్యంతో ఉందని, దీనికి అనుగుణంగానే 175 నియోజకవర్గాల్లో స్థల సమీకరణ చేసి ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణ పనులను చేపడుతున్నట్లు ఎం.ఎస్ ఎం.ఇ. డెవలప్మెంట్ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ తెలిపారు. గురువారం ఆయన పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ని ఆయన స్వగృహం రాజుపురంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పార్కులు ద్వారా గిరిజన యువతకు పూర్తిస్థాయి అవగాహన కల్పించి, ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు అందించి యువతను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని తెలిపారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ నూతన పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇచ్చేలా కుటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాలకొండ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. కొన్ని రోజుల్లోనే ముఖ్యంగా గిరిజన మరియు ఇతర నేపథ్య వర్గాలలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించడానికి యేర్పాట్లు చేస్తున్నామన్నారు. గిరిజన యువతను మరియు అన్ని వర్గాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ ఎంఎస్ఎంఈ పార్కులు దోహదపడతాయని, ప్రభుత్వం ద్వారా కూడా అన్ని విధాల వెసులుబాట్లు కల్పిస్తూ ఈ పార్కుల ద్వారా యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రయత్నిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పాలకొండ పట్టణ జనసేన నాయకులు కొండదాడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలే మనిషికి ప్రాణవాయువు



**సీతంపేట జూన్ 5 మేజర్ న్యూస్:** మనిషి మనుగడకు మొక్కలే ప్రాణవాయువని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం సీతంపేట ఉద్యానంలో ఏర్పాటు చేసిన వనం-మనం కార్యక్రమంలో పాలకొండ శాసన సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రారంభించిన వనం మనం కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంలా కాకుండా సొంత కార్యక్రమంగా జరుపుకోవాలని అన్నారు. ప్రజలు, స్థానిక స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో పచ్చదనాన్ని మెరుగుపరచడానికి వనం మనం కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఐదు లక్షల మొక్కలు నాటడమే లక్ష్యమన్నారు. ఇందులో ప్రజలే భాగస్వాములని, ఇంటి ఆవరణలోనూ, బయట బహిరంగ ప్రదేశంలోను మొక్కలు నాటి వాతావరణ సమతుల్యతలో మార్పు తీసుకురావాలని కోరారు. జిల్లాలో పచ్చదనం శాతం పెంచడమే లక్ష్యమని చెప్పారు. జిల్లాలో ప్రస్తుతం 38 శాతం పచ్చదనం ఉందని, దానిని 50 శాతంకు పెంచేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ మొక్కలను పెంచడం ద్వారా మనిషి మనుగడ సాధ్యపడుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరు ఒక మొక్కను నాటాలని కోరారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా సుమారు 180 కొబ్బరి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మొక్కలను రక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ అధికారి కె రామచంద్రరావు, సహాయ ప్రాజెక్ట్ అధికారి జి. చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# 11ఏళ్లుగా సీతంపేటలో యోగా



**సీతంపేట జూన్ 5 మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటీ డీ ఏ ప్రాజెక్ట్ అధికారుల ఆధ్వర్యంలో 11ఏళ్లు గా కార్యక్రమం జాముగుతుందని ప్రముఖ యోగా మాస్టారు జనార్ధన రావు తెలిపారు. గురువారం దాదాపు పది వేలు మందితో యోగా కార్యక్రమం పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే జయ కృష్ణ పాల్గొనడంతో యోగాకు వన్నె తెచ్చింది. ఎలాగయినా యోగా విజయ వంతం కావాలని పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి పట్టు బట్టారు.తమ సిబ్బందిని అనుక్షణం ఆదేశిస్తూ వచ్చారు. అలాగే వచ్చిన మహిళ సంఘ సభ్యుల హాజరు తీసుకున్నారు. వెలుగు సిసి లు, సిబ్బంది కీలక పాత్ర పోషించారు. నాటి పీఓ శివశంకర్ హైస్కూల్ మైదానం లో తొలిసారి పెద్ద ఎత్తున యోగా నిర్వహించారు. ఐయితే యోగాలో పాల్గొన్న శాఖలు సిబ్బందితో ప్రోత్సా హం కల్పించేందుకు కలెక్టర్, ఎమ్మెల్యే, పీఓ తో సిబ్బందితో ఫోటో లు తీయించి మరింత ఉత్సాహాన్ని నింపారు. తమను కలెక్టర్, పీఓ, ఎమ్మెల్యే లు గుర్తించారని సిబ్బంది కష్టాన్ని మరిచి మురిసి పోయారు.ల అభివృద్ధి భూమి అభివృద్ధి భూమి హక్కు పట్టాలు చేయించడం గ్రామీణ ప్రాంతాల్లో సహజవనులు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా అనేక జీవనోపాదులను అభివృద్ధి చేయడం జరిగిందని దీనికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఫండింగ్ ఏజెన్సీ వాళ్లకు సహకరిస్తున్న గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు ఆదివాసి సాంస్కృతి డాన్సతో కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో శంకర్, సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి




**సీతంపేట జూన్ 5 మేజర్ న్యూస్ :** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో "నిషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల వినియోగ నివారణపై అవగాహనకు వాక్ థాన్ కార్యక్రమం గురువారం సీతంపేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ సమక్షంలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దృక్పదంతో యువత, మహిళలు, విద్యా సంస్థలు, ప్రజల భాగస్వామ్యంతో భారీ స్థాయిలో అవగాహన కల్పించాని అన్నారు. నిషా ముక్త్ భారత్ అభియాన్ ప్రారంభమైనప్పటి నుండి అనేక రకాల కార్యకలాపాలు వినూత్న పద్ధతుల ద్వారా దేశవ్యాప్తంగా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. యువత, ప్రజలు అవగాహన పెంపొందించు కోవాలని కోరారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే ఆరోగ్యం గుల్ల అవుతుందని, కుటుంబ ఆర్ధిక స్థితిగతులు నాశనం అవుతుందని వివరించారు. వివిధ రూపాల్లో మాదక ద్రవ్యాలు ఉంటాయని, వాటిని గ్రహించి దూరంగా ఉండాలని ఆయన కోరారు. కుటుంబ స్థితిగతులు, సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగం వలన నశించే సామాజిక గౌరవం, వారిపై ఉండే నిఘా వంటి అంశాలతో అనవసరంగా ఇబ్బందులు పడతారని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు కె కవిత, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ అధికారి కె రామచంద్రరావు, ఐటిడిఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి జి. చినబాబు, పర్యాటక శాఖ అధికారి ఎన్ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు

# నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు



**సీతంపేట జూన్ 5 మేజర్ న్యూస్ :** జిల్లాలో నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం సీతంపేటలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కేంద్రంను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లాలో ఉన్న నాలుగు నియోజకవర్గాలలో స్కిల్ హబ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాలకొండ నియోజకవర్గం, సీతంపేట మండలంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కేంద్రంలో నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం శాంప్లింగ్ టైలర్ కోర్సులను ప్రారంభించామని, ఇందులో శిక్షణ తీసుకుంటున్న 30 మంది అభ్యర్థులను కలిసి శిక్షణకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ తరాల కోసం నైపుణ్యం మరియు వృత్తి విద్యను పెంపొందించే లక్ష్యంతో శిక్షణ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పారిశ్రామిక శిక్షణా కేంద్రాలు యువతకు ఉద్యోగావకాశాలను పొందడానికి సహాయపడతాయని, పారిశ్రామిక శిక్షణ ద్వారా, యువతకు వివిధ కంపెనీలలో పనిచేయడానికి, ఉజ్వలమైన భవిష్యత్ ను పొందడానికి అవసరమైన శిక్షణను పూర్తి చేసి మంచి ఉద్యోగాలను సంపాదించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి కె.సాయి కృష్ణ చైతన్య, ప్రభుత్వ ఐ టీ ఐ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల కృష్ణ, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# లుంబూరులో పర్యావరణ దినోత్సవం



**పాలకొండ, జూన్ 5 మేజర్ న్యూస్ :** మండలంలో లుంబూరు గ్రామ పంచాయతీలో పర్యావరణ దినోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి పాలకొండ మండల స్పెషల్ ఆఫీసర్ మన్మధ రావు పాల్గొన్నారు. ఆయనతో పాటు గ్రామ సర్పంచ్ తిర్లంగి ఉపేంద్ర కుమార్ గారు, మండల అభివృద్ధి అధికారి రంగా రావు గారు పాల్గొన్నారు. స్థానిక స్కూల్లో మొక్కలు నాటడం జరిగింది. గ్రామంలో అంగన్వాడి సెంటర్లు, రేషన్ డిపోలు పరిశీలించడం జరిగింది. కోనేరు చుట్టూ ఉన్న గతంలో నాటిన సుమారుగా 30 పైగా కొబ్బరి చెట్లు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ స్వామిబాబు, సచివాలయ ఉద్యోగులు అమిత్ పాడి, సరోజినీ దేవి, భవాని శంకర్, హెల్త్ అసిస్టెంట్లు,గ్రామ యువకులు పాల్గొన్నారు.

# ముగిసిన అఖండ సాయినామ సప్తాహం



**గరుగుబిల్లి, జూన్ 5, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గత నెల29వ తేదీన ప్రారంభమైన 23 వ వార్షికోత్సవము మరియు 19వ అఖండ సాయి నామసప్తాహం గురువారంతో ముగిసింది. అఖండ సాయినామ సప్తాహం ముగింపు సందర్భంగా ఉదయం కాకడ హారతి, సుప్రభాతసేవ ,తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం శ్రీస్వామివారి మూల విరాట్ విగ్రహంకు క్షీరాభిషేకం కార్యక్రమమును ఘనంగా నిర్వహిం చారు. పాలాభిషేకం కార్యక్రమంలో గరుగుబిల్లి, పెద్దూరు , పార్వతీ పురం, విశాఖపట్నం, విజయనగరం, తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. అదేవిధంగా మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమ%శీ%లో గరుగుబిల్లి , హిక్కింవలస ,పెద్దూరు, రావుపల్లి, గొట్టివలస, తదితర ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదమును స్వీకరించారు.వార్షికోత్సవం సంద ర్భంగా వారం రోజులు పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించా రు.

# డిఎ జుగా సర్వేలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**సీతంపేట జూన్ 5 మేజర్ న్యూస్ :** ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (డిఎ జెజియుఎ) సర్వే కార్యక్రమంలో కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ స్వయంగా పాల్గొన్నారు. హడ్డుబంగి, మెట్టుగూడ, మొగదార తదితర గ్రామాల్లో సర్వే చేయడంతోపాటు, పిఎం జన్ మాన్ క్రింద జరుగుతున్న గృహ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఎ జెజియుఎ అవగాహన కార్యక్రమాలకు సిద్ధం కావడం జరుగుతుందన్నారు. జూన్ 15 నుండి 30 వరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. జూన్ 14వ తేదీ నాటికి గిరిజనులకు ముఖ్యంగా ఆదివాసి గిరిజనులకు కావలసిన అవసరాలను గుర్తించి నివేదిక సిద్ధం చేసి, ధ్రువపత్రాలను జారీ చేయాలని ఆయన ఆదేశించారు. డిఎ జుగా నిర్వహణ పట్ల సంబంధాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా గిరిజన ప్రాంతాలలో సేవలు, మౌలిక సదుపాయాలను కల్పించుట లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని ఆయన చెప్పారు. గ్రామ స్థాయి / క్లస్టర్ స్థాయి శిబిరాల ద్వారా వివిధ సౌకర్యాలను క్షేత్ర స్థాయిలో అందించుటకు ఉద్దేశించడం జరిగిందని తెలిపారు. ఈ రెండు కార్యక్రమాలను ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కలుగుటకు జూన్ 15వ తేదీ నుండి కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా వివిధ రకాల సేవలను అందించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ కార్డ్ (%ూవీ-జీ%), కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, కిసాన్ క్రెడిట్ కార్డ్ (%ఖజజ%), పియం కిసాన్ (%ూవీ-ఖ×ూాచీ%) కార్డులు, జన్ ధన్ ఖాతా, పిఎం జెజెబివై, పిఎం ఎస్ బివై బీమా కవరేజ్, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ సామాజిక భద్రత పింఛన్లు, ఉపాధి హామీ, పియం విశ్వకర్మ, ముద్ర తదితర జీవనోపాధి పథకాలు, పియం యంవివై, ఇమ్యునైజేషన్ తదితర స్త్రీ శిశు సంక్షేమ ప్రయోజనాలు మొదలైనవి అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పివిటిజి గృహాలు, గిరిజన గ్రామాలను గుర్తించడం, గ్రామ స్థాయి / క్లస్టర్ స్థాయి శిబిరాలను నిర్వహించడం, ఆరోగ్యం, ఆహారం, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, సామాజిక న్యాయం, వ్యవసాయం, రెవెన్యూ ఇతర విభాగాల సమన్వయంతో ప్రచార కాలంలో తదితర కార్యకలాపాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆధార్, ఇ - కె వై సి డాక్యుమెంటేషన్ సంబంధిత సేవల కోసం సంబంధిత విభాగాలు పనిచేస్తాయన్నారు. గ్రామ స్థాయిలో విజయవంతం కావాలని, ఆధార్ లో నమోదు కానివారిని అంగన్వాడీ సిబ్బంది నమోదు చేయించాలని ఆయన ఆదేశించారు. సంబంధిత శాఖలు జూన్ 14వ తేదీ నాటికి అవసరాలు గల లబ్ధిదారుల వివరాలను సేకరించాలని, జూన్ 15వ తేదీ నుండి జరిగే అవగాహన శిబిరాల్లో వారికి ధ్రువపత్రాలను అందజేయాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు ఇందులో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జి చిన బాబు తదితరులు పాల్గొన్నారు.

# వనం మనం కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమం



గరుగుబిల్లి, జూన్ 5, మేజర్ న్యూస్: తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం వనం మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంను చేపట్టారు.ఈమేరకు వనం మనం కార్యక్రమంలో భాగంగా పార్వతీ పురం మన్యం జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎస్ రాజారావుతో పాటు, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మొక్క లు నాటే కార్యక్రమం అనంతరం జిల్లా దేవాదయ శాఖ అధికారి రాజారావు మాట్లాడుతూ వనం మనం కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో దేవతా వృక్షములు తీసుకువచ్చి నాటడం జరిగిందన్నారు.జిల్లా లోని అన్ని దేవాలయాల్లో వనం మనం కార్య క్రమంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంను చేపట్టామున్నారు.నాటిన మొక్కలు పాడవ్వకుండా ఉండేలా చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది మరిశర్ల బలరామునాయుడు తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా పర్యావరణ పరిరక్షణ దినోత్సవ కార్యక్రమం

## మొక్కలు నాటిన స్పీకర్ సతీమణి పద్మావతి



**నర్సీపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సీపట్నం మునిసిపాలిటీ పరిధిలోని బలిఘట్టం గ్రామంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ ఆధ్వర్యంలో సోషల్ ఫారెస్టీ విభాగం సహకారంతో, గురువారం బలిఘట్టం నుండి ధర్మసాగరం వరకు రోడ్డు పక్కన 800 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఏపీ స్పీకర్ సతీమణి, వార్డ్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ తన నివాస పరిసరాల్లో కనీసం ఒక్క మొక్క నాటి, దానిని సంరక్షించాలన్నారు . నేటి తరానికి, రేపటి భవిష్యత్తు తరాలకు పచ్చదనం అందించేందుకు ఈ మొక్కలే ఆధారమని పేర్కొన్నారు. గవిరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ, "గ్రామంలోని ప్రతి వార్డులోనూ పచ్చదనం పెంచేందుకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫారెస్ట్ రేంజర్ సుబ్బారావు, తహసీల్దార్ ఎల్ రామారావు , మునిసిపాలిటీ డి.ఈ. కామేశ్ రావు , జనసేన పట్టణ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగపై శిక్షణ తరగతులు నిర్వహించాలి

## : స్పీకర్ అయ్యన్న పాత్రుడు



**నర్సీపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ ఆవరణలో అసెంబ్లీ ఉద్యోగులతో కలిసి "యోగాంధ్ర 2025" కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు ప్రారంభించారు. మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహిస్తున్న యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన రాష్ట్ర ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. జూన్ 21న విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముఖ్యమంత్రి గారితో పాటు ప్రధానమంత్రి గారు కూడా హాజరవుతారని చెప్పారు. ఈ మహా యోగకార్యక్రమంలో 5 లక్షల మంది పాల్గొననున్నారు. ఆయన మాట్లాడుతూ, చిన్నపిల్లల నుండి ముసలివాళ్ల వరకు ప్రతి ఒక్కరూ ఈ కాలంలో పని వత్తిడి, జీవనశైలిలో మార్పుల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. యోగా ద్వారా శారీరక మరియు మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చని, అందుకే ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఇంతటితోనే కాక, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలలో ఇంటర్మీడియట్ స్థాయి వరకు యోగా శిక్షణ తరగతులు నిర్వహించాలని ముఖ్యమంత్రి గారిని కోరారు. అలానే, ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, మన ఆరోగ్యంతో పాటు మన పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని, పచ్చదనాన్ని పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గారితో పాటు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు , సెక్రెటరీ జనరల్ ప్రసన్న కుమార్ , ఆయుష్ డైరెక్టర్ దినేష్ కుమార్ మరియు అసెంబ్లీ సిబ్బంది పాల్గొన్నారు.

# భీమిలి ఇండోర్ స్టేడియం అభివృద్ధి కృషి చేస్తా

## – భీమిలి ప్రజలు బాధ్యత తీసుకోవాలి

## – భీమిలి నీడీ వెల్ఫేర్ సభ్యులతో గంటా



**భీమునిపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్:** భీమిలిలో క్రీడల అభివృద్ధే లక్ష్యంగా గంటా శ్రీనివాసరావు గతంలో భీమిలిలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయడం జరిగిందని. ఆ తరువాత దాని నిర్వహణ మీద దృష్టి సారించక పోవడంతో సమస్యలు పేరుకు పోవడం జరిగింది, క్రీడా ప్రాంగణానికి ఉండాల్సిన కనీస వసతులు కూడా కల్పించక పోవడంతో క్రీడాకారులు ఈ స్టేడియం ఉపయోగించుకునే పరిస్థితి లేదని స్టేడియం చుట్టూ వీధి దీపాలు లేకపోవడంతో పాటు రాత్రి పూట కాపలాదారు కూడా లేకపోవడంతో తాగుబోతులకు అడ్డాగా మారిందని, రాత్రిపూట మద్యం తాగేసి, ఆ సీసాలను ఇక్కడే బద్దలు కొట్టేసి పడేయడం లాంటివి జరుగుతున్నాయని వుడెన్ కోర్టు అందుబాటులోకి తెస్తే క్రీడాకారులకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని భీమిలి నీడీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, ఆయన తనయుడు గంటా రవితేజ దృష్టికి తీసుకువెళ్లారు. ఇక్కడ సుమారు నలభై మంది పిల్లలు షటిల్ బ్యాడ్మింటన్ శిక్షణ తీసుకుంటుండగా, ఈ సంవత్సరం జాతీయ స్థాయి పోటీలకు ఎనిమిది మంది ఎన్నికయ్యారని. సరైన వసతులు కల్పిస్తే మరింత మంది శిక్షణకు వచ్చే అవకాశం ఉందని గంటా శ్రీనివాసరావుకు వివరించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ ఇప్పటికే 2.5 కోట్ల రూపాయలు స్టేడియం అభివృద్ధికి మంజూరై ఉందని భీమిలి ప్రజలు స్టేడియం నిర్వహణ బాధ్యత తీసుకోవాలని, ఇండోర్ స్టేడియంలో మెరుగైన వసతులు కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నీడీ వెల్ఫేర్ అధ్యక్షులు కైతపల్లి శ్రీనివాసరావు, సభ్యులు ముసునూరి సూర్య శ్రీనివాస్, కాళ్ళ సన్నీ, రాజేటి బసవ కృష్ణమూర్తి, కోచ్ ఫాల్గుణ, ఎద్దు ప్రతాప్, బైపిల్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి కాంగ్రెస్ ఇంచార్జిగా సవరవల్లి రామకృష్ణ



**భీమునిపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గా సవరవల్లి రామకృష్ణ గురువారం పార్టీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆనందపురం మండలం, శొంత్యాం పంచాయతీ, మిందివాని పాలెం కు చెందిన రామకృష్ణ కుటుంబం కాంగ్రెస్ పార్టీలో పనిచేశారు. ఆయన తాత సవరవల్లి అచ్చన్న, తండ్రి నారాయణ పార్టీలో పనిచేశారు. భీమిలి నియోజకవర్గం ఇంచార్జి గా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ఇటీవల నియామకం చేశారు. భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ గా చేసిన హాసిని వర్మ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా వెళ్ళడంతో పార్టీ ఇంచార్జ్ నియమకం జరిగింది. బ్యాంక్ కాలనీ పార్టీ కార్యాలయం పున ప్రారంభించి ఆయన నియోజకవర్గ ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాద%శీ% మహేష్, పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కె. వి. సూర్యనారాయణ, కరణం రాంమోహన్ నాయుడు, పల్లా వెంకట రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి గౌతమ్ కుమార్ పార్టీ ఇంచార్జి రామకృష్ణను ఆహ్వానించి సత్కరించారు.

# అవంతి లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**భీమునిపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్:** తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇన్నొవేషన్ కౌన్సిల్(ఐ ఐ సి), నేషనల్ సర్వీస్ స్కీమ్(ఎన్ ఎస్ ఎస్), రెడ్ క్రాస్ సంయుక్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏం. సి. ఎ. విద్యార్థుల కోసం వ్యాసరచనా, క్విజ్ పోటీలను నిర్వహించారు. "ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించండి" అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించడమే కాకుండా విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ, స్థిరమైన పరిష్కారాలపై ఆలోచించేందుకు ప్రేరేపించింది. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని మెరుగుపరిచేందుకు విద్యార్థులను ఉత్తేజితం చేయడం లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించినారు. చెట్లును నాటడం, నీటిని ఆదాచేయడం, ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలన చేసి మన భూమిని మనమే కాపాడుకుందాం అనే శంకల్పముతో ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో జరిగినది. ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ , డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, డా. షరీఫ్, రాము, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలను కనుపాపల వలె సాకాలి



**అక్కయ్యపాలెం, మే 5, మేజర్‌న్యూస్:** పీ విష్ణు కుమార్ రాజు , శాసనసభ్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గం. భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం , జీవీఎంసీ మరియు శ్రీ గాయత్రీ వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ సంయుక్త నిర్వహణలో ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విష్ణుకుమార్ రాజు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ మొక్కలను కనుపాపల వలె సాకాలని అన్నారు. విశాఖను కాలుష్య రహిత నగరముగా తీర్చిదిద్దడానికి యువత నడుము బిగించి గడపగడపకు అమ్మ పేరుతో ఒక మొక్కలు నాటి, ప్రధాని మోడీ ఆశయాన్ని నెరవేర్చాలని అన్నారు. జూన్ 21 ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలందరూ యోగా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యశాల ప్రధాన సంచాలకురాలు డాక్టర్ వేప మీనాక్షి , భారతీయ జనతా పార్టీ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్ , జీవీఎంసీ యూనిసెఫ్ విభాగం ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస రాజమణి, నేత్ర వైద్యశాల వైద్యులు డాక్టర్ జ్యోతిర్మయి ప్రొఫెసర్, డాక్టర్ ఏ వి రమణ ఇంచార్జ్ ప్రొఫెసర్ ,డాక్టర్ ప్రేమలత అసోసియేట్ ప్రొఫెసర్ , డాక్టర్ నవీన్ కుమార్ ఆర్ ఏం వో ,డాక్టర్ శ్రీ లక్ష్మి , మరగడ గౌరీ రెడ్డి , గేదెల శ్రీహరి అధిక సంఖ్యలో నేత్ర వైద్యశాల సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

# 74.50 లక్షలు వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

## ముఖ్యఅతిథిగా భీమిలి శాసనసభ్యులు గంటా



**మధురవాడ, జూన్ 5, మేజర్‌న్యూస్:** జి.వి.యం.సి జోన్–2 పరిధి 5,6,7వ వార్డులలో కొమ్మాది నుండి క్రికేట్ స్టేడియం వరకు రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు లో వున్న కాలువలో పూడికలు వ్యర్థాలు తొలగింపు చేయునిమిత్తం అంచనా విలువ మొత్తం రూ.74.50 లక్షలు, వ్యయంతో శంకుస్థాపన నిర్వహించిన భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాస్, 5,7,వార్డుల కార్పొరేటర్లు మొల్లి హేమలత, పిల్లా మంగమ్మ, స్థానిక కూటమి నేతలు.

## ప్లాస్టిక్ కాల్షియన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**– పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది**

**– ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్క నాటిన ఎమ్మెల్యే ఎం ఈ ఆర్**



**రణస్థలం, జూన్ 5 ,మేజర్‌న్యూస్:** రణస్థలం తహసీల్దార్ వారి కార్యాలయం ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని నాయకులు, అధికారులతో కలిసి మొక్కలు నాటిన ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్).అయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి మన వంతు బాధ్యతగా ముందుకు వెళదాం, పర్యావరణ పరిరక్షణ కు మనందరం కలిసి పనిచేద్దాం అని పిలుపు నిచ్చారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**సరుబుజ్జిలి, జూన్ 5, మేజర్‌న్యూస్:** పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవాలని, అందుకోసం మొక్కలను సమృద్ధిగా నాటాలని టిడిపి నాయకులు ఎండ రామారావు అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సరుబుజ్జిలి మండలం సరుబుజ్జిలి పంచాయితీలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం మొక్కలు నాటారు. ప్రతి గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని, అందులో భాగంగా సరుబుజ్జిలి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని అమలు చేసినట్లు తెలిపారు. వనామి సంరక్షిస్తే రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మొక్కలు అధికంగా ఉన్నందున సమయానికి వర్షాలు కురిసి, పాడి పంటల అభివృద్ధి చెందుతాయని తెలిపారు. చెట్లను సంరక్షించాలని, వాటిని నరికి వేయకుండా కాపాడుకోవాలని తెలియజేశారు. వనమోహత్సవాన్ని ప్రభుత్వం ఉద్యమంలా చేపడుతుందని, దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. చందనలా అప్పారావు, యండ అన్నాజిరావు, పంచాయితీ కార్యదరిషి రాంబాబు, వీ ఓ ఎ వరలక్ష్మి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**– ప్లాష్టిక్ వినియోగం తగ్గించాలని విజ్ఞప్తి**

**– తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ**



**కొత్తూరు, జూన్ 5, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, ఇందులో ప్రజలు భాగస్వామ్యం ముఖ్యమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బంగా కొత్తూరు మండలం మాతల గ్రామంలో ప్రజల భాగస్వామ్యం తో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం లో కలమట పాల్గొని గ్రామస్తులతో మొక్కలను ఆయన నాటారు. మొక్కలు నాటడం గొప్ప కాదని, నాటిన మొక్కలు సంరక్షించినప్పుడే మనం చేసేపనికి సార్ధకత చేకూరి పర్యావరణ పరిరక్షణ ఫలాలు అందుతాయని అన్నారు. ప్రజల సంరక్షణ లో ఉన్న చెట్లను నిర్లక్ష్యం గా నరకీ వేయడం వలన భవిష్యత్ లో ప్రజల ఆరోగ్యం ప్రమాదం పడుతుందని కలమట హెచ్చరించారు. గ్రామాలలో ప్రజలు తమ స్వంత భూమిలో మొక్కలు నాటి పర్యావరణం కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమం లో పాల్గొన్న గ్రామస్తులకు పర్యావరణ పరిరక్షించడం వలన కలుగు ప్రయోజనాలు వివరించారు.

## ప్లాస్టిక్ వినియోగం తగ్గించండి -పర్యావరణం కాపాడండి

**మండల పరిషత్ నేత లోతుగెడ్డ పిలుపు**



**కొత్తూరు, జూన్ 5, మేజర్‌న్యూస్:** ప్రజలు స్వచందంగా ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, ప్రతి ఒక్కరు తమ తమ స్వంత స్థలాలో మొక్కలు నాటి పర్యావరణం కాపాడాలని మండల పరిషత్ వైస్ యంపిపి యల్ తులసీ వర ప్రసాదరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరక్షణ అందరి కృషి అని,అటువంటి సమయంలో ప్రకృతి ఆహ్లాదకారంగా ఉంటుందని అన్నారు.గ్రామాల్లో ప్రతిఒక్కరు బాధ్యత తో మొక్కలు నాటి శ్రద్ధతో వాటిని రక్షించు కొంటె వాతావరణం ఎంతో హాయిగా ఉంటుందని అన్నారు.మొక్కలు నాటడం వల్ల వాతావరణం సమతుల్యం గా ఉంటుందని. సకాలంలో వర్షాలు కురిసిన పంటలు బాగా పండు తాయన్నారు.ప్రజలు స్వచందంగా ప్లాస్టిక్ వినియోగం తగ్గించు కోవాలని, వాటికి బదులు గుడ్డ సంచులు వినియోగించాలని పిలుపు నిచ్చారు.గుడ్డ సంచులు వినియోగం లో ప్రజలని చైతన్య వంతులు చేయాలన్నారు. కార్య క్రమంలో వైస్ యంపిపి యల్ తులసీ వర ప్రసాదరావు, యంపిడిఓ నీరజ, ఇ ఓ పి ఆర్డీ వసంత కుమారి, కార్యాలయం సూపరెండెంట్ బి వి యస్ ప్రసాదరావు,కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి,ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఉపాధి కూలీలతో పర్యావరణం పరిరక్షణ పై ప్రమాణం చేయించారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**నందిగాం, జూన్ 5, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ మనందరి భాద్యత అని ప్రతీ ఒక్కరం మొక్కలు నాటుదాం అని ఆకుపచ్చని ఆంధ్రప్రదేశ్ నిర్మించి భావితరాలకు బంగారు భవిష్యత్తును అందిద్దాం అని ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా నందిగాం మండలం లో నాయకులు, అధికారులు పిలుపునిచ్చారు..వన మహోత్సవం 2025 కార్యక్రమం నేడు నందిగాం మండల కేంద్రం లో తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పినకాన.అజయ్ కుమార్ మొక్కలు నాటుతూ ఈ సందర్భంగా అన్నారు. గొల్లవూరు పంచాయితీలో మొక్కలు నాటుతు వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా పంచాయితీ సర్పంచ్ ప్రతినిధి జీరు నానిరెడ్డి సమక్షం లో జరిగింది. మండలం లో సైలాడ పంచాయతీ దొడ్ల రామచంద్రపురం గ్రామంలో, హారిదాసుపురం ఆర్ బి కె ఆవరణ లో , బెజ్జిపల్లి గ్రామం లో మండల తెలుగు యువత అధ్యక్షులు తూలుగు మహేష్ ఆధ్వర్యంలో పాఠశాల మరియు పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు.. వల్లబరాయుడు పాడు గ్రామంలో గ్రామ పెద్దలు సనపల.కృష్ణారావు , అధికారులు సమక్షం లో మొక్కలు నాటారు.

## సబ్సిడీ విత్తనాలు పంపిణీ ప్రారంభం



**నందిగాం, జూన్ 5, మేజర్‌న్యూస్:** నందిగాం మండల కేంద్రం లో రైతు సేవా కేంద్రం లో రైతులకు సబ్సిడీ విత్తనాలు పంపిణీ కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి, కూటమి నాయకుల సమక్షం లో జరిగింది . అధికారులు , కూటమి నాయకులు మాట్లాడుతూ ఈ సంవత్సరానికి సంబంధించి రైతులకు అన్ని రకాల విత్తనాలు మండలం లో ఉన్న అన్ని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటు లో ఉన్నాయి అని వీటిని రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నాయకులు పినకానా.అజయ్ కుమార్ , పోలాకి చంద్రశేఖర్ కింగ్, కొన్ని జయరాం,ప్రగడ బాలకృష్ణ, తాడేల చిరంజీవి,సోమేష్, పాల్గొన్నారు.

## మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

**: ఉప సర్పంచ్ కృష్ణ బాబు..**



**నరసన్నపేట, జూన్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచనల మేరకు నిర్వహించినట్లు ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు అన్నారు. మన చుట్టూ ఉండే పరిసరాలను పర్యావరణంగా పిలుస్తామని, పర్యావరణం సమతుల్యంగా ఉంటే మానవ జీవితం ఆరోగ్యంగా ఉంటుందని కృష్ణ బాబు అన్నారు. వాహన కాలుష్యం, పరిశ్రమల కాలుష్యం, ఇతర యంత్రాల నుండి ఉద్భవించే కాలుష్యం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని, దీని ఫలితంగా ప్రకృతి తన స్థితిని కోల్పోతుందని ఆయన అన్నారు. ఓజోన్ పొర క్షీణించడంతో అతి నీల లోహిత కిరణాలు నేరుగా భూమి మీదకి చేరుకోవడం వల్ల మానవులు, జంతువులు అనేక వ్యాధులకు గురికావాల్సి వస్తుందని, ప్లాస్టిక్ పర్యావరణాన్ని దెబ్బతీస్తుందని, పర్యావరణ పరిరక్షణకు మానవుడిగా మనం చేయవలసినది మొక్కలు నాటడమే, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడానికి ఉద్యమంగా చేపట్టి వాటిని సంరక్షించి పెంచడం వల్ల మానవుని జీవా అవసరమైన ఆక్సిజన్ తో పాటు పర్యావరణానికి మంచి చేస్తాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఉప సర్పంచ్ కృష్ణ బాబు అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, బోయిన సతీష్, బంకుపల్లి లోకనాథ్ శర్మ,ముఖ్య కార్యనిర్వహణ అధికారి పల్లి ద్రాక్షాయిణి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..

## కూటమి పాలనను విమర్శించే అర్హత వైసిపికి లేదు

**– మీడియా సమావేశంలో టిడిపి నాయకులు ధ్వజం**



**ఆమదాలవలస, జూన్ 5, మేజర్‌న్యూస్:** కూటమి పాలనను విమర్శించే అర్హత వైసీపీకి లేదని నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, టిడిపి నాయకులు బోర గోవిందరావు, బీవీ రమణమూర్తి అన్నారు. ఆమదాలవలస టిడిపి కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన వెన్నుపోటు దినం నిర్వహించడంపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలియజేశారు. వెన్నుపోటు పొడవడం అనేది వైయస్ జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని, తల్లికి వెన్నుపోటు పొడిచి, చెల్లికి వెన్నుపోటు పొడిచి, సొంత బాబాయికి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. చివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన వ్యక్తికి వెన్నుపోటు పొడిచి పార్టీని లాగుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ వెన్నుపోటు పొడిచి అడ్డదారిలో సీఎం పదవిని పొందారని విమర్శించారు. వెన్నుపోటు దినం నిర్వహించే అర్హత వైకాపాకు లేదని, వెన్నుపోటుకు చిరునామా జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. అరాచక పాలన నుంచి రాష్ట్రం విముక్తి పొంది నేటికీ ఏడాది గడిచిందని, అందుకే గ్రామ గ్రామాన ప్రజల సంబరాలు చేసుకున్నారని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో అరాచకాలు, అక్రమాలు తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. ప్రస్తుత కూటమి పాలనలో ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా అందిస్తున్నామని తెలియజేశారు. సూపర్ సిక్స్ అమలులో భాగంగా అన్ని పథకాలను అమలు చేస్తున్నామని, అందుకే ఏడాది పాలన పూర్తి కావడంతో దీపావళి పండగల సంబరాలు చేసుకున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ పెంపుదల చేసి, ఉచిత గ్యాస్ సిలిండర్, అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత బస్సు సదుపాయాన్ని త్వరలోనే అమలు చేస్తామని వెల్లడించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వైకాపా నాయకులు స్థాయికి తగ్గ విమర్శలు చేయాలని లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కూన ఆంజనేయులు, నాగళ్ళ మురళి తదితరులు పాల్గొన్నారు.

## మెలిపాక గ్రామంలో పర్యావరణ దినోత్సవం

**మునగపాక, మే 6, మేజర్‌న్యూస్:** మండలంలో మెల్లిపాక గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా పంచాయతీ కార్యాలయం




నందు గురువారం స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మొక్కలను నాటారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలని, వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు, జిల్లా గ్రామపంచాయతీ అధికారిని ఆర్ శిరీష రాణి, తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, ఎంపీడీవో ఎం ఉషారాణి, ఈ ఓ ఆర్ డి ఎం సోమరాజు, కూటమి నాయకులు మాధవ, యాదగిరి రామనాయుడు,రాజు, ఉస్తేల నాయుడు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి నూతన ఆలయం ప్రారంభోత్సవం

### మాజీ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు



**అచ్చుతాపురం, జూన్ 5, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మరియు ప్రస్తుత నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) రాంబిల్లి మండలం గోరపూడి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారీ నూతన ఆలయం ప్రారంభోత్సవం మరియు సంతపాలెం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి నూతన ఆలయం ప్రారంభోత్సవం కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు వారితోపాటు ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం మండలం పార్టీ ప్రెసిడెంట్,దుప్పుతురు గ్రామ సర్పంచ్ దేశంశెట్టి శంకర్రావు రాంబిల్లి మండలం పార్టీ ప్రెసిడెంట్ కిషోర్ రాజు రాంబిల్లి మండలం జడ్పిటిసి నాగరాజు, ఆయా గ్రామాల పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన సదస్సు

**శ్రీకాకుళం/జలుమూరు, జూన్ 5, మేజర్‌న్యూస్:** మర్రివలస గ్రామంలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా జాతీయ మానవ హక్కులు మరియు సామాజిక న్యాయ కమీషన్ సంఘ రాష్ట్ర చైర్మన్ ధర్మాన షణ్ముఖ రావు ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ ఎండాకాలం లో చెట్ల యొక్క అవశ్యకత కోసం చక్కగా వివరించారు. కొన్ని మొక్కలు నాటి మొక్కలు నాటడం వాటి పరిరక్షణ వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 2025 ప్రభుత్వ థీమ్ అయిన ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఓడించండి అనే అంశాన్ని



అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జమ్మూ చంద్రమౌళి మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**పాయకరావుపేట, జూన్ 5, మేజర్‌న్యూస్:** పెంటకోట కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.డి.ఐ.జి గోపీనాథ్ జెట్టి,విశాఖపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ అడిషనల్ ఎస్పీ జి.బిఆర్ మధుసూదన్ రావు ఆదేశాలు మేరకు పెంటకోట కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ సి.ఐ వై.మురళి రావు, ఎస్.ఐ రత్న శేఖర్, ఏఎస్ఐ కృష్ణ, స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగవరం పి హెచ్ సి డాక్టర్ ఎన్. సంకీర్తి,డాక్టర్ జి.స్వరాజ్యం ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.పెంటకోట చుట్టుపక్క గ్రామాల ప్రజలు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు తీసుకున్నారు.

## పర్యావర్ణాన్ని కాపాడండి ప్లాస్టిక్ ను నిరోధించండి



**అచ్చుతాపురం, జూన్ 5, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం రామన్నపాలెం లో గల ఏపీ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాల కూటమి ప్రభుత్వంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పర్యావరణని కాపాడండి ప్లాస్టిక్ నిరోధించండి అనే కార్యక్రమంలో పాల్గొన్న ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అధికారులు.సిబ్బంది తో కలసి ప్రతిజ్ఞ చేసి మరియు మొక్కల నాటవేయడం జరిగింది. ..ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ నోరు లేను జీవులు ప్లాస్టిక్ తినవడం పట్ల కొన్ని జీవులు మరణానికి కారణం అవ్వడం వల్ల పూర్తిగా ప్లాస్టిక్ అందరం కలిసి నిరోధించడం ఎంతో అవసరమని అన్నారు అలాగే ప్రతి చోట మొక్కల నాటేయడం ఎంతో అవసరం అన్నారు..ఈ కార్యక్రమంలో అధికారులు డిపిఓ ఎంపీడీవో ఫారెస్ట్ అధికారులు ఉపాధ్యాయులు. జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు



**అచ్చుతాపురం, జూన్ 5, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం శాఖ గ్రంథాలయంలో ఓరియంటేషన్ ప్రోగ్రాం లో విజ్ఞాన వేసవి శిబిరాలు ఆఖరి రోజు న వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు స్వచ్ఛ ఆంధ్ర పైడ్రాయింగ్ స్వచ్ఛ్ భారత్ పైవ్యాసరచన మరియుజనరల్ బిట్స్ క్విజ్ పోటీలు నిర్వహించడమైనది ఈ కార్యక్రమాన్ని అచ్యుత స్కూల్ ఆర్ సత్యనారాయణ మాస్టారు మరియు స్థానిక లైబ్రేరియన్ డి కోటేశ్వరరావు కలసినిర్వహించారు ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు రేపు 6-6-2025 శుక్రవారం ఉదయం 10 గంటలకు అచ్యుతాపురం శాఖ గ్రంథాలయములో స్థానిక అధికారులచే ప్రైజులు ఇవ్వబడును.

## హెరిటేజ్ డైరీ పాడి రైతులకు ఉచిత పశు వైద్య శిబిరం




**అచ్చుతాపురం, జూన్ 5, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం దుప్పుతురు గ్రామం హెరిటేజ్ పాడి రైతులకు హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేషు ఆ గ్రామంలో వీటిరినీ క్యాంపు రైతులు అందరితో మాట్లాడి ఈ హెరిటేజ్ డైరీ లో పాలు పోసిన అందరికీ రైతుకి ఉచితంగా మందులు అందజేశారుహెరిటేజ్ డైరీ పాడి రైతులు పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అందించబడును తెలిపారు అంతేకాకుండా హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి గ్రామములో పశువులకు కృత్రిమ గర్భధారణ అందరికీ అందుబాటులో ఉంటావని తెలిపారు అంతేకాకుండా ఈరోజు ఆ గ్రామంలో లో హెరిటేజ్ డైరీ డాక్టర్ హేమసుందర్ చేతుల మీదుగా పాడి 21 పశువులకు డి వార్మింగ్ చేయబడును పాడి రైతు చేయడం జరిగింది అందరితో మాట్లాడి పాడి రైతులు కష్టాలను తెలుసుకున్నారు హెరిటేజ్ డైరీ జిల్లాలో అన్ని డైరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని అదేవిధంగా హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు లక్షలు సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి అందజేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో విక్టర్ అసిస్టెంట్ సిహెచ్ రాము డి నూకరాజు ఎస్ శంకర్రావు పి రమణారావు కె అప్పారావు కె రాము ఎస్ దేముడు ఎస్ చిరంజీవి మొదలైన పాడి రైతులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యత వర్ధిల్లాలి, ఉగ్రవాదం, మతోన్మాదం నశించాలి

### సిపిఎం ఆర్ రాము




**అచ్చుతాపురం, జూన్ 5, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం జంక్షన్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెహల్గామ్ ఉగ్ర దాడిని ఖండిస్తూ, భారతదేశ సమైక్యత వర్ధిల్లాలని, మతతత్వం నశించాలని, మతసామరస్యాన్ని కాపాడాలని, భారత లౌకిక రాజ్యాంగాన్ని కాపాడాలని, యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకించాలని, భారతదేశ సార్వభౌమధికారాలను కాపాడాలని నినదీస్తూ నిరసన ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్ .రాము, అచ్చుతాపురం శాఖ కార్యదర్శి కే .సోమునాయుడు మాట్లాడుతూ పెహల్గాం దాడి అనంతరం, మన దేశ సైనికులు ఎంతో ధైర్య సాహసాలతో, పాక్ ఆక్రమిత ప్రాంతంలో ఉగ్రవాద స్థావరాలను మట్టుపెట్టి మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన సైనికులకు సెల్యూట్ చేస్తూ, యావత్ దేశమంతా, అన్ని రాజకీయ పార్టీలు, అన్ని మతాల ప్రజలు, లౌకికవాదులు అండగా నిలిచారని కొనియాడారు. అమెరికా అధ్యక్షుడు ట్రంపు భారత్ పాక్ యుద్ధాన్ని ఆపామని చెప్పడం అంటే, ఈ ఘటనకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంది అన్నారు. ఘటన అనంతరం, దేశంలో మతతత్వ గొడవలు, రెచ్చగొట్టే కొన్ని శక్తులు విష ప్రచారం చేస్తున్న, కేంద్ర ప్రభుత్వం దానిని అరికట్టే చర్యలు చాపట్టకపోవడం దారుణం అన్నారు. పెహల్ గమ్ లో, టూరిస్టులపై కాల్పులు జరిపిన, ఉగ్రవాదులు ఇప్పటికైనా చనిపోయారా, లేదా బ్రతికే ఉన్నారా అన్నది ఇప్పటికీ ప్రశ్న గానే మిగిలిందని, ఈ ఘటనకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, భద్రతా వైఫల్యం వలనే ఈ ఘటన జరిగిందని దేశమంతా చర్చిస్తుంటే, ఈ సమయంలో మత గొడవలు పెంచడం ప్రభుత్వాలకు తగదని, మతసామరస్యాన్ని కాపాడాలని, దేశ సమైక్యతను, సార్వభౌమాధికారాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. లక్ష్మి, సత్యవతి, దేవుడమ్మ పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణ అవసరం



**సరుబుజ్జిలి, జూన్ 5, మేజర్‌న్యూస్:** ప్రకృతిని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని టిడిపి నాయకులు కిల్లి లక్ష్మణరావు అన్నారు. సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురంలో వన మహోత్సవం సందర్భంగా గురువారం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కూటమి ప్రభుత్వం పిలుపు మేరకు వనమహోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. శుభకార్యాలకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వలన పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునని తెలియజేశారు. చెట్లు అంతరించిపోవడం వలన వర్షధారం తగ్గి, ఓజోన్ పొర దెబ్బతింటుందని, దీనివలన మానవునికి అనారోగ్య సమస్యలు వస్తాయని చెప్పారు. వృక్షో రక్షిత రక్షితః నినాదాన్ని ప్రతి ఒక్కరూ పాటిస్తే స్వచ్ఛమైన ఆరోగ్యాన్ని పొందగలమని తెలిపారు. జనసేన మండల అధ్యక్షులు పైడి మురళీమోహన్, టిడిపి నాయకులు కిల్లి హరికృష్ణ, గున్ను నరసింహమూర్తి, పొన్నాడ ఉగ్ర నరసింహులు, కొత్తకోట విష్ణు, కొంచాడ కృష్ణ, పైడి ఏకాంబేశ్వరరావు, కిల్లి రామ్మూర్తి, కిల్లి రాజారావు, కిల్లి నారాయణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాదిలో "వికసిత కృషి సంకల్ప అభియాన్ "



**నరసన్నపేట, జూన్ 5, మేజర్‌న్యూస్:** దేవాది గ్రామంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రాబోయే ఖరీఫ్ సీజన్ కు రైతులు అవలంబించవలసిన వ్యవసాయ పద్ధతులు, విత్తనాలు ఎరువులు మొదలగు అంశాలను రైతులకు వివరించారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, జీవుల మనుగడకు మొక్కలు అతి ముఖ్యమైనవని, పర్యావరణ హితము కోసము బాధ్యతగా కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని ఏవో సునీత అన్నారు. అనంతరము మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. రైతులకు ఉచితంగా మొక్కలు పంపిణీ చేశారు.

## యోగాతో మానసిక ఆరోగ్యం: ఎంఈఓ దాలి నాయుడు



**నరసన్నపేట, జూన్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు మండల రెవెన్యూ కార్యాలయంలో రెండవ రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగాంధ్ర క్యాంపెనింగ్ లో భాగంగా మాకివలస ఆయుష్ వైద్యులు వెలమల సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి2 పేడాడ దాలినాయుడు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు రెండు రోజులుగా నేర్చుకున్న యోగాసనాలను విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. యోగాతో మానసిక వికాసం, మానసిక ఆరోగ్యం లభిస్తాయని ఆయన అన్నారు. ఉపాధ్యాయులకు యోగా శిక్షణను డి బి లక్ష్మణరావు, కే గణపతి, జిఎం జ్యోతిరాణి అందించారు.

## ఈ రోడ్డే మా ఆవాసం ...

**- రాత్రి అయితే రోడ్లపైనే గోమాతలు.**



**నరసన్నపేట, జూన్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ప్రధాన రహదారిపై రాత్రి సమయంలో ఆవులు చేరి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నాయి. సంబంధిత ఆవులు యజమానులు రోడ్లపై ఆవులు విడిచి పెట్టడంతో వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని సమయాల్లో ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ఆవులను విచ్చలవిడిగా విడిచిపెట్టడంపై సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. స్థానిక కళాశాల రహదారి, బజారు ప్రాంతాలలో ఆవులు సంచారం అధికంగా ఉందని, కొనుగోలు చేసిన కూరగాయలు, కిరాణా సామాగ్రి ఆదమరిచి ద్విచక్ర వాహనంపై ఉంచితే వాటిని తినేస్తూ రోడ్డుపై విసిరేస్తున్నాయి. కూరగాయల అమ్మకం దారులు వీటిని అదిరించే క్రమంలో పరిగెత్తుకు వెళ్లి ద్విచక్ర వాహనాలను తోసివేయడంతో పలు ప్రమాదాలు సంభవించి కాళ్లు చేతులు విరిగ%ా

## న్యాయ సేవాధికారుల పర్యావరణ సంకల్పం

**కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా జడ్జి, కలెక్టర్**




**శ్రీకాకుళం, జూన్ 5, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించాలంటే అందరూ చైతన్యంతో ముందుకు రావాలి అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు రకాల మొక్కలను నాటి, పచ్చదనాన్ని పెంపొందించాలన్నదే ఈ కార్యక్రమం వెనక ఉద్దేశమని వారు చెప్పారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నాటి దాన్ని సంరక్షిస్తే, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుంది అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాల్గవ అదనపు జిల్లా జడ్జి ఎస్ఎం ఫణికుమార్, చైర్మన్ జి. సువర్ణ రాజు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. శ్రీధర్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి పి. శాంతిశ్రీ, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గేదెల వాసుదేవరావు, ఏజిపి జి. వినయ్ భూషణ్, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రఘురాం, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫైర్ ఆఫీసర్, ప్రభుత్వ న్యాయవాదులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను భావితరాలకు బాధ్యత అందించాలి

**: లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమణ సాహూ..**



**నరసన్నపేట, జూన్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మారుతినగర్ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమణ సాహూ మాట్లాడుతూ మొక్కలు మానవ మనుగడకు ముఖ్యమని, స్వచ్ఛమైన గాలితోపాటు, పర్యావరణానికి హితం చేస్తాయని, సకల జీవరాసులకు మొక్కలు ప్రాణవాయువు అందిస్తాయని, అటువంటి మొక్కలను ప్రతి ఒక్కరూ నాటడంతోనే బాధ్యత తీరింది అనుకోకుండా, వాటిని సంరక్షించే బాధ్యత చేపట్టాలని, మొక్కలను భావితరాలకు బాధ్యతగా అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు బోయిన బాలకృష్ణ, కాసిన రమేష్,జి. రమేష్, క్లబ్ సభ్యులు, శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాల యాజమాన్య ప్రతినిధులు వెలమల భాస్కరరావు, బోర రామారావు, ఉపాధ్యాయులు మారుతీ నగర్ వీధివాసులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయం పై శిక్షణా తరగతులు



**శ్రీకాకుళం, జూన్ 5, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయం బలోపేతం చేయడానికి వ్యవసాయ శాఖ మరియు ఉద్యానవన శాఖ ప్రకృతి వ్యవసాయం సిబ్బంది తో పాటు జిల్లాలలో 2 వ రోజు శిక్షణ కార్యక్రమంలో ఫీల్డ్ విజిట్ జరిగింది. 12 రోజులు PMDS ఫీల్డ్ మరియు 30 రోజులు PMDS ఫీల్డ్, ATM మోడల్ అలాగే A-grade మోడల్ విజిట్ చేస్తూ రైతులు చేసే పద్ధతులను అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది . 0.5 సెంట్స్ లో PMDS 32 రకాలు విత్తనాలు రైతు మెట్ట ధనుజయ్ గారు పొలం లో DPM గారు ఆధ్వర్యంలో విత్తనాలు విత్తడం జరిగింది. అలాగే తమ్మి నాయుడుపేట గ్రామంలో ప్రకృతి వనరుల కేంద్రం విజిట్ చేసి అక్కడ బీజామృతం, ఘనజీవామృతం,ద్రవజీవామృతంఅగ్నిస్త్రం,బ్రహ్మాస్త్రం,విత్తన గుళికలు, తయారుచేసి చూపించడం జరిగింది అలాగే వాటి యొక్క లాభాలు ఉపయోగాలు గురించి వివరించడం జరిగింది. జిల్లా (పూజారి సత్యనారాయణ) ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ విధంగా జిల్లా లో ఉన్నటువంటి అన్ని RSK సిబ్బందలకి శిక్షణ పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుంది. దీనిలో భాగంగా వ్యవసాయ సంబంధిత రీజినల్ ఆఫీసర్ హేమ సుందర్ గారు, DPM ( పూజారి సత్యనారాయణ) ADPM (ధనుజయ్ రావు గారు ,AD, ఏవో,VAA,VHO.. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**పాతపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్:** పాతపట్నం 2 అంగన్వాడికేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ రేణుక సిడిపిఓ టీ విమల రాణి సూపర్వైజర్ జి అనురాధ అంగన్వాడీ టీచర్ ఆర్ శ్రీదేవి, ఆయాలు, లబ్ధిదారులు కిషోరి బాలికలు అందరూ హాజరయ్యారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని పిల్లలకు ఎక్కువగా ప్లాస్టిక్ నీళ్ల బాటిల్ వాడకూడదని పిఓ విమాన కుమారి తల్లులకు చెప్పడం జరిగింది.



## వాడ్రపల్లి రామాలయంలో ఆధ్యాత్మిక సేవలు




**మునగపాక, జూన్ 5, మేజర్‌న్యూస్:** మండలం లో , వాడ్రాపల్లి గ్రామం, పెద రామాలయంలో, పెతకంశెట్టి రామజోగి నాయుడు మరియు గ్రామ పెద్దలు అందరి ప్రోత్సాహంతో గత నెల మే 8వ తేదీ నుంచి ఈరోజు వరకు నెల రోజులపాటు రామాయణ ప్రవచన కార్యక్రమాన్ని, హిందూ ధర్మ ప్రచార పరిషత్, తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మాచార్య బుద్ధ నరసింహమూర్తి చే కొనసాగించుట జరిగినది, వేసవికాలంలో పిల్లలకు తెలుగు సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక దైవచింతన కార్యక్రమాలు, నేర్పించాలని భావనతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని పెథకం శెట్టి రామజోగునాయుడు అన్నారుఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, భక్తులు, గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో పాల్గొంటూ ఉన్నారు. పిల్లలందరికీ రామాయణాన్ని నేర్పించడం శుభ పరిణామంగా భావిస్తూ సంతోషాన్ని వ్యక్తపరిస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మల్ల రమణమ్మ , ప్రవచన కర్త బుద్ధ నరసింహా మూర్తి ని గ్రామ పెద్దలు చేతుల మీదుగా పట్టు వస్త్రములతో సత్కరించుట జరిగింది.

## మొక్కలను నాటండి పర్యావరణ పెంచండి కార్యక్రమం



**అచ్చుతాపురం, జూన్ 5, మేజర్‌న్యూస్:** .ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆ దేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్య మంత్రి అటవీ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ ఆదేశాల తో అచ్చుతాపురం మండలం దుప్పుతురు గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి సీనియర్ నాయకులు దేశం శెట్టి వెంకటరమణ మాజీ సర్పంచ్ జూనియర్ నాగేశ్వరావు జనసేన మండల పార్టీ ఉపాధ్యక్షులునెగిరెడ్డి నాగేశ్వరావు గ్రామ టిడిపి అధ్యక్షులు బద్ది తాతాజీ టిడిపి మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు దేశం శెట్టి అప్పలనాయుడు జనసేన యువనాయకులు వెంకట్ నాగేశ్వరరావు ప్రసాద్ ఎల్లాజీ దుపుతూరు ఎంపీ స్కూల్ మాజీ చైర్మన్ కాసు బాబు హెరిటేజ్ పాల్ ప్రెసిడెంట్ శెట్టి శంకర్రావు ఎన్ ఆర్ జి ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ పొట్టు గర్ల సంతోష్ కుమార్ ఎన్ డి ఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రేబాకలో పర్యావరణ దినోత్సవం



**నక్కపల్లి, జూన్ 5, మేజర్‌న్యూస్:** మండలంలోని రేబాక గ్రామంలో గురువారం పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు.గ్రామ పెద్ద సాదిరెడ్డి చిన వెంకన్న, సాదిరెడ్డి వర ప్రసాద్, సెక్రటరీ అర్జియ్య ఎంపీటీసీ సభ్యుడు వెల్లంకి కాసుబాబు, కరణం సూరిబాబు, సాదిరెడ్డి బాబూరావు, శ్రీను, శానాపతి విజయ్ కుమార్, గరగ రాజేశ్, వీఆర్పీ శానాపతి ఆదినారాయణ, కరణం చిన రమణ తదితరులంతా కాలువ గట్లపై మొక్కలు నాటారు. ప్రతీ ఒక్కరూ తమ ఇళ్ల వద్ద మొక్కలు నాటాలని వీరంతా పిలుపునిచ్చారు.

## ఘనంగా పైడితల్లమ్మ ఆలయ ప్రతిష్ట మహోత్సవం



**దేవరాపల్లి, జూన్ 5, మేజర్‌న్యూస్:** మండలంలోని ముసిడిపల్లి గ్రామ శివారు గౌరీ కాలనీలో శ్రీ పైడితల్లమ్మ వారి ఆలయ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ప్రతిష్ట నిర్వహణ కోసం మాజీ సర్పంచ్ సోమిరెడ్డి గోవింద ఉత్సవ కమిటీ నిర్వాహకులు గురువారం 1 లక్ష 50 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఉదయం 6 గంటల నుండి రత్నన్యాసం గతన్యాసం, బీజాన్యాసం, గోపూజ, మహా పూర్ణాహుతి, దాసున్యాం, యంత్ర ప్రతిష్ట శిఖర, ఆలయ విగ్రహ ప్రతిష్టలు, కల న్యాసం, దృష్ట కుంభం, దేవ దర్శనం దర్ప దర్శనం, సర్వదర్శనం, అమ్మవారికి సామూహిక పూజ, పండిత సత్కారం, మహా దాశీర్వచనం కార్యక్రమాలు జరుగుతాయి. ఉదయం 8:30 కు వేద పండితులచే శ్రీ పైడితల్లి అమ్మ వారి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరిగింది. సాయంత్రం నాలుగు గంటల నుంచి వివిధ గ్రామాల వారిచే కోలాటాలు, తప్పిడుగులు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారిని దర్శించుకున్న వారిలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, శరఖాన సూర్యనారాయణ, పోతల పాత్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**కోటబొమ్మాళి, జూన్ 5, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతయని, ప్రతి విద్యార్థి, ప్రతి పౌరుడు కూడా మొక్కలు నాటి మానవ మనుగడకు కృషి చేయాలని టెక్కలి ఆర్‌డీవో ఎన్. క్రిష్ణమూర్తి విద్యార్థులకు తెలిపారు. గురువారం స్థానిక జూనియర్ కళాశాల అవరణంలో ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అయన స్థానిక టిడిపి నాయకులతో కలిసి మొక్కలు నాటారు.ఆయన మాట్లాడుతూ నా చిన్నతనంలో రోడ్లు పక్క, పెరటిలో, కళ్ళల్లో ఎక్కడ బడితే అక్కడ మొక్కలు కనిపించేవని క్రమేపి అవి కనుమరుగైయాయన్నారు. దీంతో వర్షాలు పడక, ఎండలు ఎక్కువై ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, దీనికి కారణం చెట్లు లేకపోవడమేనని అన్నారు. అందకే ప్రతి ఒక్కరు ఖాళీ స్థలంలో మొక్కలు నాటి వాటిని పెద్దవి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, తహసీల్దార్ అప్పలరాజు, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కౌలు రైతులు కౌలు హక్కు పత్రం తీసుకోవాలి



**కోటబొమ్మాళి, జూన్ 5, మేజర్‌న్యూస్:** కౌలుకు వ్యవసాయం చేసే రైతులు సంబందిత భూయజమాని సమ్మతితో గ్రామ రెవెన్యూ అధికారి నుంచి తప్పనిసరిగా కౌలు హక్కు పత్రం తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు అన్నారు. గురువారం మండలం చిట్టేవలస రైతు సేవా కేంద్రం పరిధిలో గల కౌలు రైతుల గుర్తింపు సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలకు వ్యవసాయం చేసే రైతులకు కౌలు హక్కు పత్రం ఉంటేనే వారికి రాయితీపై విత్తనాలు, ఎరువులు, పంట రుణాలు, అన్నదాత సుఖీభవ, పంట నష్టం వంటి ప్రభుత్వ పథకాలను అందుతాయన్నారు. అనంతరం భూసార పరీక్ష పత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఏఏ టి. శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

## 82 లక్షల మొక్కల పెంపకం లక్ష్యం: డీఎఫ్ఓ లక్ష్మణ్



**నక్కపల్లి, జూన్ 5, మేజర్‌న్యూస్:** ఈ ఏడాది జూన్, జూలై నెలల్లో అనకాపల్లి జిల్లా పరిధిలో పర్యావరణ పరి రక్షణే ధ్యేయంగా 82 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్ణయించామని జిల్లా అటవీశాఖాధికారి జీ లక్ష్మణ్ చెప్పారు. గురువారం నక్కపల్లి వచ్చిన ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. 2047 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాల్లో అటవీ భూముల శాతం పెంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లా వ్యాప్తం గా 90 నర్సరీలు ఏర్పాటు చేసి, పంపిణీకి మొక్కలను సిద్ధంగా వుంచామన్నారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయం గా పేపర్ మిల్స్, ఉద్యానవనశాఖ.డుమా, అటవీశాఖల సమన్వయంతో మొక్కలు పెంచేందుకు ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా నాటే 82 లక్షల మొక్కల్లో సరుగుడికి అధిక ప్రాధాన్యత ఇస్తు న్నామని, ఇది తక్కువ పెట్టుబడితో రైతులకు అధిక లాభాలిస్తుందన్నారు. దాదాపు 70 లక్షల మొక్కలు సరుగు డు నాటుతామని, మిగిలిన 12 లక్షల మొక్కలు పలు రకాల జాతులుంటాయని చెప్పారు. రైతుల పొలాల్లో కూడా సరుగుడు పెంచుకోవడానికి ఉచితంగా నారు ఇస్తామని చెప్పారు. ఎప్పటటికప్పుడు నర్సీపట్నం, అనకా పల్లి, యలమంచిలి, చోడవవరం రేంజ్ కార్యాలయాల పరిధిలో ఎప్పటికప్పుడు మొక్కల పెంపకంపై మోనట రింగ్ చేస్తామని చెప్పారు. ప్రతీ ఒక్కరూ కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటడం శ్రేయస్కరమని డీఎఫ్ వో లక్ష్మణ్ సూచించారు.

## మొక్కలు నాటుదాం- ప్లాస్టిక్ ను తరిమికొడదాం

### ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు



**రావికమతం, జూన్ 5, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన మండలంలో వివిధ గ్రామాలలో పర్యటించి ప్రభుత్వ కార్యాలయాలు ఖాళీ స్థలాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత లోపించిన పక్షంలో వాతావరణంలో మార్పులు అనివార్యమన్నారు . దీనివలన అధిక ఉష్ణోగ్రతలు, భూకంపాలు తదితర ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అడ్డుకునేందుకు మొక్కలు విరివిగా నాటాలని వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు వారి కార్యాలయాల్లోని మొక్కలను దత్తత తీసుకొని పెంచాలని కోరారు. మరోవైపు రోజు రోజుకి పెరిగిపోతున్న ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని కోరారు. నిత్యం మనం ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువుల వ్యర్థాలు భూమి పొరల్లో వందల సంవత్సరాలు పాటు యధావిధిగా ఉండిపోయి సారవంతమైన భూమిని బీడు భూములుగా మార్చుతాయని ఆందోళన వ్యక్తం చేశారు ఈ కారణంగా సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని కోరారు.మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు రాజాన కొండనాయుడు, రావికమతం సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి లేకుండా జీవితం అసాధ్యం



**శ్రీకాకుళం, జూన్5, మేజర్‌న్యూస్:** ప్రకృతి లేకుండా జీవితం అసాధ్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అనిత వెల్లడించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ రోజును జరుపుకుంటామని ఆమె తెలిపారు. ఇందులో భాగంగా చెట్లను నాటడం, వ్యర్థాలను తగ్గించడం లేదా పునరుత్పాదక శక్తిని అందించడం వంటివి ప్రారంభించాలని ఆమె పేర్కొన్నారు. ప్రకృతి లేకుండా జీవితం సాధ్యం కాదని దీని కోసం పర్యావరణాన్ని సురక్షితంగా ఉంచడం కోసం పర్యావరణం కలుషితం కాకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యన్.సి.డి. ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకట్, డివో డాక్టర్ రాందాసు, డెమో వెంకటేశ్వరరావు, అప్పారావు, కార్యాలయ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## చెట్లే ప్రతీ జీవకోటికి ప్రాణాధారం



**పాతపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్:** ఉత్కలాంధ్ర ఆరాధ్య దైవం పాతపట్నం ఇలవేల్పు శ్రీ నీలమణి దుర్గ అమ్మవారిని పాతపట్నం సీనియర్ నాయకులు డా. రేగేటి షణ్ముఖరావు ఆయన శ్రేణులతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడానికి కారణం పాతపట్నం మేజర్ పంచాయతీలో ఎన్నో ఏళ్ళుగా సమస్యల పరిష్కారానికి నోచుకొని పాతపట్నం అనే పేరు నేటికి పాతగానే ఉండిపోయిందని,ప్రజలు అనేక ఇక్కట్లుతో ఇబ్బంది పడుతూ ఉన్నా సరే ప్రజా ప్రతినిధులు గాని ప్రస్తుతం కొనసాగుతున్న నాయకులు గానీ పట్టించుకునే విధంగా లేని కారణంగా నేను పాతపట్నం మేజర్ పంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అమ్మవారి ఆలయంలో ప్రమాణం చేస్తున్నానని తెలిపారు.అలానే అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ కారణంగా ఆలయ ప్రాంగణంలో మొక్కలను నాటి చెట్లే ప్రతి జీవకోటికి ప్రాణాధారమని,ప్రతి వ్యక్తి కూడా చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని విన్నవించుకున్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు సింగుపురం మురళి, వార్డ్ మెంబర్ గంటేడి రాము, రిటైర్డ్ ఎస్ఐ శివాజీ రెడ్డి, ఎడ్ల గోవింద్, దకర.ప్రకాష్, కె.బాబురావు, ఉర్జాన.శ్రీరాములు,రామారావు,ఏం.శ్రీనుతో పాటు పలువురు ముఖ్య నాయకులు,మిత్రులు, పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**శ్రీకాకుళం, జూన్ 5, మేజర్‌న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆర్జీయుకేటీ శ్రీకాకుళం క్యాంపస్‌లో వృక్షార్పణ మరియు ప్లాస్టిక్ శుద్ధి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. "ప్లాస్టిక్ రహిత, పచ్చిక కాంపస్" లక్ష్యంగా విద్యార్థులు, అధ్యాపకులు, మరియు సిబ్బంది కలిసికట్టుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డా. గేదెల రవి, డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్, విజయవంతంగా సమన్వయం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కె.వి.డి.జి. బాలాజీ , డైరెక్టర్, ఆర్జీయుకేటీ శ్రీకాకుళం హాజరయ్యారు. అతిథులుగా డా. అరుణ బాలాజీ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ముని రామకృష్ణ , డీన్ అకడేమిక్స శివరామ కృష్ణ , కె. మోహన రావు ,అకౌంట్స్ ఆఫీసర్, చీఫ్ వార్డెన్ నరసింహప్పుడు , బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. వారు పర్యావరణ పరిరక్షణపై ప్రేరణాత్మక సందేశాలను అందించారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం

### వై ఎం సి ఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు




**నరసన్నపేట, జూన్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట జూనియర్ కళాశాల మైదానంలోని ఏ సి ఏ క్రికెట్ సబ్ సెంటర్ వద్ద వై ఎం సి ఏ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వై ఎం సి ఏ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు మొక్కలు నాటిన అనంతరము మాట్లాడుతూ భావి తరాలకు బంగారు భవిష్యత్తును అందించే గ్రీన్ ఎనర్జీ సృష్టికి అందరము కృషి చేద్దామని, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడదామని పిలుపునిచ్చారు. విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం క్యాన్సర్ వంటి భయంకర రోగాలు కలుగుతాయని, ప్రజలందరూ అవగాహనతో పేపర్ ప్లేట్లు, గ్లాసుల వినియోగాన్ని కొనసాగించాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడే గుణము మొక్కలకు మాత్రమే ఉందని, మొక్కలు నాటి వాటిని సంరక్షిద్దామని క్రికెట్ క్రీడాకారులకు విద్యార్థులకు చిట్టి బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకే చెట్లు అవసరం

### ఎంపీడీవో ఫణీంద్రకుమార్




**కోటబొమ్మాళి, జూన్ 5, మేజర్‌న్యూస్:** మానవాళి మనుగడకు చెట్లు చాలా అవసరమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుప్పిలి ఫణీంద్రకుమార్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల అవరణంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అయన స్థానిక టిడిపి నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా చిన్నతనంలో రోడ్లు పక్క, పెరటిలో, కళ్ళల్లో ఎక్కడ బడితే అక్కడ మొక్కలు కనిపించేవని క్రమేపి అవి కనుమరుగైయాయన్నారు. దీంతో వర్షాలు పడక, ఎండలు ఎక్కువై ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, దీనికి కారణం చెట్లు లేకపోవడమేనని తెలుసుకొని తెలుగుదేశం ప్రభుత్వం వనమహోత్సవం పేరుతో మొక్కల నాటడం ప్రారంభించిదన్నారు. అలాగే స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆయల ప్రాంగణంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ, టీడీపీ మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్, ఆలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో న్యాయవాధుల సంఘం అద్యక్షుడు ఎల్. శ్రీనివాసులు, కోర్టు సిబ్బంది మొక్కలు నాటారు. కాగా మండలంలోగల అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల అవరణలో ఆయా గ్రామ పెద్దలు, అధికారులు మొక్కలు నాటారు.

## వృక్ష సంపదను కాపాడుకొని పర్యావరణాన్ని రక్షించుకుందాం




**పాతపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కోటి మొక్కల "వనమహోత్సవం" కార్యక్రమంలో భాగంగా పాతపట్నం మండలం పెద్ద సీది హైస్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అనంతరం మొక్కల సంరక్షణ పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేసి, మొక్కలు నాటడం జరిగింది. ఎన్డీఏ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో చిరు వ్యాపారులకు చోటే లేదా??



**చింతపల్లి, జూన్ 5, మేజర్‌న్యూస్:** కోర్టు ఉత్తర్వులు, ఉన్నతాధికారుల ఆదేశా లంటూ రహదారికి ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారాలు నిర్వహించు కుంటున్న బడ్డీలను నిర్దాక్షి ణ్యంగా తొలగించడం చాలా బాధాకరమని వైకాపా సీనియ ర్ నాయకుడు మోరి రవి అన్నారు. స్థానిక హనుమాన్ కూడలి నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం వరకు రహదారికి ఇరువైపులా తర తరాలుగా వ్యాపారాలు నిర్వ హించుకుని జీవనోపాధి పొందుతున్న వ్యాపారులను ట్రాఫిక్ సమస్య పరిష్కారం, రహదారి విస్తరణ అంటూ కోర్టు ఉత్తర్వులు, ఉన్నతా ధికారుల ఆదేశాలు ఉన్నా యంటూ కనీసం ముందుగా నోటీసులు ఇవ్వకుండా ముందు రోజు కొలతలు వేసి మరుసటి రోజు జెసిబి సహాయంతో బడ్డీలను, చిన్న చిన్న పాకలను సైతం తొల గించడం బాధాకరమన్నారు. కనీసం గ్రామంలో చిరు వ్యాపారాలు నిర్వహించుకునే అవకాశం కూడా లేకుండా చేయడం తో వ్యాపారులు తీవ్ర ఆవేదంలో ఉన్నారన్నారు. నష్టపోయిన చిరు వ్యాపా రులకు నష్టపరి హారంతో పాటు వారు చిరు వ్యాపా రాలు నిర్వ హించుకునేందుకు రెవిన్యూ అధికారులు స్థలాలు కేటాయించాలని ఈ సందర్భం గా ఆయన కోరారు.

## కాఫీ మొక్కల పెంపకంతో ఆర్థిక చేయూత



**చింతపల్లి, జూన్ 5, మేజర్‌న్యూస్:** కాఫీ మొక్కల పెంపకంతో పర్యావరణం పరిరక్షించబడడంతో పాటు ఆ మొక్కలు పెంచుకున్న వారికి ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉంటుందని ఐటిడిఏ కాఫీ విభాగానికి చెందిన ఏ ఈ ఓ ధర్మారాయి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం వన మహోత్సవం లో భాగంగా గురు వారం చింతపల్లి మండలం లోని మారుమూల పంచాయతీలైన తమ్మంగుల, కుడుము సారి పంచా యతీల పరిధి లోని పలు గ్రామా లలో 2250 కాఫీ మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. వీటి పెంపకం వలన ఆయా గ్రామాల్లోని గిరిజను లకు ఆర్థికంగా నిల దొక్కు కునే అవకాశం ఏర్ప డుతుందని ఈ సందర్భంగా ఆయన అభి ప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ ఉద్యో గులు, సిబ్బంది, ఆయా గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో ఐదవ వార్డు

## కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో మరింత అభివృద్ధి

### 5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత



**మధురవాడ, జూన్ 5, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ ఐదవ వార్డ్ లో అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఈరోజు వార్డు పరిధిలోగల నగరంపాలెం నుండి శివశక్తి నగర్ రోడ్డును కలుపుతూ సుమారు 90 లక్షల వ్యయంతో వేస్తున్న బిటి రోడ్డు పనులను కార్పొరేటర్ మొల్లి హేమలత ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే వార్డులో సుమారు ఐదు కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా ప్రజల త్రాగునీటి సమస్యకై సాయిరాం కాలనీ కొండవాలు ప్రాంతాల్లో సుమారు మూడు కోట్ల వ్యయంతో స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం పనులు చేపడుతున్నామని అలాగే పరదేశిపాలెం నుండి నేషనల్ హైవే వరకు సుమారు 40 లక్షల వ్యయ్యంతో బిటి రోడ్డు, వికలాంగుల కాలనీ నుండి వైయస్సార్ కాలనీ వరకు సుమారు 43 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు, కొమ్మాది పెట్రోల్ బంక్ నుండి వికలాంగుల కాలనీ వరకు సుమారు 45 లక్షల వ్యయంతో కాలువలు బిటి రోడ్డు ఇంకా వార్డులో సుమారు రెండు కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, కాలువలు, మెట్లు మార్గాలు, సామాజిక భవనాల నిర్మాణం తదితర అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని ఇదంతా ఏడాది కాలంలోనే స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు గారి చొరవతో పనులు ప్రారంభించడం జరుగుతుందని ఆమె అన్నారు. రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రాశి అప్పలరాజు, వార్డ్ అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ(జపాన్), ఈగల రవి,కురుమోజు శ్రీను స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం పొంచి ఉంది అధికారులు మేల్కోండి





**మధురవాడ, జూన్ 5, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖపట్నం పరిధి జోన్ 2 కు కుతవేటు దూరంలో రేవల్ల పాలెం వెళ్లే దారిలో పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న కాలువకు డి మార్ట్ పక్క నుంచి ప్రవహించే కాలువ మరియు వర్షాలు పడినప్పుడు సాయి ప్రియ లేఅవుట్ మీదుగా వచ్చే కాలువల నీరు కలసి ఖాన క్రింద నుండి ప్రవహిస్తుంది. అయితే ఈ రెండు కాలువలు కలవడం వల్ల వర్షపు నీరు ఉధృతంగా మట్టి రోడ్ మీదుగా ప్రవహిస్తుంది. ఈ కాలువకు ఇరువైపుల రిటైనింగ్ వాల్ లేకపోవడం వలన నీరు ఇళ్లలోని వస్తుందని తక్షణమే అధికారులు స్పందిస్తే బాగుంటుందని కాలువకు రిటైనింగ్ వాల్ లేకపోవడం వల్ల పందులు విపరీతంగా కాలవలో చేరి వ్యాధులకు కారణం అవుతున్నాయని ఈ కాలువ పక్కన గల అట్టి రోడ్డుపై వర్షం పెడితే అంతా బురద మయం అవటంవల్ల వాహనాలు అలాగే స్కూళ్లకు ఆఫీసులకు నడిచి వెళ్లే వారు బురదలో జారిపడే అవకాశాలు ఉండటం వల్ల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని బ్రిడ్జికి అవతల వైపున కాలువకు ఇరువైపులా గోడ కట్టినట్లు ఇటువైపు కూడా గోడ కట్టి తమకు రక్షణ కల్పించాలని అలాగే డీమార్ట్ వద్ద ట్రాఫిక్ జామ్ అయితే ఈ మట్టి రోడ్డు కూడా రేవల్ల పాలెం భారీ వాహనాలు సైతం వెళ్తున్నాయని ఈ మట్టి రోడ్డును కూడా సిసి రోడ్డు గా మార్చి ప్రజలకు అందుబాటులోనికి తేవాలని స్థానికులు కోరుచున్నారు.

# నవీన సాంకేతికతలపై నైపుణ్యాల అభివృద్ధికి

## ఎస్ఎస్ఆర్ఐటీ బిఎస్ఎన్ఎల్ అవగాహన ఒప్పందం



**ఆనందపురం, జూన్ 5, మేజర్‌న్యూస్:** మండలంలోని శొంఠ్యాం నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఒక స్వయంప్రతిపత్తి ఇంజినీరింగ్ సంస్థ, భారత సంచార నిగమ్ లిమిటెడ్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుందనీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంభూ ప్రసాద్ తెలిపారు. ఈ ఒప్పందం విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఆధునిక సాంకేతిక రంగాలలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి దోహదపడేలా రూపొందించబడిందన్నారు. ఈ ఒప్పందం కింద, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , మెషీన్-టు-మెషీన్ కమ్యూనికేషన్, రోబోటిక్స్, డ్రోన్ టెక్నాలజీస్, జనరేటివ్, డిజిటల్ ట్విన్, మరియు ఇండస్ట్రీ 4.0 సంబంధిత భావనలపై నైపుణ్యం పెంపొందించేందుకు ఇరు సంస్థలు కలిసి పనిచేయనున్నాయన్నారు. విద్యార్థులకు పరిశ్రమ అనుభవం, ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టుల రూపంలో ప్రాయోగిక అవగాహన లభించనుంది. ఇది విద్యా సంస్థలు మరియు పరిశ్రమల మధ్య ఖచ్చితమైన అనుసంధానానికి దోహదపడే ముఖ్యమైన అడుగుగా పరిగణించబడుతోందన్నారు. ఈ సందర్భంలో ప్రిన్సిపాల్ డా. ఎస్. శంభు ప్రసాద్ చీఫ్ మెంటరింగ్ అధికారి డా. పి. ఎస్. రాజు బిఎస్ఎన్ఎల్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో బిఎస్ఎన్ఎల్ మద్దతు ఎంతో విలువైనదిగా వారు పేర్కొన్నారు. "భవిష్యత్ ప్రపంచాన్ని రూపుదిద్దుతున్న సాంకేతికతలతో మా విద్యార్థులు అధ్యాపకులు బాగా అనుసంధానమవ్వడానికి ఈ భాగస్వామ్యం మార్గం సుగమం చేస్తుందన్నారు,"ఇది పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా మా విద్యార్థులను సిద్ధం చేయాలనే మా దృఢ సంకల్పానికి అనుగుణంగా ఉంది." ఈ ఒప్పందం ద్వారా, ఎన్ఎస్ఆర్ఐటీ ఆధునిక సాంకేతిక విద్యకు కేంద్రబిందువుగా ఎదిగి, డిజిటల్ యుగం అవసరాలకు తగిన నైపుణ్యాలతో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

# కింతలిలో 200 మొక్కలు నాటిన రెడ్‌క్రాస్




**పొందూరు, జూన్ 5, మేజర్‌న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కింతలి గ్రామం పచ్చదనంతో కళకళలాడింది. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుణ్కర్ సూచనల మేరకు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యంలో 200 మొక్కల నాటింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రోడ్డు పక్కన ఉన్న పరిసర ప్రాంతాల్లో జూనియర్, యూత్ రెడ్‌క్రాస్ వాలంటీర్లు, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథక కార్మికులు, జిల్లా అటవీ శాఖ సహకారంతో ఈ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ పి. జగన్మోహన్‌రావు మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలి. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలం" అని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ పైడి రాంప్రసాద్ రావు మాట్లాడుతూ, "నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను గ్రామ పంచాయతీ చేపడుతుంది. భవిష్యత్తులో మరిన్ని పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను చేపడతాం" అని హామీ ఇచ్చారు. ఎంపీటీసీ పి. హనుమంతరావు మాట్లాడుతూ, మండల స్థాయిలో పర్యావరణ అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేసి, ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతాడ గోవిందరాజులు, ఛైర్‌పర్సన్ సుర జగదీశ్వరి, మండల రెడ్‌క్రాస్ సభ్యులు రాజేష్, సిబ్బంది కే. సత్యనారాయణ, పి. చైతన్య కుమార్, ఎంఆర్ఈజీఎస్ ఫీల్డ్ సూపర్వైజర్ చిన్నారావు, ఉపాధి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు భారంగా మారనున్న పన్ను సర్వేను తక్షణమే నిలిపివేయాలి




**నర్సీపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్:** పురపాలక సంఘంలో ప్రజలకు భారంగా మారనున్న ప్రాపర్టీ ట్యాక్స్ (ఆస్తి పన్ను ) విధించేందుకు నర్సీపట్నం మున్సిపాల్టీ లో జరుగుతున్న సర్వే ను తక్షణమే నిలిపివేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ ప్రజల పై ఆస్తి ఆదారిత పన్నులు వేయడాన్ని విరమించుకోవాలని సిపిఎం పార్టీ ద్వారా డిమాండ్ చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం బిజెపి తీసికొచ్చిన పట్టణ సంస్కరణలలో భాగంగా మున్సిపాల్టీలో ఆస్తి ఆదారిత పన్నులు విధించేందుకు ఇళ్ళు,ఇళ్ళ స్థలాల సర్వే చేపట్టారని దినిని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. నర్సీపట్నం మున్సిపాల్టీలో సుమారు 10వేలు కుటుంబాలు ఉన్నాయని అదిక బాగం రోజువారీ కూలీలు, మధ్యతరగతి ఉద్యోగులు ఉన్నారని ఈ పన్నులు బారంతో ఇంటి అద్దెలు పెరిగి నివశించలేని దుస్థితి ఏర్పడుతుందన్నారు. నేటికీ పేదలకు ఇవ్వాల్సిన టిడ్కో ఇళ్ళు ఇవ్వలేదు. మరో ప్రక్కన కరెంటు చార్జీలు,నిత్యవసర ధరలు విపరీతంగా పెంచారని. మొన్న జరిగిన మున్సిపల్ పాలక వర్గం సమావేశంలో ఈ సర్వే పై చర్చించారా లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పై బారాలు వేయడానికా పాలవర్గం ఉన్నట్లు తెలుస్తోందని ఇది మంచి పద్ధతి కాదని ఖండించారు. తక్షణమే సర్వే ను నిలిపివేయకపోతే సిపిఎం పార్టీ ప్రజలలో ప్రచారం చేసి,ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం సాపిరెడ్డి నారాయణమూర్తి, ఈరెల్లి చిరంజీవి పాల్గొన్నారు.

# మాకవరంలో మొక్కలు నాటిన కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 5, మేజర్‌న్యూస్:** మండలం మాకవరం గ్రామములో సామాజిక వన విభాగం అనకాపల్లి రేంజ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ విచ్చేసి గ్రామస్తులందరితో కలిపి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువగా మైనింగ్ జరుగుతున్న ప్రాంతం క్వారీలు, క్రషర్లు ఓనర్లు బాధ్యతాయుతంగా మెలుగుతూ ఒక్కొక్క క్వారీ, క్రషర్ యాజమాన్యం 100 మొక్కల చొప్పున దత్తత తీసుకొని ఒక సంవత్సరం కాలం పాటు మొక్కల పరిరక్షణ బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు నాయకులు , కార్యకర్తలు సామాజిక అడవులు పెంపొందే విధంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో అందరూ కూడా మొక్కలు నాటాలని అన్నారు పర్యావరణ పరిరక్షణ, కాలుష్యం నుంచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చు అని అన్నారు ఇక్కడ ప్రభుత్వ స్థలం ఎక్కువగా ఉంది కాబట్టి ఇక్కడ గ్రామానికి అవసరమగు సోలార్ విద్యుత్ ప్లాంట్ ను తీసుకు వస్తున్నామని అన్నారు , మైనింగ్ ఎక్కువగా జరుగుతున్న 12 గ్రామాలలో, ప్రభుత్వ పాఠశాలలలోనూ ఆర్వో వాటర్ ప్లాంట్లను ప్రారంభిస్తామని అన్నారుమాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ , కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర , డి సి ఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పచ్చి కూర రాము, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చంద్రశేఖర్ , డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సూకరాజు గారు, సర్పంచ్ మొయ్య భవాని సూకరాజు గారు ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కర్రి బాబి, జనసేన మండల నాయకులు గంగాపురం జగదీష్ బంటు రవి, శెట్టి అర్జున్, దాసరి రాజు కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రము లో పాల్గొన్నారు.

## పర్యావరణ- పరిరక్షణ అందరి బాధ్యత



**డుంబ్రిగుడ,జూన్ 5, మేజర్న్యూస్:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. మండలంలోని కొర్ర పంచాయతీకి చెందిన (అంజోడా) అరకు ఫైనరీ అటవీ శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మొక్క నాటి పోస్టల్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్క యువతీ యువకులు ప్రజాప్రతినిధులు బాధ్యతగా తీసుకొని ప్రతి గ్రామంలో పర్యావరణంపై అవగాహన కల్పించాలని చెప్పారు. మానవ మనుగడ ఉండాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని అడవిని రక్షణగా ఉండాలని చెప్పారు. ఒక్కరోజు కార్యక్రమంలో భాగంగా మూడు లక్షల 45 వేల మొక్కలను అన్ని శాఖల నుంచి బాధ్యత తీసుకొని నాటడం జరిగిందన్నారు. వనం మనం మన అందరి బాధ్యత అని అందరి బాధ్యతతోనే వనం రక్షణగా ఉంటాయని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 27 లక్షల మొక్కలు 11 యాక్టర్లలో నాటడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరు ఇతరులకు అవగాహన కల్పించాలని చెప్పారు. అవగాహనతోనే ప్లాస్టిక్ నివారణ చేయవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ జిల్లా అధికారి సందీప్ రెడ్డి, అరకు డివిజన్ రేంజ్ అధికారి శ్రీనివాసరావు, పీడి విద్యాసాగర్, విజయనగరం ఏపీ ఆర్టీసీ జోనర్ చైర్మన్ దొన్ను దొర, మండలం ఎంపీపీ ఈశ్వరి, జడ్పిటిసి జానకమ్మ, జనసేన అరకు ఇన్చార్జి చిరంజీవి, టిడిపి మండల అధ్యక్షులు ఆనందరావు, సర్పంచ్ కొమ్ములు,

## మొక్కల పెంపకం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు



**చింతపల్లి, జూన్ 5, మేజర్న్యూస్:** మొక్కల పెంపకం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునని తాజంగి సర్పంచ్ వంతల మహేశ్వరి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ, వనమహోత్సవాన్ని పురస్కరించుకొని చింతపల్లి మండలం తాజంగి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యా వరణ దినోత్సవ వన మహో త్సవ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె సచివాలయ ఉద్యో గులు, గ్రామస్తులతో కలసి ముందుగా కొబ్బరి మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన్య ప్రాంతంలో విరివిగా ఉండే వృక్ష సంపద రహదారి విస్తరణ పనులలో భాగంగా చాలా వరకు కనుమరుగు అయిందన్నారు. పర్యావరణ సమతుల్యత పాడైంద న్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకునేందుకు ప్రతి ఒక్క రూ మొక్కలు నాటడమే కాక వాటిని సంరక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్య క్రమంలో వైకాపా సీనియర్ నాయకుడు వంతల బాబు రావు సచివాలయ ఉద్యో గులు, సిబ్బంది, తాజంగి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వి3 స్మార్ట్‌ఫోన్ సిరీస్‌ను విడుదల చేసిన అల్కాటెల్

**విశాఖపట్నం, జూన్ 5, మేజర్న్యూస్:** ప్రముఖ ఫ్రెంచ్ టెక్నాలజీ బ్రాండ్ అయిన అల్కాటెల్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తమ వి3 సిరీస్‌ను భారతదేశంలో విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ సిరీస్ లో మూడు అద్భుతమైన స్మార్ట్‌ఫోన్‌లు ఉన్నాయిబీ అవి వి3 అల్ట్రా, వి3 ప్రో మరియు వి3 క్లాసిక్, ప్రతి ఒక్కటి భారతీయ యువతకు పరివర్తనాత్మక దృశ్య మరియు వినియోగదారు అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. ఈ సిరీస్ టిసిఎల్ శక్తితో కూడిన పేటెంట్ ఆధారితమైన నెక్స్ట్ పేపర్ డిస్ప్లే టెక్నాలజీతో రూపొందిన భారతదేశపు మొట్టమొదటి స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. ఇది డిస్ప్లే టెక్నాలజీ పరిణామంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. అల్కాటెల్ యొక్క పేటెంట్ పొందిన ఎన్ ఎక్స్ టి పేపర్ డిస్ప్లే టెక్నాలజీ స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ ఆవిష్కరణలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఈ డిస్ప్లే టెక్నాలజీ 4ఇన్1 డిస్ప్లే మోడ్‌ను , అసమానమైన దృశ్య అనుభవాన్ని ప్రదర్శిస్తుంది. శక్తివంతమైన రంగు పునరుత్పత్తి చేయటంతో పాటుగా కాగితం తరహా రీడబిలిటీతో అన్ని లైటింగ్ పరిస్థితులలో ఉన్నతమైన రీతిలో కంటికి సౌకర్యాన్ని అందిస్తుంది. విభిన్న వినియోగదారు అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన ఈ డిస్ప్లేలో నాలుగు విభిన్న వీక్షణ మోడ్‌లు ఉన్నాయి, అవి రెగ్యులర్ మోడ్, ఇంక్ పేపర్ మోడ్, కలర్ పేపర్ మోడ్, మాక్స్ ఇంక్ మోడ్, వీటిని ఒకే క్లిక్‌తో సులభంగా మార్చవచ్చు, సౌకర్యవంతమైన మరియు వ్యక్తిగతీకరించిన వీక్షణ అనుభవాన్ని ఇది అందిస్తుందనీ ఆల్కటెల్ ప్రతినిధి చెప్పారు.

## చింతపల్లి ఏజెన్సీలో కుండ పోత వర్షం

**- ఐసిడిఎస్ కార్యాలయం లోనికి చేరిన వర్షపు నీరు.**

**- వర్షానికి నీట మునిగిన కార్యాలయ ఫర్నిచ**



**చింతపల్లి, జూన్ 5, మేజర్న్యూస్:** చింతపల్లి ఏజెన్సీ లో కుండపోత వర్షం కురిసింది. ఈ మేరకు గురువారం మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత తో ఇబ్బందులు పడ్డ మన్య వాసులు గురువారం సాయంత్రం కురిసిన కుంభవృష్టి వర్షానికి మన్య ప్రాంతం చల్లబడింది. దీంతో ఏజెన్సీ వాసులు ఎండ తీవ్రత నుంచి కాస్త ఉపశమనం పొందారు. అల్లూరి జిల్లా చింతపల్లి ఏజెన్సీ లో గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వర్షం కురవడంతో గ్రామంలోని వీధులన్నీ ఎక్కడక్కేదే వర్షపు నీటితో నిండుకున్నాయి. అదే విధంగా స్థానిక హనుమాన్ జంక్షన్ సమీపంలో లోతట్టు ప్రాంతాలన్నీ వర్షపు నీటితో నిండి పోయింది. చింతపల్లి ఏజెన్సీలో జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ మేరకు కురిసిన వర్షపు నీరు గ్రామంలోని సాయి బాబా ఆలయం వద్ద నుంచి దిగువ ప్రాంతానికి వెళ్ళవలసి ఉంది. కాగా కురిసిన వర్షపు నీరు సైడ్ కాలువలు గుండా వెళ్లక పోవడంతో ,దిగువ ప్రాంత మైన హనుమాన్ జంక్షన్ సమీపంలో ఉన్న ఐసిడిఎస్ కార్యాలయం లోనికి , వర్షపు నీరు చేరడంతో కార్యాలయం అంతా వర్షపు నీటితో నిండిపోయింది. దీంతో ఉన్న గదులన్నీ వర్షం నీటితో నిండిపోవడంతో పాటు ఉన్న ఆఫీస్ రికార్డ్స్, ఫర్నిచర్ తదితర సామాగ్రి తడిసిపోయిందని స్థానిక ఐసిడిఎస్ అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు దృష్టి సారించి, సైడు కాలువల కుండా వెళ్ళవలసిన వర్షపు నీరును దిగువ ప్రాంతానికి వెళ్ళేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారులు, ఉద్యోగులు, స్థానికులు కోరుతున్నారు..

## మొక్కలు నాటేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**చింతపల్లి, జూన్ 5, మేజర్న్యూస్:** స్వచ్ఛ హరితాంధ్ర సాధన కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు కృషి చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏ పీ డి లాలం సీతయ్య, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాల య్య లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వన మహోత్సవం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా విచ్చేసిన వారు మాట్లా డుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే సూక్తిని అను సరిం చి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని యజ్ఞం లా ముందుకు తీసుకు వెళ్లాలన్నా రు. మొక్కలు నరకడం వలన పర్యావరణం దెబ్బ తినడమే గాక ప్రాణికోటికి ప్రకృతి సహజ సిద్ధంగా లభించే ప్రాణ వాయు వు కరువవుతుందన్నారు. ప్రపంచంలో ఎన్నో ఉపద్రవాలు వచ్చినప్పటికీ, పచ్చదనం ఉన్నచోట స్వచ్ఛమైన ప్రాణ వాయువు అందడం వలన వచ్చిన ఉపద్రవాలన్నీ ఈ ప్రాంత ప్రజలపై అంతగా ప్రభా వం చూపేవి కావని, ప్రస్తుతం మన్య ప్రాంతంలో పచ్చదనం కరువు అవు తుందని ఈ క్రమంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం పుర స్కరించుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని యజ్ఞంలా ముందుకు తీసుకువెళ్లడమే గాక నాటిన మొక్కలను సంరక్షించు కోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా వారు సూచిం చారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్ర మాన్ని పురస్కరించు కొని వనాల సంరక్షణకు కంకణ బద్ధులై ఉండాలని ఏపీడి లాలం సీతయ్య ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు చిందాడ జయ లక్ష్మి, ఉప సర్పంచ్ నూరు బాబు, మాజీ వైస్ ఎంపీపీ భూసరి కృష్ణారావు, ఏ టి డబ్ల్యూ ఓ జయనాగలక్ష్మి, ఎంఈఓ పనసల ప్రసాద్, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, ఉపాధి హామీ పథకం ఏపీఓ రాజు, తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనందరావు, కూటమి నాయకులు షేక్ ఖాసిం వల్లి, సోమేశ్వరరావు, గణపతి, అర్జున్, అప్పారావు, నూకరత్నం, సచివాలయ ఉద్యోగులు, అధిక సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మత్స్య లింగం జన్మదిన వేడుకలు



(ఎమ్మెల్యేను అభినందిస్తున్న జెడ్పిటిసి రోషిణి)

**అరకులోయ, జూన్ 5, మేజర్న్యూస్:** అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్య లింగం జన్మదిన వేడుకలను యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్ సీపీ) నాయకులు,కార్యకర్తలు, గిరిజన ప్రజా ప్రతినిధులు, గిరిజనులు,అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు.అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అనంతగిరి,అరకులోయ, డుంబ్రిగుడ,హుకుంపేట, పెదబయలు,ముచ్చంగిపుట్టు మండలాల్లో ఆ పార్టీకి చెందిన నాయకులు,కార్యకర్తలతో పాటు వైఎస్సార్ సీపీ జడ్పీటీసీలు,ఎంపీపీలు, ఎంపీటీసీలు,పంచాయతీ సర్పంచులు, అభిమానులు గిరిజనులు కలిసికట్టుగా ఆనందోత్సాహాలతో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. వైయస్సార్సీపి శ్రేణులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఎమ్మెల్యే నివాస గృహంలో, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులు,వర్తకులు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో ముంచెత్తి శు భాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నాయకులు కార్యకర్తల రాకపోకల కారణంగా ఉదయం నుంచి సందడిగా మారింది.ఎమ్మెల్యే జన్మదిన వేడుకల సందర్భంగా క్యాంపు కార్యాలయం ముంగిట విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి శెట్టి.రోషిణి, అనంతగిరి ఎంపీపీ శెట్టి. నీలవేణి,వర్తక సంఘం ప్రతినిధి బేతా.రాజరావు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి. ఆనంద్,కమ్మిడి.అశోక్,పల్టా సింగి.విజయ్ కుమార్,శెట్టి. అప్పాలు, శెట్టి.వెంకట్రావు, స్వాబి.రామ్మూర్తి,పట్టాసి. సంపత్, పాంగి.చిన్నా రావు,గుడివాడ. ప్రకాశ రావు,దొన్ను,గెడ్డం. నరసింగరావు, జన్ని.నరసింహా మూర్తి,దూరు.గంగన్న దొర, కొర్రా. సూర్యనారాయణ, గుజ్జెలి. మధుసూదనరావు పాగి. అప్పారావు,రేగబోయిన. స్వామి ,పాడి.కృష్ణ మూర్తి, సెంబి. సన్యాసి రావు,గంగులు, చేపల.సన్యాసి,నవీన్, రఘునాథ్, గురుమూర్తి, శ్రీను,సుంద్రావు,డొంబు,కుమార్,చిట్టం. ఆనంద్,కార్యకర్తలు, గిరిజనులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన అరకులోయ ఎమ్మెల్యే



(మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే)

**అరకులోయ, జూన్ 5, మేజర్న్యూస్:** ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా అరకులోయ ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం గురువారం మొక్కలు నాటారు.వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అటవీశాఖ రేంజి పరిధిలోని అంజోడ ప్లీనరీలో ఎమ్మెల్యే మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్, పాడేరు డీఎఫ్ఓ పి.వి.సందీప్ రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్,నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర, డుంబ్రిగుడ జెడ్పీటీసీ చటారి. జానకమ్మ,డుంబ్రిగుడ ఎంపీపీ, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు,అటవీశాఖ అధికారులు,టిడిపి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణం పరిరక్షించేందుకు మొక్కలు నాటాలి



**గరుగుబిల్లి, జూన్ 5, మేజర్ న్యూస్:** పర్యావరణం పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధి కార ప్రతినిధి, నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారా యణ (సత్తిబాబు) అన్నారు.మండ ల పరిధిలోని చిలకాం గ్రామంలో వనం - మనం కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంను చేపట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం వనం మనం కార్యక్రమంలో భాగంగా పచ్చదనాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నారడంతో పాటు,బహిరంగ ప్రదే శాలలో మొక్కలు నాటి వాతావరణ సమతుల్యతలో మార్పు తీసుకు రావాలని కోరారు.మనిషి మనుగడ కు మొక్కలే ప్రాణవాయువని పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ద్వారపురెడ్డి గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే



**మెలియాపుట్టి, జూన్ 5, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం జలక లింగపురం గ్రామంలో గురువారం శ్రీ పాలపోలమ్మ తల్లి అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తుల ఆహ్వానం మేరకు పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి 50 వేల రూపాయలను విరాళం అందజేశారు. అలాగే మెలియాపుట్టి మండలంలోని రెడ్డి గ్రామంలో శ్రీ నీలమణి దుర్గమ్మ ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే ఎంజీఆర్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అభివృద్ధికి 20000 రూపాయలు విరాళం అందజేశారు. ఆయనతో పాటు కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది సంబరాలు

**పరవాడ, జూన్ 5, మేజర్‌న్యూస్:** తానం గ్రామంలో జనసేన పార్టీ నాయకుడు వర్రి పరదేసి నాయుడు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సంబరాలను నిర్వహిం చారు. సంక్రాంతిని తలపించే విధంగా తప్పెటగుళ్ళు, ముగ్గులు పోటీలు, నృత్యాలు,



బాణాసంచ కాల్చి సందడి చేశారు. పురవీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరుడు పంచకర్ల ప్రసాదు ముఖ్యఅతిథిగా పాల్గొని కూటమి నాయకులను కార్యకర్తలను ఉత్సాహపరిచారు. నాయకులు కార్యకర్తలు మూడు పార్టీల జండాలను చేత పట్టుకొని రెపరెపలాడించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు మోటూరు సన్యాసినాయుడు సిరపురపు అ లనాయుడు, చింతకాయల సుజాత ముత్యాలు తదితరులతో పాటు జనసేన నాయకులు రెడ్డి శ్రీను , పిల్లా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నాటు సారా కేసు లో ముగ్గురు వ్యక్తులు అరెస్ట్.



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 5 (మేజర్ న్యూస్:** అక్రమంగా నాటు సారాను తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై వేటు వేసి అరెస్టు చేసినట్లు కురుపాం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. జిఎంవలస మండలం, చిన మెరంగి గ్రామంలో కురుపాం ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు మరియు స్టేట్ టాస్క్ ఫోర్స్, మంగళగిరి సిబ్బందితో కలిసి అక్రమంగా నాటు సారా తయారీ నిరోదించే కార్యక్రమంలో భాగంగా దాడులు చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి 60 లీటర్ల నాటు సారాను సీజ్ చేసి, 400 లీటర్ల పులిసిన బెల్లం వూటను ధ్వంసం చేసామని అన్నారు. అలాగే నాటు సారా వండుతున్న చిన మెరంగికి చెందిన వెలగాడ కిరణ్ మరియు జన్యాల కృష్ణం రాజును అదుపులోనికి తీసుకొని వీరికి సారా తయారీ సామాగ్రి సమకూర్చి వీరితో నాటు సారాయి వండిస్తున్న మీసాల రోజాను అరెస్ట్ చేసి మీసాల స్వప్న పై కూడా కేసు నమోదు చేసి ముగ్గురిని రిమాండ్ నిమిత్తము కోర్టులో హాజరు పరిచామని తెలిపారు. ఇకపై గ్రామలలో నాటుసారా తయారీ రవాణా,అమ్మకాలు చేసి ప్రజలు ఆరోగ్యంనికి హాని కలిగిస్తే అటువంటి వారిపై పిడి యాక్ట్ ప్రయోగిస్తామని హెచ్చరించారు. నవోదయ 2.0 లో భాగంగా గ్రామాలను నాటు సారా లేని గ్రీన్ విలేజ్ గా ప్రకటించడానికి ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సంహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ జే.రాజశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.దే శాలలో మొక్కలు నాటి వాతావరణ సమతుల్యతలో మార్పులను తీసుకు రావాలని కోరారు. మనిషి మనుగడ కు మొక్కలే ప్రాణవాయువని పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సాల్మన్ రాజు, తాసిల్దారు ఎన్. శేఖరం, ఎంఈఓ బి.చంద్రశేఖర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి త్రాగునీరు



**గరుగుబిల్లి ,జూన్ 5, మేజర్ న్యూస్:** జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర జల శక్తి అభియాన్ బృందం మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ తరుణ దొలియా, కేంద్ర వాటర్ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ నిఖిల్ జఫ్ఫా, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ శాస్త్రవేత్త అనంతరావు లు అన్నారు.మండలంలోని చినగుడబ పంచాయతీ పరిధిలోని గదబవలస గ్రామంలో గురువారం జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా అమలవుతున్న ఇంటింటికి కొలాయి పథకంలో కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు.జలజీ వన్ మిషన్ కార్యక్రమంలో ఇంటిం టికీ వేసిన కొళాయిలను చక్కగా వినియోగించుకోవాలని ప్రజలను కోరారు.గ్రామాల్లోని ప్రజలు త్రాగు నీటికి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం జల జీవన్ మిషన్ పథకంలో నిధులు మంజూరు చేయడం జరుగుతుం దన్నారు.ఈపథకం ఎలా అమలు అవుతుందనే విషయంను పరిశీలిం చేందుకు రావడం జరిగిందని పేర్కొ న్నారు.అదేవిధంగా జలజీవన్ మిషన్ పథకం అమలు గురించి పార్వతిపురం మన్యం జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఓ ప్రభాకరరావును అడిగి తెలుసు కున్నారు.ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడి తల్లి, మండల ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ గోపి గౌరీశంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం...




**పాచిపెంట, మే 5, మేజర్ న్యూస్ :** మొక్కలు పెంపకం తోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని ఎంపీపీ బి. ప్రమీల అన్నారు. మండల కేంద్రమైన స్థానిక ఆది ఆంధ్ర పాఠశాల ఆవరణలో మండల ప్రత్యేక అధికారి రాధా కృష్ణతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ బి ప్రమీల మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించినప్పుడే కాలుష్యం నివారణ సాధ్యపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగే యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మీసాల నారాయణ, ఎంపీటీసీ దండి ఏడుకొండలు, ఎంపీడీవో పాత్రో, పిఓపిఆర్డి మల్లేశ్వరరావు, ఐసిడిఎస్ సిడిపిఓ బొత్స అనంతలక్ష్మి, ఏపీవో సత్యనారాయణ మరియు అంగనవాడి కార్యకర్తలు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 5, (మేజర్ న్యూస్):** పర్యావరణం పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కనకదుర్గ అన్నారు. గురువారం గుమ్మలక్ష్మీపురం మండలం, కొత్తగూడ గ్రామంలో వనం -మనం కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం వనం మనం కార్యక్రమంలో భాగంగా పచ్చదనాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నారడంతో పాటు,బహిరంగ ప్రదే శాలలో మొక్కలు నాటి వాతావరణ సమతుల్యతలో మార్పులను తీసుకు రావాలని కోరారు. మనిషి మనుగడ కు మొక్కలే ప్రాణవాయువని పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సాల్మన్ రాజు, తాసిల్దారు ఎన్. శేఖరం, ఎంఈఓ బి.చంద్రశేఖర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీని పరిశీలించిన అధికారులు



**గరుగుబిల్లి, జూన్ 5, మేజర్ న్యూస్:** రేషన్ షాపుల ద్వారా రేషన్ కార్డుల వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా ఉండేలా ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయాల్సి ఉందని మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకర రావు అన్నారు. మండల కేంద్రంలోని రేషన్ షాపును గురువారం మండల తహసిల్దార్ పి బాల, మండల పరి షత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి తో కలిసి ఈసందర్భంగా రేషన్ షాప్ డీలరు ముగిది కాంచనను నిత్య వసర సరుకులు పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం రేషన్ కార్డుల వినియోగదారులకు నిత్య వసర సరుకులు పంపిణీ చేయాల్సి ఉంద న్నారు.మండల తహసిల్దార్ పి బాల మాట్లాడుతూ ఆయా గ్రామా ల్లోని రేషన్ షాపులు ద్వారా రేషన్ కార్డుల వినియోగదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగు తుందని వెల్లడించారు.వినియోగదా రులు నిత్యవసర సరుకులు తీసు కున్న అనంతరం విధిగా రసీదు అందజేయాల్సి ఉందని తహసిల్దార్ పి బాల డీలర్ కు సూచించారు.

## సిర్సువాడ రోడ్డు పరిశీలించిన పంచాయితీ రాజ్ యస్ ఇ రవి



**కొత్తూరు, జూన్ 5, మేజర్‌న్యూస్:** అర్ధంతరంగా నిలిచి పోయిన సిర్సువాడ –కుంటిభద్ర రోడ్డును పంచాయితీ రాజ్ సూపరెండెంట్ ఇంజనీర్ రవి పరిశీలించారు. రోడ్డు పరిశీలించిన తర్వాత రోడ్డు పనులు ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు. నిలుపుదలకు కారణాలు అడిగి తెలుసుకొన్నారు. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని, లెనట్లయితే కాంట్రాక్టర్ మార్పు చేయాల్సిన అవసరం పై అధికారులతో చర్చించారు. ఈ సందర్బంగా మండల పరిషత్ వైస్ యంపిపి తులసీ వర ప్రసాదరావు యస్ ఇ రవిని కలసి బిటి రోడ్లు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సిర్సువాడ రోడ్డు పరిశీలించడానికి పి ఆర్ యస్ ఇ రవి వచ్చినట్లు సమాచారం. సిర్సువాడ రోడ్డు పనులు నిలిపివేత పై గ్రామస్తులు ధర్నా చేసిన సంఘటన విదితమే. ఆయన వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్య ప్రకాష్ , డి ఇ శివప్రసాద్, జె ఇ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణ చేపట్టాలి

**సారవకోట, జూన్ 5, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ కోసం నాటుతున్న మొక్కలను సంరక్షించే దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి గారు తెలిపారు. సారవకోట మండలం బొంతు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మొక్కలను ఎక్కువగా నాటి వాటిని పెంచినట్లయితే పర్యావరణానికి ఎంతో ఉపశమనం కలుగుతుందని అన్నారు.వృక్ష సంపదతో ఆహ్లాదకర వాతావరణం ఉంటుందని, హాయినిచ్చి నీడతో పాటు అందమైన పువ్వులు ఫలాలు అందించి మానవజాతి మునగడకు వృక్షాలు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. కాలుష్యానికి విరుగుడు తో పాటు ఆరోగ్యానికి వృక్షాలే తోడ్పడతాయని అన్నారు.గత కొన్నేళ్లుగా చెట్లను వివిధ రకాల అవసరాల పేర్లతో విచ్చలవిడిగా కొట్టేయడంతో వాయు కాలుష్యం పెరిగిందన్నారు.పచ్చదనం పెరిగితే రాష్ట్రం ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గ అర్చన గారు మరియు మండల తహశీల్దార్ గారు ఎంపీడీవో గారు, %వీరా% గారు, సర్పంచ్లు, ఎంపిటిసి సభ్యులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు ,కూటమి నాయకులు, కార్యకర్తలు పాటు అధికారులు పాల్గొన్నారు.

### బొంతు ఎత్తిపోతల పథక నిర్మాణపు పనులు

## త్వరలో పూర్తి చేస్తాం

**సారవకోట, జూన్ 5, మేజర్‌న్యూస్:** సారవకోట మండలంలో ఉన్న రైతులకు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన బొంతు ఎత్తిపోతల పథకాన్ని త్వరలోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి గారు తెలిపారు. ఈ రోజు ఎత్తిపోతల పథకాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. తమ ప్రభుత్వ హయాములో 180.22 కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించామని వివరించారు. దీనివలన 69 గ్రామాలకు 11, 700 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గ అర్చన గారు, ఎంపీపీ గారు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు కోటమ నాయకులు కార్యకర్తలు పాటు అధికారులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు పశువుల దాన పంపిణీ

**కసింకోట, జూన్ 5, మేజర్‌న్యూస్:** మండలంలోని పల్లపు సోమవారం గ్రామంలో గురువారం అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చేతుల మీదుగా 50% రాయతీపై రైతులకు సమీకృత మిశ్రమ దాన అందజేశారు. సోమవారం గ్రామంలో 1500 కేజీలు దాన రైతులకు అందజేశారు.



## పలాసలో మళ్లీ మొదలైన అల్లుడు ట్యాక్స్.



**పలాస, జూన్ 5, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గంలో మద్యంపై పెద్దఎత్తున అల్లుడు ట్యాక్స్ మళ్లీ మొదలైందని,మద్యం అమ్మకాలతో నెలకు కోటి రూపాయలు మందుబాబులు నుంచి అప్పనంగా వెనకేసుకుంటున్నారని,చెప్పేది స్వాతంత్ర సమరయోధుల కుటుంబం అని చేసేవి చిల్లర రాజకీయాలని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ధ్వజమెత్తారు. క్వార్టర్ బాటిల్ పై 10 రూపాయలు అల్లుడు ట్యాక్స్ వేయడం వల్ల రోజుకు మూడు లక్షల రూపాయలు, నెలకు కోటి రూపాయలు, ఐదేళ్లలో మద్యంపై 60 కోట్ల రూపాయల అక్రమదందా అల్లుడు ట్యాక్స్ రూపంలో మందుబాబుల నుంచి వసూలు చేయడం జరుగుతుందని మాజీ మంత్రి అప్పలరాజు అన్నారు. గురువారం ప్రగతిభవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పలాస నియోజకవర్గంలో 22 మద్యం దుకాణాలు, రెండు బార్లు ఉన్నాయని వీటి ద్వారా ప్రతీరోజు 30 వేల బాటిల్స్ విక్రయాలు జరుగుతున్నాయని, ఒక్కో బాటిల్ పై 10 రూపాయలు అదనంగా అల్లుడు ట్యాక్స్ విధించడం ద్వారా రోజుకు మూడు లక్షల రూపాయలు, నెలకు కోటి రూపాయలు, ఐదేళ్లలో మద్యంపై 60 కోట్ల రూపాయల అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు. 175 నియోజకవర్గాలలో మద్యంపై అక్రమవసూళ్లు అక్రమ దందా కొనసాగుతుందన్నారు. ఇక బెల్ట్ దుకాణాలలో 50 రూపాయలు అదనంగా విక్రయాలు జరుగుతున్నాయంటే పరిస్థితి అర్ధం చేసుకోవచ్చన్నారు.పలాసలో జరుగుతున్న మద్యం దందాను తాము పవన్ కళ్యాణ్ చెప్పినట్లు అల్లుడు ట్యాక్స్ గానే భావిస్తున్నామన్నారు. ఒక స్వతంత్ర సరమయోదుడు కుటుంబానికి చెందిన వ్యక్తులు సారాపై అక్రమవసూళ్లకు పాల్పడడం చాలా నీచంగా ఉందన్నారు. ఏమైనా ప్రశ్నిస్తే రుజువులు ఉంటే నిరూపించడండి అంటున్నారని ఫోన్ పే లో ద్వారా అదనంగా వసూళు ,,సోషల్ మీడియాలో బాధితులు ఆవేదన కనిపిస్తుంటే ఇంకా రుజువులు కావాలా అని ప్రశ్నించారు. ఒక జనసేన నాయకుడు నేనే బాధితుడినని, దీనిపై ప్రతిపక్షం ప్రశ్నించాలని కోరారని, మద్యంపై అదనపు వసూళ్లు వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అదనపు వసూళ్లపై ప్రశ్నించే వారిపై పోలీసులు స్టేషన్ కు తీసుకెవెళ్లి బెదిరించడం ఏమిటని, అదనపు వసూళ్లకు పోలీసులు వంత పాడడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.ఎమ్మెల్యే ప్రమేయం లేకుండానే మద్యంపై అదనపు వసూళ్లకు అన్ని శాఖాధికారులు సహకరిస్తున్నారా అని ప్రశ్నించారు. మద్యంపై అక్రమ వసూళ్లలో ఎమ్మెల్యేకు సంభందం లేకపోతే తక్షణమే మద్యంపై అదనపు వసూళ్లు అపించాలని, తమకు ప్రమేయం ఉంటే ప్రమేయం ఉందని పత్రికా ముఖంగా తెలియజేయాలని అలా కాకుండా చిల్లర నాయకులతో లేనిపోనివి మాట్లాడిస్తే అక్రమదందా సక్రమం అయిపోతుందా అని అన్నారు. తాము నిలదీస్తే కేసులు పెడతారు, లేపోతే జైల్లో వేస్తారు, ఉరి వేసేయరు కదా అంటూ మండి పడ్డారు.తమ ప్రాణం ఉన్నంత వరకు ప్రశ్నిస్తునే ఉంటానన్నారు. అంతేకాకుండా ట్రాక్టర్ లోడుకు వంద రూపాయలు,టిప్పర్ కు ఐదు వందల రూపాయలు అక్రమ వసూళ్లు కూడా జరుగుతున్నాయన్నారు. గౌరవ కుటుంబం నుంచి వచ్చి ఇలాంటి చెత్త కలక్షన్లు వారి స్థాయికి సరికాదని వెంటనే మద్యం దందాను అరికట్టాలన్నారు. ఈ దందా ఒక్క పలాసలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని, దీనిని ప్రజలదారి మళ్లించడానికి నేడు గత ప్రభుత్వం లిక్కర్ స్కామ్ అంటూ లేనిపోని గోల చేస్తున్నారని, గత ప్రభుత్వంలో ప్రభుత్వమే నేరుగా మద్యం విక్రయిస్తే స్కామ్ ఎక్కడ జరిగిందని, ప్రజలదారి మళ్లించడానికే చంద్రబాబు ఈ లిక్కర్ స్కామ్ ను నేడు బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అన్నింటిని ప్రజలు గ్రహిస్తున్నారని ఏడాదిలోనే ప్రజావ్యతిరేకత ఏర్పడిందని అనడానికి రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం జరిగిన వెన్నుపోటు దినం కు ప్రజల నుంచి ఎంతో స్పందన రావడమే నిదర్శనం అని అన్నారు. వెన్నుపోటు దినం కు అన్ని చోట్ల విజయవంతం కావడానికి జగన్ పై ప్రజలకు ఉన్న విశ్వాసం, ప్రభుత్వంపై ఏర్పడిన వ్యతిరేకతే కారణమన్నారు. ఏడాదిలో 1.50 కోట్లు అప్పు చేశారని ఆ డబ్బులు ఏమి అవుతున్నాయో అర్ధం కావడం లేదని, ఉపాది హామి కేంద్ర నిధులుతో రోడ్లు వేసి, అభివృద్ధి అని గొప్పలు చెప్పుకుంటున్నారని అరోపించారు.సూపర్ సిక్స్ పథకం అని కాకుండా ఒక్క చంద్రన్న ధగా పథకం అని పెట్టుకుంటే బావుండేదని హితవు పలికారు.

## జిల్లాస్థాయిలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు



**పాతపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో ఆఫీసు వద్ద హాల్ నందు ప్రతి సిబ్బందికి అవగాహన కోసం ప్రకృతి వ్యవసాయం గురించి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రకృతి వ్యవసాయం బలోపేతం చేయడానికి వ్యవసాయ శాఖ మరియు ఉద్యానవన శాఖ ప్రకృతి వ్యవసాయం సిబ్బంది తో పాటు జిల్లాలలో 2 వ రోజు శిక్షణ కార్యక్రమంలో ఫీల్డ్ సందర్శన జరిగింది. 12 రోజులు ఫీల్డ్ మరియు 30 రోజులు ఫీల్డ్ , మోడల్ అలాగే మోడల్ గురించి రైతులు చేసే పద్ధతులను అడిగి వివరాలు తెలుసుకోవడం జరిగింది. 0.5 సెంట్స్ లో 32 రకాలు విత్తనాలు రైతు మెట్ట ధనుజయ్ పొలం లో ఆధ్వర్యంలో విత్తనాలు విత్తడం జరిగింది.తదుపరి తమ్మి నాయుడుపేట గ్రామంలో ప్రకృతి వనరుల కేంద్రం సందర్శ చేసి అక్కడ బీజామృతం, ఘనజీవామృతం, ద్రవజీవామృతం, అగ్నిస్త్రం,బ్రహ్మాస్త్రం,విత్తన గుళికలు, తయారుచేసి చూపించడం జరిగింది అలాగే వాటి యొక్క లాభాలు ఉపయోగాలు గురించి వివరించడం జరిగింది. జిల్లా (పూజారి సత్యనారాయణ) ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ విధంగా జిల్లా లో ఉన్నటువంటి అన్ని సిబ్బందలకి శిక్షణ పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుంది అని తెలిపారు. దీనిలో భాగంగా వ్యవసాయ సంబంధిత రీజినల్ ఆఫీసర్ హేమ సుందర్ ,(పూజారి సత్యనారాయణ), (ధనుజయ్ రావు,ఏవో,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై న్యాయ సేవల అవగాహన సదస్సు




**శ్రీకాకుళం, జూన్ 5, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు, జిల్లా జడ్జి–కమ్–డీఎల్ఎస్ఏ చైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా సూచనలతో ఈ అవగాహన సదస్సు జరిగింది. స్థానిక న్యాయ సేవా సదన్‌లో జరిగిన ఈ సమావేశంలో నాలుగో అదనపు జిల్లా జడ్జి ఎస్.ఎం. ఫణికుమార్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. “పర్యావరణాన్ని దెబ్బతీస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. వృక్షాలే పర్యావరణానికి మూలస్తంభాలు. వాటిని నాశనం చేస్తే భావితరాలకు ముప్పే” అని ఆయన హెచ్చరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పర్యావరణాన్ని కాపాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. శ్రీధర్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి పి. శాంతిశ్రీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎం.ఇ.ఇ. కరుణశ్రీ, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ రమణమూర్తి, నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సుధాకర్, జిల్లా గాడ్ అసోసియేషన్ అధ్యక్షుడు టి. శివప్రసాద్, బార్ అసోసియేషన్ కార్యదర్శి పి. దామోదరరావు, అడ్వకేట్ జి. ఇందిరా ప్రసాద్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.